fb.com/vaartha
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Srikakulam
Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శ్రీకాకుళం
9-8-2024 శుక్రవారం
సంపుటి: 30 సంచిక: 191
పేజీలు: 12 వెల: 6.50


# గెలుపే లక్ష్యంగా 'మిషన్-2029'



గురువారం జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## జన్మభూమి-2 కార్యక్రమం త్వరలో ఆరంభం
## పార్టీ సభ్యులందరికి రూ. 5 లక్షల బీమా
## జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ
## తెలంగాణలోనూ పార్టీని బలోపేతం చేద్దాం
### టిడిపి పొలిట్ బ్యూరో సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా మన ప్రతి అడుగు పడాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఏపి అంటే అమరావతి, పోలవరం అన్న మన నిర్వచనానికి తగ్గినట్లుగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. టిడిపిని మరింత శక్తివంతంగా చేసే దిశలో ఆలోచన చేయాలని పార్టీ అధికారంలో లేనప్పుడు కష్టనష్టాలకు ఓర్చిన క్షేత్రస్థాయి కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. జనసేన, బి జెపితో పొత్తుగా ఎన్నికల్లో నిలిచిన మనం ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసే దిశలో అడుగులు వేస్తామన్నారు.

ఇసుక పాలసీలో పార్టీనేతలు, ప్రజాప్రతినిధులు చేతులు పెట్టవద్దు, వీటిలో ఎంతటి వారున్నా సహించేది లేదన్నారు. అధికారుల విషయంలోను పార్టీ శ్రేణులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం గురువారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మిషన్-2029కు ప్రణాళికలు సిద్ధం చేసే దిశలో సమావేశంలో కీలక చర్చ జరిగింది. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసే అంశంపై చంద్రబాబు నాయుడు పలు మార్గదర్శకాలు చేసారు. 2024 ఎన్నికల్లో పార్టీకి పడిన ఓట్లను సుస్థిరం చేసుకునేలా రూపొందించుకోవాల్సిన కార్యచరణపై పొలిట్ బ్యూరోలో ప్రస్తావించనున్నట్లు సమాచారం. రాష్ట్ర ద్రోహులను రాజకీయాల్లో ఉండకూడదనే నినాదంతో ప్రత్యర్థులు గత అయిదేళ్లలో వ్యవహరించిన విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని చంద్రబాబు సూచిం >>2

## భారత్‌కు నాలుగో పతకం



పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన భారత్ జట్టు సంబరాలు

# హాకీలో కాంస్యం గెలిచిన భారత్

- స్పెయిన్‌పై 2-1 తేడాతో విజయం
- రెండు గోల్స్‌తో కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌సింగ్ కీలకపాత్ర
- హాకీ జట్టును అభినందించిన ప్రధాని మోడీ, పంజాబ్ సిఎం

**పారిస్, ఆగస్టు 8:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది. గురువారం జరిగిన కాంస్యపతక పోరులో 2-1తో స్పెయిన్‌పై గెలుపొందింది. కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌సింగ్ (30వ నిమిషం, 33వ నిమిషం)రెండు గోల్స్ చేసి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీనితో భారత పతకాల సంఖ్య నాలుగుకు చేరింది. తొలి క్వార్టర్స్‌లో ఇరుజట్లు >>2

## రెజ్లర్ పంఘాల్‌పై మూడేళ్లు నిషేధం
'ఆట'లో



గురువారం లోక్‌సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

# వక్ఫ్ బిల్లు జెపిసికి..

## బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన ఇండియా కూటమి పార్టీలు
## ఉభయ సభల్లో భారీగా నిరసనలు
### సచార్ కమిటీ నివేదిక మేరకే సవరణలు: కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** వక్స్ చట్టాల్లో కీలకమార్పులు తెచ్చేందుకు రూపొందించిన సవరణ బిల్లుపై గురువారం లోకసభ, రాజ్యసభల్లో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇండియా కూటమి పార్టీలన్నీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించడంతో చివరకు ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. గురువారం లోకసభలోప్రవేశపెట్టిన ఈబిలుపై విపక్షాలనుంచి తీవ్రనిరసన వ్యక్తం అయింది. దీనిపై సభలో చర్చను ప్రారంభించారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మతపరమైన విభజనకు దారితీస్తుందని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ముస్లింల ఆస్తుల్ని లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తాము అంగీకరించేదే లేదని ఇండియా కూటమినేతలు మండిపడ్డారు. విపక్షాల ఆరోపణలను మంత్రి కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. సచార్ కమిటీ నివేదిక మేరకు బిల్లును రూపొందించాం. బిల్లుపై దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరిపామని, దీనివల్లమతపరమైన స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం ఉండదని, ఇతరుల హక్కుల హరిస్తున్నదనే ప్రశ్న ఉత్పన్నం కానేకాదన్నారు. ఇప్పటివరకూ హక్కులులేని >>2

## ఎర్ర చందనం

# అక్రమ రవాణాకు అడ్డుకట్ట

## కర్ణాటక సిఎం సిద్దరామయ్యతో చర్చలు జరిపిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్
### ఏనుగుల బెడద నివారించడానికి కూడా కృషి

**విజయవాడ, ఆగస్టు8, ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక సిఎం సిద్ధరామయ్యతో ఎపి డిప్యూటీ పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన పలు అంశాలపై సిద్ధరామయ్యతో పవన్ కల్యాణ్ చర్చించారు. గురువారం డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ బెంగుళూరులో పర్యటించారు. ఆయన నేటి ఉదయం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి బయలుదేరి బెంగుళూరు వెళ్లారు. ఆయనకు విమానాశ్రయంలోను, ఆ రాష్ట్ర సిఎం సిద్దరామయ్య కార్యాలయం వద్ద ఘన స్వాగతం లభించింది. కుంకీ ఎనుగుల ఒప్పందం, పలు అంశాలపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రస్తావించారు.

ఏనుగుల దాడులపై పరిష్కారం కోసం పవన్ కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వం సహకరించాలని అభ్యర్ధించారు. కర్ణాటక నుంచి ఆరుగురు కుంకీ ఏనుగులు ఏపీకి ఇచ్చే అంశంపై పవన్ చర్చించారు. పొలాలు మీద పడే ఏనుగుల్ని తరమడానికి కుంకీ ఏనుగులతో పరిష్కారం లభిస్తోందని గతంలో అధికారులు అందించిన నివేదిక అనుగుణంగా పవన్ భేటీలో కర్ణాటక రాష్ట్ర సిఎం సిద్దరామయ్యతో మాట్లాడారు. ఎర్రచందనం అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపైన చర్చించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లు సరిహద్దు రాష్ట్రాలైనందున వివిధ అంశాల్లో సమన్వయంతో వ్యవహరించాలని పవన్ కోరారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు రవాణా నియంత్రణ, మద్యం అక్రమంగా తరలించే అంశాలకు అడ్డకట్ట వేయడం చేయవచ్చునన్నారు. పంచాయతీరాజ్ పాలనా వ్యవస్థ, గ్రామీణ రహదారుల నియంత్రణంశాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య పాలనా పరంగా అవగాహన ఉండాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమాలకు, అరాచకాలకు పాల్పడే శక్తులను సంఘటితంగా నియంత్రిద్దామన్నారు, ఈ చర్చల్లో కర్ణాటక బయో ఎనర్జీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ పాల్గొన్నారు.



గురువారం కర్ణాటక సిఎం సిద్దరామయ్యతో భేటీ అయిన డిప్యూటీ సిఎం పవన్

**కన్నడ భాషపై మక్కువ ఎక్కువ: పవన్**

తిరుపతి, శ్రీశైలం పుణ్యక్షేత్రాల్లో కర్ణాటక రాష్ట్ర భూములన్నాయని, వాటి పునరుద్ధరణకే సంబంధించిన అంశం తన దృష్టికి వచ్చిందని ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు,. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టిలో ఉంచుతామన్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కారమయ్యే విధంగా చూస్తామన్నారు. ఎపి, కర్ణాటక రాష్ట్రాల నడుమ సుహృద్భావ వాతావరణం ఉందన్నారు. తనకు కన్నడ భాష అంటే ఎంతో ఇష్టం అన్నరు. సరిహద్దులు పంచుకుంటున్నప్పటికి కన్నడ భాషలో మాట్లాడలేకపోవడం కొంత భాధగా ఉందన్నారు.

గురువారం బెంగుళూరులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కలిసిన తరువాత పవన్ ఆ రాష్ట్ర అటవీకశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో భేటీ అయ్యారు. ఎర్రచందనం అక్రమ రవాణా, అడవుల కొట్టివేత ఇతరంశాలపై వారి మధ్య కీలకంగా చర్చ జరిగింది. కర్ణాటక- ఎపి సరిహద్దుల్లో ఏనుగుల సమస్యల పరిష్కారానికి 8 కుంకి ఏనుగులను ఇచ్చేందుకు ఈశ్వర్ అంగీకరించారు. కర్ణాటకలో పట్టుబడిన ఎపికి చెందిన రూ.140 కోట్ల విలువ >>2



## బంగ్లా తాత్కాలిక సారధిగా
# యూనస్ ప్రమాణం
### 16 మందితో సలహామండలి ఏర్పాటు

**ఢాకా, ఆగస్టు 8:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరింది. ప్రభుత్వ సారథిగా నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్ యూనస్(84) ప్రమాణస్వీకారంచేసారు. అధ్యక్ష కార్యాలయం బంగభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దేశ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ యూనస్‌తో ప్రమాణంచేయించారు. రిజర్వేషన్లపై విద్యార్థులు నిరసనలు హింసాత్మకంగా మారడం, సైనిక పాలన చేపట్టడం షేక్ హసీనా దేశం వీడి వెళ్లిన తర్వాత తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుకు అనుగుణంగా అడుగులు పడ్డాయి. ముందురోజు అర్థ రాత్రి ఫ్రాన్స్‌నుంచి ఢాకాకు చేరుకున్న యూనస్ అధ్యక్ష కార్యాలయానికి వెళ్లడంప్రమాణ స్వీకారం చేయడం చకచకా జరిగిపోయాయి. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన యూనస్ >>2

## ఐటి పరిశ్రమలపై టాప్-10 పారిశ్రామికవేత్తలతో
# చర్చిస్తాం
### - మంత్రి లోకేష్



**మంగళగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐటి అభివృద్ధి, పరిశ్రమల స్థాపనకోసం దేశంలోని టాప్-10పారిశ్రామిక వేత్తలతో చర్చించనున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. పెట్టుబడిదారులను ఆకర్షించడం, మౌలిక సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. రియల్ టైం గవర్నెన్స్ మరింత మెరుగ్గా రూపుదిద్దాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ క్లస్టర్లు అభివృద్ధి చేయడంతో పాటు విడిభాగాలు తయారుచేసే యూనిట్స్‌ను నెలకొల్పేందుకు కృషిచేయాలన్నారు. ఇన్నోవేషన్ సెంటర్స్‌లో ప్రోత్సాహకాలు అందించి స్టార్టప్‌లకు అవసరమైన ఏకో సిస్టమ్‌ను మరింత మెరుగు పరచాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఐటి సెక్రటరీ సౌరభ్‌గౌర్, ఎండి ఏపిటిఎస్ రమణా రెడ్డి, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ డి.వెంకటాచలం, తదితరులు పాల్గొన్నారు.



గురువారం కేంద్రమంత్రి హార్దీప్‌సింగ్ పూరీకి సిఎం చంద్రబాబు ఇచ్చిన లేఖను అందజేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# పెండింగ్ నిధులివ్వండి..

## న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, హార్దీప్‌సింగ్ పూరితో భేటీ అయిన మంత్రి నాదెండ్ల
## రాష్ట్రానికి కందిపప్పు కేటాయించాలని వినతి
### డిమాండ్లపై కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందించారన్న మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, ఆగస్టు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం ఢిల్లీలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని ఈ ఉదయం కలిశారు. ఈ సమావేశంలో ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ శాఖ మంత్రి నాదెండ్ల ఈ కింది అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కందిపప్పు కేటాయింపులు చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఎన్ఎఫ్ఎస్ఏ కవరేజీ కాకుండా లబ్దిదారుల కవరేజీని మరింత పెంచాల్సిందిగా కోరడం జరిగింది. రాష్ట్రంలో మరో 8 ప్రెస్ రిపోర్టింగ్ కేంద్రాలను పెంచేందుకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో ధరల స్థిరీకరణకు రూ.532 కోట్ల ధరలస్థిరీకరణ నిధులను కేటాయించాల్సింది కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ.1187 కోట్ల పెండింగ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో 11సిలో గోడౌన్లనిర్మాణానికి అనుమతి మంజూరుకు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా పైన పేర్కొన్న అంశాలపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఒకప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఈ అంశాలను పరిష్కరించేదిశగా చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి వెల్లడించారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషిని మంత్రి నాదెండ్ల ఘనంగా సత్కరించి, వెంకటేశ్వర స్వామి ప్రతిమను జ్ఞాపికగా అందించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హార్దీప్ ఎస్ పూరిని పార్లమెంట్ భవనంలోకలిశారు. ఈ సందర్భంగా ఎపిలో ప్రస్తుతం ఉన్న 60 లక్షల దీపం కనెక్షన్లను పిఎంయువై పథకం కింద వచ్చే విధంగా మార్పిడి చేయాల్సిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాసిన లెటర్‌ను కేంద్ర మంత్రికి మంత్రి నాదెండ్ల అందజేశారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి ఈ అంశంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ కన్నుమూత

5లో

## రూ.5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇడి అధికారి



గురువారం ఏలూరులో కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# ఆర్టీసీకి కొత్తగా 1400 బస్సులు కొనుగోలు

## రవాణా శాఖా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ఏలూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్టీసీకి 1400 కొత్త బస్సులు కొనుగోలు చేశామని రాష్ట్రం రవాణా, యువజన, క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. స్థానిక ఆర్టీసీ బస్సు డిపోలో గురువారం విజయవాడ జోన్2కు సంబంధించిన 26 స్టార్‌లైనర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులను శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తామని, ప్రయాణీకులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందిస్తామన్నారు. ప్రభుత్వానికి ప్రయాణీకులు కార్మికులు రెండు కళ్లులాంటి వారిని, కార్మికుల, ప్రయాణీకులు క్షేమం తమకు ముఖ్యమన్నారు.

గత ప్రభుత్వం గతఐదేళ్లలో ఆర్టీసీకి ఒక్క బస్సును కూడా కొనుగోలు చేయలేదన్నారు. ప్రయాణీకుల భద్రతకు, సుఖవంతమైన ప్రయాణానికి ప్రాధాన్యత ఇచ్చి కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. సిబ్బందికూడా ప్రయాణీకులు అధికంగా ప్రయాణించి ఆక్యుపెన్సీ రేషియో పెరిగేలా పనిచేయాలన్నారు. తమ ప్రభుత్వం ప్రజలు ఆకాంక్షల మేరకు పనిచేస్తోందని ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినవెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది పేదలకు పెన్షన్లను ఒకటవ తేదీనే వారి ఇంటి వద్దకు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. ఈ నెల 15వ తేది నుండి రాష్ట్రంలో మొదటి దశలో అన్నా క్యాంటిన్లు ప్రారంబిస్తున్నామన్నారు. తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఆర్టీసీ కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించదగిన వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామన్నారు.

9-8pg2exHMNWJQE.qxd OK:9-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1





గురువారం కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో భేటీ అయిన ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# అక్రమ రవాణాకు అడ్డుకట్ట

>> చేసే ఎర్రచందనాన్ని అప్పగించే అంశంపై వారి మధ్య కీలక చర్చ జరిగింది. అనంతరం ఈశ్వర్‌తో కలిసి పవన్ మీడియాతో మాట్లాడుతూ తిరుపతి, శ్రీశైలం పుణ్యక్షేత్రాలు భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పటికి, అవి భారతదేశం మొత్తానికి చెందిన వారసత్వ సంపదని స్పష్టం చేసారు. మనం రాజకీయ పార్టీలుగా వేర్వేరు కావచ్చు. మనం అంతా ఒకే దేశ ప్రజలం, ఒకే సంస్కృతికి చెందిన వాళ్లమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పర్యావరణాన్ని. అడవులను పరిరక్షించుకోవాలన్నారు. తాను డిప్యూటీ సీఎం పదవిలోకి రాకముందు నుంచి ప్రకృతి సంరక్షణాపేక్షకున్ని అన్నారు. ఇప్పుడు అడవుల శాఖా మంత్రిగా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. కన్నడ నేర్చుకుని హృదయ లోతుల్లోంచి మాట్లాడాలని ఉందన్నారు. కర్ణాటక మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ లోతైన ఆలోచన విధానాన్ని ప్రశంసించారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు సమన్వయంతో అడుగులు ముందుకు వేస్తామన్నారు.

# అప్పుడు అడవులను సంరక్షించారు.. ఇప్పుడు ధ్వంసం చేసేవారే హీరోలు

## సినిమాల పరిస్థితిపై వ్యాఖ్యానించిన డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** సినిమాల్లో అడవులను సంరక్షించే వాళ్లను హీరోలుగా చూపించే వారని, ఇప్పుడు ధ్వంసం చేసే వారిని కథానాయకులుగా చిత్రీకరిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇప్పుడు సినిమాల్లో వింతైన పరిస్థితులున్నాయన్నారు. తాను చలనచిత్ర పరిశ్రమ నుంచి వచ్చానని, రాజకీయాల్లో రాణిస్తున్నారన్నారు. పర్యావరణ హితాన్ని అందరు కోరుకోవాలన్నారు. ఆ దిశలోనే చలనచిత్ర మాధ్యమం ఉండాలన్నారు. గురువారం బెంగళూరు పర్యటనల్లో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమాల్లో విద్రోహక పరిస్థితులను హీరోయిజం నేపథ్యంగా చూపిస్తున్నారన్నారు. ఇది బాధకరమైన విషయంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పర్యావరణ పరిరక్షణ కోసం అడవులను విస్తృతం చేసుకోవాలన్నారు. ఆ దిశలో తమ ప్రయత్నాలు ఉంటాయన్నారు. అడవుల పరిరక్షణ, ఎర్రచందనం స్మగ్లింగ్ తదితరాల నియంత్రణ చర్యల్లో భాగంగానే తాను కర్ణాటక ముఖ్యమంత్రిని, అటవీశాఖా మంత్రిని కలిసినట్లు తెలిపారు. ఎర్రచందనం అక్రమ నేపథ్యంగా నిర్మించిన చిత్రంలో ఒక మెగా హీరో నటించి, మంచి విజయాన్ని అందుకున్న నేపథ్యంలో పవన్ వ్యాఖ్యలు తీవ్ర సంచలనాలకు దారితీసాయి.

# గెలుపే లక్ష్యంగా 'మిషన్-2029'

>>చారు. పార్టీ కోసం ఎంతో శ్రద్ధ చేయడంతో పాటుగా, అయిదేళ్ళపాటు ఎన్నో ఇబ్బందులు పడ్డ కార్యకర్తలకు న్యాయం చేసే దిశలో నిర్ణయం తీసుకుందామని చంద్రబాబు సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జన్మభూమి-2ను త్వరలో ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను ఉన్నత శ్రేణిలో ఉన్న వారిని ప్రోత్సహించాలన్నారు. నైపుణ్య గణనను దేశంలోనే తొలిసారిగా ఏపీలో చేపట్టాలనే అభిప్రాయానికి వచ్చారు. త్వరలో పార్టీ సభ్యత్వ నమోదు నిర్ణయించారు. పేదరిక నిర్మూలనపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. త్వరలోనే మొదటి దశ నామినేటేడ్ పదవులు భర్తీ చేపట్టాలనే అభిప్రాయానికి నేతలు వచ్చారు. నామిటేడ్ పోస్టులో కూటమిలో మన భాగస్వామ్య పక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకుందామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఉత్తరాంధ్ర శాసనమడలి ఉప ఎన్నికల్లో గెలుపుపై మనం దృష్టి పెట్టాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏడు కీలకంశాలపై మనం జారీ చేసిన ఏడు శ్వేతపత్రాల అంశాలను, సంస్థాగత వ్యవహారాలపైన శ్రద్ధ పెట్టాని చంద్రబాబు సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.15వేలకోట్లు కేటాయించడం పట్ల సమావేశంలో ధన్యవాదాలు తెలిపారు. దక్షిణ భారత దేశంలో జనభా నిష్పత్తి రోజు, రోజుకు తగ్గుతుంది. జనభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయి. అంతే కాకుండా డిలిమిటేషన్‌లోను అన్యాయం జరుగుతుందన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోనే 140 ఎంపీ సీట్లు ఉంటే, దక్షిణ భారతదేశంలో కేవలం 160 ఎంపీ స్థానాలున్నాయన్నారు. ఈ పరిస్థితిలో మార్పుకు జనభా పునర్వృత్తి జరగాలన్నారు. ఆ దిశలో మనం ప్రజలను ప్రోత్సహించాలన్నారు. స్థానిక సంస్థల్లో పోటీకి గతంలో ఉన్న నిబంధనలు తీసివేసామన్నారు. ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలున్న వారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులన్నారు. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని నిర్ణయించారు.

పార్టీ సభ్యత్వం రూ.100తో ప్రారంభించాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు వచ్చే విధంగా పరిహారం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ బేటీకి మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడుపార్టీ సీనియర్ నేతలు వర్లరామయ్య, యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చిన రాజప్ప, ఎంఎల్‌లు బొండా ఉమామహేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కళా వెంకట్రావు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కళావెంకట్రావు, తదితరులు హాజరయ్యారు.

# జపాన్‌లో భారీ భూకంపం..

**టోక్యో, ఆగస్టు 8:** జపాన్‌ను భారీ భూకంపం వణికించింది. గురువారం దక్షిణ తీర ప్రాంతంలో క్యూషు ద్వీపం సమీపంలో ఇది సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 7.1గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. 30 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం. సమీపంలోని విమానాశ్రయం అద్దాలు దెబ్బతిన్నాయని స్థానిక మీడియా వెల్లడించింది. క్యూషు ద్వీపంలోని నిచినాన్, మియాజాకి సమీపంలోని కొన్ని ప్రాంతాలపై భూకంప ప్రభావం ఎక్కువగా కనిపించింది. 1.6 అడుగుల ఎత్తులో అలలు కనిపించినట్లు జపాన్ వాతావరణ శాఖ వెల్లడించింది. అధికారులు నష్ట తీవ్రతను అంచనా వేస్తున్నట్లు చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ వెల్లడించారు. ప్రభావిత ప్రాంత ప్రజలు తీరానికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే క్యూషు, షికోకు ప్రాంతంలోని న్యూక్లియర్ రియాక్టర్లు సురక్షితంగానే ఉన్నాయని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ వెల్లడించింది. 2011లో సంభవించిన భూకంపం, సునామితో ఫుకుషిమా అణుకేంద్రం దెబ్బతింది. అప్పటి నుంచి ప్రకృతి ప్రకోపించినప్పుడల్లా ఈ న్యూక్లియర్ ప్లాంట్స్ భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతూ ఉంటుంది. జపాన్‌లో ఏటా సగటున 5 వేల చిన్నాపెద్దా భూకంపాలు వస్తుంటాయి. అక్కడి ప్రజలు వీటిని ఎదుర్కోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. జపాన్ పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంటుంది. 40 వేల కిలోమీటర్ల పొడవైన ఈ రింగ్ ఆఫ్ ఫైర్‌లో 450 అగ్నిపర్వతాలున్నాయి. అందులో మెజారిటీ అగ్నిపర్వతాలు జపాన్‌లోనే కనిపిస్తాయి. అవి నిరంతరం క్రియాశీలకంగా ఉంటాయి. జపాన్ 4 కాంటినెంటల్ ప్లేట్స్ చర్యలతో సంబంధం కలిగి ఉంది. ద పసిఫిక్, ద ఫిలిప్పీన్, ద యురేసియన్, ద నార్త్ అమెరికా ఫలకాలు తరచూ కదులుతూ ఉంటాయి. దాంతో కదలికలు ఏర్పడి భూప్రకంపనలు, భూకంపాలు వస్తుంటాయి. ఇవే కాకుండా జపాన్ ట్రెంచ్‌గా పిలుస్తున్న జపనీస్ అగాధం కూడా భూకంపాలు రావడానికి మరో కారణం. పసిఫిక్ పసిఫిక్ వాయువ్య ప్రాంతంలోని ఈ సముద్రఅగాధం 800మీటర్ల లోతులో ఉంటుంది. అందులో కదలికలు ఏర్పడినప్పుడు భూకంపాలు, సునామీలు వస్తుంటాయి. ఇదిలాఉంటే భూకంపంతో పాటు, సునామీ వస్తే టోక్యో నగరంలోకి భారీగా నీరువస్తుంది. ఆ నీటిని మళ్లించేందుకు నగర శివారులో పెద్ద టన్నెల్స్‌ను ఏర్పాటు చేశారు. తుపానులు, వరదల కారణంగా వచ్చిన నీరు మొత్తం ఈ టన్నెళ్ల ద్వారా ఎడో నదిలోకి మళ్లిస్తారు. కాగా ఈయేడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపంసంభవించిన సంగతి తెలిసిందే.



గురువారం తిరువనంతపురంలో వరదబాధితులకు సహాయంగా కోటి రూపాయల చెక్కును కేరళ సిఎం పినరై విజయన్‌కు అందజేస్తున్న ప్రముఖ నటుడు చిరంజీవి

# కాంస్యం గెలిచిన భారత్

>> గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్ ఆరంభంలో 18వ నిమిషం స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరల్లెస్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. దీనితో ఆజట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. 29వ నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. దానిని హర్మన్‌ప్రీత్‌గోల్‌గా మలిచేందుకు ప్రయత్నించినా స్పెయిన్ గోల్‌కీపర్ అడ్డుకున్నాడు. వెంటనే మరో పెనాల్టీ కార్నర్ లభించగా భారత్ సద్వినియోగంచేసుకుంది. ఈసారి హర్మన్‌ప్రీత్ ఎలాంటి పొరపాటు చేయకుండా బంతి గోల్‌పోస్ట్‌లోకి పంపి స్కోరును 1-1తో సమం చేసాడు. మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే పెనాల్టీ కార్నర్‌తో హర్మన్‌ప్రీత్‌మరో గోల్‌చేసాడు. దీనితో భారత్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత మూడు పెనాల్టీ కార్నర్‌లు సాధించినా ఇండియా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. మ్యాచ్‌మరో నిమిషంలో ముగుస్తుందనడా స్పెయిన్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. భారత్ గోల్‌కీపర్ శ్రీజేష్ దానిని అద్భుతంగా అడ్డుకున్నాడు. 60వ నిమిషంలో ప్రత్యర్థికి మరో పెనాల్టీకార్నర్‌రాగా సద్వినియోగంచేసుకోలేదు. ఒలింపిక్స్‌లో 52ఏళ్ల తర్వాత భారత్ వరుసగా రెండు కాంస్యపతకాలు సాధించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లోను భారత్ కాంస్యం గెలిచింది. అంతకుముందు 1968, 1972లో టీమిండియా కంచుపతకం సాధించిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికిన శ్రీజేష్ భారత్ గెలిచిన అనంతరం ఉద్వేగానికి లోనయ్యాడు. ఆనందంతో గోల్‌పోస్టు ఎక్కి సంబరాలు చేసుకున్నాడు.

భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ ఆతడిని తన భుజాలపై ఎత్తుకునిమైదానం అంతా కలియతిరిగాడు. ఇతర ఆటగాళ్లుకూడా శ్రీజేష్‌ను అభినందించారు. కాగా గెలిచిన టీమిండియా జట్టును ప్రధాని నరేంద్రమోడీ అభినందించారు. భారత్‌ప్రతిష్టను ఇనుమడింపచేసారన్నారు. పంజాబ్‌ముఖ్యమంత్రి కాంస్యం గెలిచిన హాకీ టీమ్‌కు 50 లక్షల నగదు రివార్డునుప్రకటించారు.

# యూనస్ ప్రమాణం

>> ఒక సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థికవేత్త, 2012నుంచి 2018వరకూ స్కాట్లాండ్‌లోని గ్లాస్కో కాలెడోనియన్ విశ్వవిద్యాలయానికి కులపతిగా ఉన్నారు. చిట్టగాంగ్ వర్సిటీలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగాపనిచేసారు. పేదల అభ్యున్నతికోసం మైక్రోఫైనాన్స్ బ్యాంక్ ద్వారా లక్షలమంది ప్రజలను పేదరికంనుంచి బయటపడేసిన ఘనత సాధించారు. అందుకుగాను 2006లో నోబెల్ శాంతిబహుమతి అందుకున్నారు. హసీనా సర్కారుతో ఘర్షణపడినందున ఆయనపై డజన్లకొద్దీకేసులు నమోదయ్యాయి. ఒకే కేసులో ఆరునెలల జైలుశిక్ష పడింది. ఆయనతోపాటు తాత్కాలికప్రభుత్వంలో 16 మందిని సలహా మండలికి నియమించారు. సలాహ్ ఉద్దీన్ అహ్మద్, ఆశిఫ్‌నజ్రుల్, అదిలుర్ రెహమాన్‌ఖాన్; హాసన్ ఆరిఫ్, తౌహీద్ హుస్సేన్, సైదా రిజ్వానా హసన్, మహ్మద్ నహీద్ ఇస్లామ్, ఆసిఫ్ మహ్మద్, బ్రిగేడియర్ జనరల్ ఎం శాఖావత్ హుస్సేన్, సుప్రదీప్ చక్మా, ఫరీదా అఖ్తర్, బిధన్‌రంజన్‌రాయ్, ఎఎఫ్ఎం ఖలీద్ హసన్, నూర్‌జహాన్ బేగమ్, షర్మిన్‌ముర్షిద్, ఫరూక్ ఈ ఆజమ్‌లను సలహా మండలి సభ్యులుగా ఎంపికచేసారువీరు కూడా గురువారం ప్రమాణస్వీకారాలుచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 09-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.3.14,
హస్త రా.2.43,
వర్జ్యం ఉ.9.04-10.52,
దు.ఉ.8.31-9.22, 2) మ.12.47-1.38
శుభసమయం : ఉ.11.00-11.40,
సా.5.36-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఇంటా బయటా కొంత వరకు అనుకూలంగా వుంటుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. వస్తు, వస్త్రా లాభాలు.

**కర్కాటకం :** ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధిస్తారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**కన్య :** రుణాలు కొంతవరకు తీరుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** నూతన విద్యావకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధ పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్నివిధాలుగా అనుకూలంగా వుంటుంది.

**మకరం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు.

**కుంభం:** ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పైలా నరసింహాయ్య బిజెపిలో చేరిక

## మొన్ననే వైఎస్సార్సీకి రాజీనామా

**అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం వైఎస్సార్సీ జిల్లా మాజీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో గురువారం బిజెపిలో చేరారు. ఇటీవల పైలా నరసింహయ్య వైఎస్సార్సీకి, వైఎస్సార్సీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మూడు రోజుల్లోనే బిజెపిలో చేరడం విశేషం. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్సీ అభ్యర్థుల తరుపున జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పని చేశారు. వైఎస్సార్సీ పార్టీలో జిల్లా అధ్యక్షులుగా గుర్తింపు లేదని అసంతృప్తి పైలా నరసింహయ్యలో కనిపించేది. అయితే ఎప్పుడు బహిరంగంగా వ్యాఖ్యానించలేదు. ఇదిలా ఉండగా గతంలో తాడిపత్రి నియోజకవర్గంలో నుంచి జనసేన అభ్యర్థిగా, సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే.

# వక్ఫ్ బిల్లు జెపిసికి..

>> వారికి ఈబిల్లుతోప్రయోజనం కలుగుతుందన్నారు. వక్ఫ్‌బోర్డులను మాఫియా ఆక్రమించిందని చాలా మంది ఎంపిలు చెప్పారు. కొందరు ఎంపిలు వ్యక్తిగతంగా ఈ బిల్లుకు మద్దతిస్తున్నట్లు తెలిపారు. కొన్ని పార్టీల సిద్ధాంతపరంగా మద్దతు ఇవ్వలేమని చెప్పాయి. వక్ఫ్‌బోర్డులో వివిధమతాల సభ్యులుండాలని మేంఎక్కడా చెప్పలేదన్నారు. పార్లమెంటు సభ్యుడు మాత్రం బోర్డులో ఉండాలని చెపుతున్నామని కిరణ్‌రిజిజు అన్నారు. ఏకపక్షంగా బిల్లును తెచ్చారన్న విమర్శల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2014 తర్వాత వక్ఫ్‌బోర్డుచట్టంపై ప్రజలనుంచి అభిప్రాయాలు స్వీకరించామని ఎంతో మంది ప్రజలతోమాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే ఈబిల్లును తెచ్చామన్నారు. అనేకమంది ముస్లిం పెద్దలు, ముస్లిం సంస్థలను కలిసి వారి సమస్యలు అభిప్రాయాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా బిల్లు తెచ్చామని కేంద్రమంత్రి చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ప్రజల నుంచి అభిప్రాయసేకరణ జరిపామన్నారు. ఎవరినీ సంప్రదించకుండా బిల్లు తెచ్చామనడం సరికాదని రిజిజు వెల్లడించారు. ఢిల్లీ, పాట్నా, లక్నో జమ్ముకాశ్మీర్‌లలో సమావేశాలునిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఎపి, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఇలా అన్ని రాష్ట్రాలనుంచి ముస్లిం సంస్థల ప్రతినిధులు వచ్చి వక్ఫ్‌బోర్డులో అక్రమాలు అవినీతి, అవకతవకలపై ఫిర్యాదులుచేసారని, వక్ఫ్‌బోర్డును కాపాడటంతోపాటు ఇప్పటివరకూ అవకాశాలు లేని ముస్లిం సమాజం అవకాశాలు పొందే విధంగా సవరణలు తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ బిల్లును వ్యతిరేకించే వ్యక్తులను సామాన్య ముస్లింలు గుర్తుంచు కుంటారని, ముస్లిం సమాజం క్షమించదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకోసం కొన్ని పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించడం సరికాదన్నారు. ప్రతిసభ్యుడు ఈ బిల్లుకు మద్దతు తెలపాలని రిజిజు కోరినా విపక్షాలు మాత్రం ససేమిరా అంగీకరించలేదు. విపక్షాల అభ్యంతరాలు తీవ్రస్థాయిలో ఉండటంతో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీకమిటీకి పంపిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత జవాబుదారీ తనం పెంచాలని పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పని సరిచేసేవిధంగా ఈకొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్‌చట్టంలో సుమారు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్లమేరకే ఈమార్పులుచేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువలమేర వక్ఫ్‌బోర్డులు తమఆస్తులను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. బిజెపి సర్కారు ఎప్పటినుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తున్నదని సరైన నిర్ణయం కాదనిఅఖిలభారత ముస్లిం పర్సనల్ లా బోర్డు గతంలోనే ఈ బిల్లును వ్యతిరేకించింది. బిల్లుపై చర్చలోమాట్లాడిన కిరణ్‌రిజిజు తిరుచిరాపల్లి జిల్లాలో 1500 ఏళ్లనాటి సుందరేశ్వర్ దేవాలయం వక్ఫ్‌భూమిలో ఉందని ఆరోపిస్తున్నారని, మొత్తం గ్రామం వక్ఫ్‌బోర్డు ఆస్తి అని కూడా ప్రకటించారని ఇదేమైనా ఊహించామా అని అన్నారు. అలాగే సూరత్‌మున్సిపల్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం వక్ఫ్‌ఆస్తిగా ప్రకటించారని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేసారు. అన్ని మతాలను గౌరవిస్తామని, 1976లోనే ఒక సర్వేనివేదిక వచ్చిందని, వక్ఫ్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని కూడా సూచించిందన్నారు. షియా, సున్ని బోహ్రా, ఆగఖాని ఇతర వెనుకబడిన తరగతులు ముస్లింలలో ఉన్నారని వారికిసైతం ఈ బోర్డుల్లో ప్రాతినిధ్యం ఉండాలన్నారు. బిల్లుపై కాంగ్రెస్ సభ్యుడు కెసి వేణుగోపాల్‌మాట్లాడుతూ ఇది అత్యంత ప్రమాదకరమైన బిల్లు అన్నారు. ఎస్పీచీఫ్ అఖిలేష్ యాదవ్‌మాట్లాడుతూ వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జెడియుకి చెందిన రాజీవ్‌రంజన్ మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డులు పారదర్శకంగా పనిచేసేందుకే ఈ బిల్లును తెచ్చారన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 656226
2nd Prize Rs.7000/- 73429
3rd Prize Rs.3500/-
05491 23452 23732 25022 27750
54923 58559 75187 87483 90094
4th Prize Rs.200/-
0065 0723 1830 1975 2180
3325 4714 6969 8970 9973
5th Prize Rs.100/-
1627 1971 1972 3557 6638
7056 7408 7703 7970 8878
6th Prize Rs.50/-
0186 1227 3054 4052 6017 8270
0347 1365 3087 4113 6137 8301
0403 1497 3206 4195 6144 8411
0438 1687 3236 4256 6154 8424
0546 2095 3256 4301 6621 8501
0549 2115 3261 4448 6635 8590
0592 2141 3344 4525 6655 8655
0604 2153 3364 4531 6825 8894
0621 2175 3431 4593 6838 9107
0622 2279 3592 4750 7239 9382
0699 2413 3602 4877 7427 9387
0721 2608 3651 4903 7516 9409
0741 2645 3730 5302 7528 9434
0811 2731 3744 5482 7628 9744
0894 2841 3772 5688 7902 9847
0948 2916 3905 5924 8016
1133 2980 4003 5966 8031

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 427389
2nd Prize Rs.7000/- 95515
3rd Prize Rs.3500/-
00918 08372 08896 13348 19640
24003 31489 33482 47124 84981
4th Prize Rs.200/-
0523 0668 1375 1771 2372
3526 3796 5191 6595 8943
5th Prize Rs.100/-
0588 0741 0789 1562 3411
3467 4342 5408 9034 9332
6th Prize Rs.50/-
0076 1685 3360 4435 7199 8777
0081 1724 3405 5000 7594 8851
0086 1734 3626 5227 7675 8906
0201 1762 3717 5283 7735 8948
0250 1828 3744 5339 7759 9018
0362 1878 3790 5594 7762 9106
0544 2023 3812 5681 7788 9137
0700 2024 3820 5702 8023 9259
0715 2124 3905 5928 8034 9375
0777 2178 3976 6097 8042 9620
0785 2202 4047 6213 8050 9719
0922 2289 4092 6266 8059 9761
1150 2505 4326 6590 8241 9832
1299 2569 4331 6593 8292 9856
1415 2805 4362 6682 8343 9869
1445 3050 4396 6955 8539
1616 3239 4403 7077 8551

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 632748
2nd Prize Rs.7000/- 25737
3rd Prize Rs.3500/-
05639 10314 15298 38447 38674
41284 63806 70020 86608 98971
4th Prize Rs.200/-
0610 1587 2362 4875 4899
5177 5813 5943 7414 9991
5th Prize Rs.100/-
0837 2240 3996 4855 5928
6065 7911 8104 9102 9408
6th Prize Rs.50/-
0031 2175 3627 5685 7086 8602
0133 2207 3678 5693 7229 8678
0148 2356 3748 5731 7373 8961
0229 2402 3817 5736 7408 9033
0443 2498 3826 5966 7419 9167
0459 2562 3907 5980 7458 9192
0630 2825 4064 6017 7769 9252
0673 2836 4097 6082 7807 9278
0752 2898 4224 6089 7915 9346
0794 2979 4233 6355 7985 9398
1214 3040 4236 6562 8045 9403
1347 3057 4367 6688 8077 9703
1352 3060 4439 6802 8162 9846
1502 3159 4763 6895 8197 9862
1620 3204 4772 7025 8302 9921
1845 3376 5363 7061 8373
2162 3395 5494 7062 8526

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 459956
2nd Prize Rs.7000/- 11755
3rd Prize Rs.3500/-
08267 13173 28912 36096 48419
54257 63060 63424 66531 78946
4th Prize Rs.200/-
0536 5139 5958 6846 7042
7184 7456 7705 8128 9390
5th Prize Rs.100/-
1165 2737 3815 4093 4259
5409 5454 5949 6938 8113
6th Prize Rs.50/-
0162 1534 2319 4169 6464 8493
0432 1562 2609 4296 6473 8616
0436 1621 2643 4490 6508 8718
0453 1683 2726 4677 6666 8849
0620 1738 2897 4873 6726 8976
0728 1758 3122 4874 6757 8983
0865 1775 3125 5047 6968 8989
0938 1901 3179 5189 7045 9102
1109 1950 3196 5304 7112 9183
1146 2111 3277 5718 7243 9190
1154 2140 3357 5865 7357 9219
1160 2160 3367 6100 7387 9648
1194 2219 3713 6137 7454 9817
1227 2286 3805 6299 7525 9878
1255 2291 3982 6371 7540 9964
1480 2295 4045 6394 8046
1528 2316 4084 6395 8403

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 258634
2nd Prize Rs.7000/- 54127
3rd Prize Rs.3500/-
21119 22894 25107 28142 33760
34858 47201 50623 52483 67703
4th Prize Rs.200/-
0503 3396 4432 4461 4623
5285 6437 6532 7809 9370
5th Prize Rs.100/-
0173 1414 2319 3001 3821
5384 6267 7707 9592 9796

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 774311
2nd Prize Rs.7000/- 27701
3rd Prize Rs.3500/-
10854 29689 30078 34839 40331
58783 61755 62606 73063 75629
4th Prize Rs.200/-
0392 2553 4055 5198 5765
5829 6535 7877 8003 9536
5th Prize Rs.100/-
0928 1850 3099 5908 6524
6780 7890 8103 8819 9603

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 173409
2nd Prize Rs.7000/- 25865
3rd Prize Rs.3500/-
14258 18537 29341 38864 41200
58482 72235 75550 86145 87371
4th Prize Rs.200/-
0958 1828 2855 3329 4490
5768 6775 7688 8382 8815
5th Prize Rs.100/-
2923 3322 4481 5283 5622
7553 7863 8022 9281 9541
6th Prize Rs.50/-
0097 1287 2911 4994 7228 9260
0111 1477 3045 5220 7334 9323
0150 1483 3261 5249 7388 9392
0229 1568 3278 5556 7628 9493
0236 1583 3293 6027 7826 9526
0357 1639 3372 6054 7945 9557
0432 1657 3491 6143 7967 9695
0543 1757 3519 6165 8115 9698
0681 1762 3580 6222 8552 9761
0738 1801 3649 6432 8563 9779
0782 1839 3821 6487 8565 9889
0871 2042 3878 6655 8566 9892
0907 2127 3908 6714 8782 9896
1002 2149 3948 6796 8821 9907
1068 2347 3974 7113 9058 9980
1204 2504 4034 7196 9091
1240 2812 4640 7227 9112

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 437566
2nd Prize Rs.7000/- 15219
3rd Prize Rs.3500/-
08949 13545 14683 24688 32669
48024 53922 72976 76357 80283
4th Prize Rs.200/-
2126 2558 4091 4359 4983
5390 6322 7486 8450 8539
5th Prize Rs.100/-
0487 1058 2073 2457 3599
5293 6042 6760 7041 9218
6th Prize Rs.50/-
0259 1941 3180 4998 6590 7861
0288 1955 3210 5035 6596 8028
0308 1961 3359 5063 6917 8239
0316 2223 3368 5197 7027 8386
0425 2300 3474 5252 7221 8930
0607 2301 3578 5269 7342 9111
1135 2392 3585 5347 7391 9225
1301 2420 3772 5481 7458 9312
1329 2612 4058 5504 7467 9448
1524 2651 4122 5824 7511 9477
1529 2694 4335 5866 7555 9642
1537 2782 4402 5935 7630 9732
1547 2896 4407 6060 7723 9741
1706 2968 4410 6129 7798 9835
1830 2970 4481 6140 7840 9964
1863 3011 4673 6300 7841
1918 3023 4788 6354 7853

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 685580
2nd Prize Rs.7000/- 96661
3rd Prize Rs.3500/-
17464 17779 28411 39348 41363
52423 63244 63868 74753 85857
4th Prize Rs.200/-
0266 0474 0704 2733 2852
4163 7402 8101 8887 9412
5th Prize Rs.100/-
0033 2282 3665 3993 5543
5787 8578 9183 9570 9797
6th Prize Rs.50/-
0000 1575 3019 4430 6415 8734
0027 1611 3086 4619 6475 8943
0161 1768 3122 4707 6482 8944
0251 1842 3318 4711 6642 9034
0319 1914 3446 4900 6759 9059
0326 1948 3451 5025 6772 9184
0459 2032 3735 5136 6937 9277
0480 2052 3739 5269 6947 9323
0776 2055 3826 5350 7086 9392
0826 2139 3836 5381 7196 9710
0927 2145 3860 5448 7210 9841
0998 2345 3917 5487 7337 9865
1148 2450 4165 5782 7397 9897
1221 2573 4201 5856 7576 9978
1259 2737 4204 6169 8169 9993
1360 2833 4274 6401 8331
1422 3001 4370 6403 8562

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 449318
2nd Prize Rs.7000/- 51881
3rd Prize Rs.3500/-
16649 27488 38358 48787 51553
62572 62854 73744 84475 95421
4th Prize Rs.200/-
0463 1534 1762 4178 4754
6074 6796 6975 7890 9896
5th Prize Rs.100/-
0617 1631 1769 2642 3181
6261 8195 8250 8253 8647
6th Prize Rs.50/-
0262 2176 3784 5299 6346 7858
0301 2182 3895 5500 6575 7907
0316 2345 3920 5534 6670 8043
0339 2488 4303 5547 6815 8337
0387 2493 4346 5725 7039 8514
0468 2553 4380 5734 7210 8677
0577 2591 4435 5752 7241 8868
0780 2748 4477 5780 7281 8896
0834 2877 4589 5994 7335 9520
0982 2901 4624 6023 7356 9538
1051 2911 4687 6048 7451 9564
1170 2976 4827 6105 7485 9616
1480 3313 4867 6133 7567 9617
1500 3419 4901 6192 7635 9887
1734 3471 5011 6193 7645 9960
2161 3602 5040 6205 7695
2166 3636 5109 6216 7826

6th Prize Rs.50/-
0040 1416 3422 5612 7041 8878
0052 1502 3432 5690 7095 8926
0065 1619 3445 5748 7151 8947
0099 1654 3571 5806 7431 8982
0191 1729 3659 5849 7507 9022
0500 2098 3782 5910 7509 9029
0505 2166 3902 5924 7606 9056
0589 2245 4023 5956 7626 9225
0736 2268 4125 6171 7647 9340
0851 2352 4487 6345 8030 9416
0861 2491 4535 6385 8064 9441
0941 2882 4591 6496 8086 9518
0955 2924 4706 6541 8208 9545
1016 2986 4887 6558 8315 9620
1190 3081 4922 6769 8408 9850
1202 3149 5273 6917 8579
1396 3166 5575 7013 8690

6th Prize Rs.50/-
0070 1445 3273 4956 6227 8133
0138 1572 3453 4996 6258 8216
0301 1843 3526 5202 6548 8325
0369 1888 3539 5222 6552 8329
0424 1902 3588 5244 6556 8352
0496 2069 3633 5542 6648 8441
0506 2141 3799 5576 6679 8577
0620 2185 3868 5613 6972 8627
0742 2216 3911 5655 7045 9096
0891 2457 4159 5730 7318 9375
1186 2470 4170 5772 7677 9398
1198 2595 4191 5824 7704 9588
1219 2722 4304 5832 7784 9704
1253 2843 4427 5865 7787 9724
1257 2858 4703 5924 7882 9847
1342 3131 4749 5976 7893
1412 3140 4816 5984 7932

9-8Pg3exHMNWJQEC.qxd:9-8Pg3exHMNWJQEC.qxd 1/1/02 5:53 AM Page 1



# 15న ఎస్‌ఎస్‌ఎల్‌వి డి3 ప్రయోగం

## - షార్‌లో కొనసాగుతున్న ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 8 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి ఈ నెల 15న ఉదయం ఇస్రో రూపొందించిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను ప్రయోగిస్తున్నారు. ఎస్‌ఎస్‌ఎల్‌వి డి3 పేరుతో ఈ రాకెట్‌ను రూపొందించారు. దీని ద్వారా ఈఓఎస్-08 ఉపగ్రహాన్ని భూమికి తక్కువ దూరపు ఎత్తులో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాతావరణం అనుకూలిస్తే 15వ తేదీన ఉదయం 9.17 గంటలకు ఎస్‌ఎస్‌ఎల్‌వి 3వ డెవలప్‌మెంట్ రాకెట్‌ను ప్రయోగించే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో ఇది చివరి ప్రయోగాత్మక రాకెట్‌గా శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఇకపై జరిగేవన్నీ ఉపగ్రహాలను నేరుగా అంతరిక్షంలోకి మోసుకెళ్లే సామర్థ్యం గల దేశానికి ఉపయోగపడే మినీ రాకెట్ల ప్రయోగం ఉంటుంది. ఇదిలావుంటే ఈ రాకెట్ ద్వారా మూడు అత్యంత విలువైన ఉపకరణాలను ఇస్రో ప్రయోగిస్తోంది. ఇందులో ఎలక్ట్రో ఆర్టికల్ ఇన్‌ఫ్రారెడ్ పేలోడ్ (ఇఓఐఆర్), గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టం రిఫ్లెక్టోమెట్రి పేలోడ్ (జిఎన్‌ఎస్‌ఎస్‌ఆర్), ఎస్‌ఐసియువిడోసి మీటర్ అనే మూడు కీలక పరికరాలు ఉంటాయి. వీటి ద్వారా వాతావరణం విపత్తులు, పర్యావరణం, అగ్ని పర్వతాలపై పర్యవేక్షణ వంటివి చేపట్టే అవకాశం ఉందని ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. గతంలో రెండుమార్లు ఎస్‌ఎస్‌ఎల్‌వి ప్రయోగాలు జరపగా, అందులో ఒకటి విఫలం చెందింది. గత ఏడాది ఫిబ్రవరి 10న జరిగిన రెండవ ప్రయోగం విజయ వంతంగా నిర్ణీత కక్ష్యకు దూసుకెళ్లింది. ఈ సారి ఈ ప్రయోగాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరపడానికి శాస్త్రవేత్తలు సమాయత్తం అవుతున్నారు. శ్రీహరికోటలో కొంతకాలంగా రాకెట్ ప్రయోగాలు లేకపోవడంతో ఇస్రో దృష్టి ఈ ఎస్‌ఎస్‌ఎల్‌వి డి3 మీదనే కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం కలిసి అంతరిక్ష



శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్న ఎస్‌ఎస్‌ఎల్‌వి డి3 రాకెట్

వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇదే సమయాన ఈ రాకెట్ ప్రయోగం కూడా చేపట్టడంతో ఈ గగన విజయాన్ని సైతం వారోత్సవాల ముగింపులో ఘనంగా ప్రస్తావించే అవకాశం ఉంది.

భూమికి 475 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో ఇఓఎస్ 08 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టి అక్కడి నుంచి పరిశోధనలు చేపడతామని ఇస్రో ప్రకటించింది. ఇది భూ పరిశీలన ఉపగ్రహంగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# వీటిపిఎస్‌లో థర్మల్ యూనిట్ల పునరుద్ధరణ

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని వీటీపీఎస్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో మూడు యూనిట్లలో ఉత్పత్తి నిలిచింది. 210 మెగావాట్ల సామర్థ్యం ఉన్న ఐదో యూనిట్‌ను కాంప్రిహెన్సివ్ ఓవరాలింగ్ తర్వాత గ్రిడ్‌కు అనుసంధానం చేసే సమయంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఆ ప్రభావం మరో రెండు యూనిట్లపై పడటంతో అవి కూడా ట్రిప్ అయ్యాయి. వాటిద్వారా వచ్చే 630 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచింది. దీంతోపాటు 500 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న మరో యూనిట్ నుంచి కూడా ఉత్పత్తి ఆగింది. సమస్యను సరిచేసి 24 గంటల తర్వాత రెండు యూనిట్లను అధికారులు ఉత్పత్తిలోకి తీసుకొచ్చారు. వాటిలో రెండు యూనిట్లు బుధవారం రాత్రి నుంచి అందుబాటులోకి వచ్చాయని, మూడో యూనిట్‌ను గురువారం వేకువజామున 3 గంటలకు ఉత్పత్తిలోకి తీసుకొస్తామని జెన్‌కో ఎండీ చక్రధర్‌బాబు తెలిపారు. అకస్మాత్తుగా 1130 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఒకేసారి గ్రిడ్‌కు అందకుండా నిలిచిపోయిన సమయంలో గ్రిడ్ నిర్వహణ కోసం విద్యుత్ కోతలు విధించక తప్పని పరిస్థితి ఏర్పడేది. కానీ, ఆ సమయంలో వర్షాల కారణంగా పవన విద్యుత్ ఉత్పత్తి అనూహ్యంగా 800 మెగావాట్ల నుంచి 1800 మెగావాట్లకు పెరిగింది. ఈ క్రమంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి జలవిద్యుత్ అందుబాటులోకి రావడంతో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయగలిగారు. రికార్డు స్థాయిలో వీటీపీఎస్ సాంకేతిక అధికారులు, సిబ్బంది సమస్యను సరిదిద్దడంతో రాష్ట్రంలో విద్యుత్తు ప్రసారంపై ఎటువంటి ప్రభావం పడలేదు.

# తిరుమల సమాచారం

## జోరుగా పుష్కరిణి మరమ్మతు పనులు



**తిరుమల,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో వేలపుణ్యతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణి మరమ్మతులు, శుద్ధిచేసే పనులు వేగంగా సాగుతున్నాయి. గత వారం రోజులుగా పుష్కరిణిని పూర్తిగా మూసివేసిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఈ నెలరోజుల పాటు వివిధ రకాల మరమ్మతు పనులు చేస్తారు. ఈ నెలరోజులు భక్తులు స్నానాలాచరించేందుకు వరాహస్వామి ఆలయం సమీపంలో స్నాన కుళాయిలు ఏర్పాటుచేశారు. సాధారణంగా ప్రతి ఏటా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులపాటు స్వామి పుష్కరిణి మూసివేసి మరమ్మతులు చేపట్టడం పరిపాటి. ఈ ఏడాది అక్టోబర్‌లో జరగనున్న వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముందుగానే తిరుమలలోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు మొదలుపెట్టారు. ఇప్పటికే పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్‌పనులు చేపడుతున్నారు. దీని కారణంగా నెలరోజులు పుష్కరిణి హారతి కూడా రద్దుచేశారు. స్వామిపుష్కరిణిలో నీరు నిల్వఉండే అవకాశం లేదు. పుష్కరిణిలోని నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులోఉంది. నిరంతరాయంగా కొంతశాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తిచేస్తారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7ఉండేలా చేస్తారు. టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు. ప్రతిరోజూ వేకువజామున జరిగే అంగప్రదక్షణ భక్తులు స్వామివారి పుష్కరిణిలో పవిత్ర స్నానాలాచరించి తడిబట్టలతో స్వామివారి ఆలయంలోనికి చేరుకుంటారు. అలాగే ఏటా మూడు సార్లు స్వామివారి చక్రత్తాళ్వార్‌కు పవిత్ర పుణ్యస్నానాలను పుష్కరిణిలో జరిపిస్తారు.

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు

### - రాష్ట్ర ఉపలోకాయుక్త జస్టిస్ రజని

**తిరుమల,ఆగస్ట్ 8ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త జస్టిస్ రజని తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కల్యాణవేదిక వద్ద ఆరు అడుగుల పాము



**తిరుమల,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరులకొండపై నిత్యం భక్తుల రద్దీతో ఉండే కల్యాణవేదిక వద్ద గురువారం మధ్యాహ్నం ఆరు అడుగుల జెర్రిపోతుపాము ప్రత్యక్షమైంది. సమీపంలోని అటవీప్రాంతం నుండి ఆరు అడుగుల పాము రావడంతో అక్కడే ఉన్న భక్తులు భయంతో పరుగులు తీశారు. టిటిడి అటవీశాఖ పాములుపట్టే భాస్కర్‌నాయుడుకు సమాచారం ఇవ్వడంతో ఆయన దాన్ని పట్టి శేషాచలం అటవీప్రాంతంలో వదలిపెట్టాడు.

## శ్రీవారి సేవలో బాలీవుడ్ నటుడి కుటుంబం

**తిరుమల,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం బాలీవుడ్ నటుడు గోవింద కుటుంబం దర్శించుకుంది. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వర స్వామిని వాళ్ళు దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# అవయవదానంపై మార్గదర్శకాలు

## జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ అవయవదానాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తుంది. దీనిపై పలు అవగాహన సదస్సులను నిర్వహిస్తుంది. అవయదానం చేసే వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని, ఆర్ధిక ప్రోత్సాహన్ని అందిస్తామని ప్రకటించింది. ఈ క్రమంలో గురువారం అవయవదానంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. బ్రెయిన్ డెడ్ కేసుల అవయవాల సేకరణపై తాజా మార్గదర్వకాలను పాటించాలని అధికార యంత్రాంగానికి సూచనలు జారీ చేసింది. అవయవదానానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రిలోని డీన్, మెడికల్ సూపరింటెండెంట్ లేదా జీవన్ దాన్ కార్యక్రమంలో నమోదైన ఆస్పత్రుల నుంచి సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఏపీ స్టేట్ ఆర్గాన్ టిష్యూస్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే సమయంలో జీవన్మృతుడికి సంబంధించిన భౌతిక కాయానికి తగిన గౌరవం ఇచ్చేలా చూడాలని, అంత్యక్రియలు కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మార్గ దర్శకాలు విడుదల చేశారు.

# జగన్‌ను ఆయన పార్టీ నేతలూ భరించలేకపోతున్నారు

## మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,ఆగస్టు 08, ప్రభాతవార్త :** పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి విలువలు, విశ్వసనీయత గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం సచివాలయంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో కేవలం 13శాతం మాత్రమే అమలు చేసి ప్రజలకు పంగనామాలు పెట్టిన జగన్‌కు హామీల అమల్లో చంద్రబాబును విమర్శించే నైతికహక్కు లేదన్నారు. జగన్‌ను రాష్ట్ర ప్రజలు మాత్రమే కాదు..ఆయన పార్టీనేతలు కూడా వద్దనుకుంటున్నారని చెప్పారు. అందుకే పోలోమని పెద్దసంఖ్యలో వైసీపీ నేతలు రాజీనామాలు చేసి ఇతర పార్టీల్లో చేరుతున్నారని చెప్పారు. విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్లోనే కాదు..స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ వైసీపీకి ఓటమి ఖాయమన్నారు. అధికారం కోల్పోయి కొద్దిరోజులు కూడా కాకముందే అప్పుడే తాను మళ్ళీ సీఎం కుర్చీపైన కూర్చొంటాననంటూ పగటి కలలు కంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకే అన్ని వ్యవస్థలూ విఫలమయ్యాయంటూ జగన్ పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలన చేసిన గాయాల నుండి ప్రజలు ఇంకా కోలుకోలేదని, 11సీట్లు మాత్రమే ఇచ్చిన ఆ పార్టీని అధ: పాతాళానికి తొక్కిన ప్రజలు..జగన్‌పై ఇంకా కోపంగానే ఉన్నారని, ఆ విషయాన్ని గుర్తించని జగన్ అబద్ధాలు వల్లెవేసే అలవాటు ప్రకారం చంద్రబాబు ప్రభుత్వంపై బురద చల్లాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.. నిజంగా జగన్ ప్రజలకు బిర్యానీ నే పెట్టి ఉంటే ఎన్నికల్లో ప్రజలెందుకు దారుణంగా ఓడించారని ప్రశ్నించారు. ప్రజలను తక్కువ అంచనా వేయడం మంచిపని కాదని జగన్ గ్రహించాలని, ఎవరినైనా ఒక్కసారే మోసం చేయగలమని, ఎల్లవేళలా కాదని జగన్ తెలుసుకోవాలని హితవు చెప్పారు. గత ప్రభుత్వంలో ఆకలి మంటలతో భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు జగన్ మర్చిపోయినా ప్రజలు మర్చిపోలేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# బెంగాల్ మాజీ సిఎం మృతిపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** బెంగాల్ మాజీ సీఎం బుద్ధ దేవ్ భట్టాచార్య మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుద్ధదేవ్ భట్టాచార్యకు మృతికి చంద్రబాబ సంతాపం తెలిపారు. బుద్ధదేవ్ భట్టాచార్య 25 ఏళ్లపాటు సీఎంగా పశ్చిమ బెంగాల్‌కు సేవలందించారని ఆయన తెలిపారు. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం బుద్ధదేవ్ అంటూ వ్యాఖ్యానించారు. బుద్ధదేవ్ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూశారు. బుద్ధదేవ్ భట్టాచార్య చాలాకాలంపాటు బెంగాల్‌ను పాలించాడు. ఆయనకు 80 ఏళ్లు, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి మరణాన్ని ఆయన కుమారుడు సుచేతన్ భట్టాచార్య ధృవీకరించారు. బుద్ధదేవ్ భట్టాచార్య కోల్‌కతాలోని బల్లిగంజ్‌లోని తన పామ్ అవెన్యూ నివాసంలో మరణించారు. గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అనారోగ్యం కారణంగా చాలా ఏళ్లుగా క్రియాశాల రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన వామపక్ష పార్టీ సీపీఎం కార్యక్రమాల్లో కూడా కనిపించడం లేదు. బుద్ధదేశ్ భట్టాచార్యక 2000 నుండి 2011 వరకు బెంగాల్ కమాండ్‌గా ఉన్నారు. ఆయన కంటే ముందు జ్యోతిబసు 23 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మొత్తం 34 సంవత్సరాల వామపక్ష పాలనలో బుద్ధదేవ్ భట్టాచార్య కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు. బుద్ధదేవ్ భట్టాచార్య వామపక్ష నాయకుడిగా ఉన్నప్పటికీ ఉదారవాద విధానాలను అవలంబించడంలో ప్రసిద్ధి చెందారు. సాధారణంగా వామపక్ష పార్టీలు ఆర్థిక సరళీకరణకు వ్యతిరేకంగా ఉంటాయి. అయితే బుద్ధదేవ్ భట్టాచార్య పారిశ్రామికీకరణ కోసం ప్రయత్నాలు చేశారు. అయితే సింగూరులో భూసేకరణ విషయంలో పెద్ద దుమారం చెలరేగింది. ఈ వివాదం కారణంగా వామపక్ష ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనం మారిందని ఆపై 34 ఏళ్ల పాలనకు తెరపడిందని భావిస్తున్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇది సుదీర్ఘమైన కాలంలో అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వం లేదు, బెంగాల్ మాజీ సీఎం బుద్ధ దేవ్ భట్టాచార్య మృతి పట్ల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్మమంత్రి వైఎస్ జగన్‌లు ఎక్స్ వేదిక చేసిన వేర్వేరు పోస్టింగ్‌లో విచారం వ్యక్తం చేసారు.

# శ్రీకాళవాస్తి పుణ్యక్షేత్రం అభివృద్ధికి నిధుల కోసం వెంపర్లాట

## ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన ఎమ్మెల్యే

**శ్రీకాళవాస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం అభివృద్ధికి నిధుల కోసం వెంపర్లాట మొదలెట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఓ వైపు రాష్ట్ర పెద్దలను మరో వైపు కేంద్రంలో పాలకులను కలసి నిధుల కోసం అభ్యర్థిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బుధ, గురువారాల్లో కేంద్రవిమాన శాఖ మంత్రి కింజరపు రామమోహన్‌నాయుడు, కేంద్ర గృహ నిర్మాణం, అర్బన్ డెవలప్‌మెంట్ మనోహర్‌లాల్ కట్టర్, కీలకమైన శాఖలో పని చేస్తున్న ఓ అధికారిని కలసి తమ ప్రతిపాదనలను సమర్పించారు. తిరుపతిజిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం అభివృద్ధికి కేంద్ర నుంచి ప్రత్యేక సహాయం అందించాలని కోరారు. గత ఐదేళ్ళుగా పరిపాలించిన నాయకులు నియోజకవర్గం అభివృద్ధిని గాలికి వదలిపెట్టారని కేంద్ర మంత్రులకు వివరించారు. పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోవాలని అభ్యర్థించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసారు. కానీ అభివృద్ధి అంతంత మాత్రంగా ఉంది. రన్‌వేను పెంచుటకు భూసేకరణ సమస్య ఉందని మంత్రి కింజరపు రామ మోహన్‌నాయుడుకు విన్నవించారు. అంతేకాక ఈ విమానాశ్రయానికి అంతర్జాతీయ విమానాలు రావాల్సి ఉంది. ముఖ్యంగా దుబాయ్ దేశాల నుంచి ఇక్కడకు ప్రయాణీకులు భారీ ఎత్తున వస్తుంటారు. కాబట్టి ఇక్కడకు రప్పించాలని కోరారు. కాగా రేణిగుంట విమానాశ్రయం నుంచి దిల్లీకి విమానాల్లేవు. ఇక రాష్ట్ర రాజధానికి వెళ్ళటానికి విజయవాడ విమానాశ్రయానికి సంబంధించి సమయం సరిగ్గాలేదన్నారు. కాబట్టి అవకాశం కల్పించాలని కోరారు. ఇక విమానాశ్రయంలో సదుపాయాలు కల్పించాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయక ప్రధాన ప్రాంతం. ఇక్కడ శాశ్వత సాగునీటి వసతి లేదు. వ్యవసాయం అంతా బోర్లు, బావులు, చెరువుల మీద ఆధారపడి సాగుతుందని సంబంధిత శాఖ మంత్రిని కలసి విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు వ్యవసాయానికి ప్రత్యేక నిధులు అందిస్తున్నారని కాబట్టి ఆ పథకంలో రైతులను ఆదుకోవాలని కోరారు. 1999లో పురాతన కాలం నాటి చెరువుల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మభూమిలో ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి పరచారని తరువాత పట్టించుకోలేదని ఎంఎల్ఏ వివరిస్తూ చెరువుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందించాలని అలాగే బోర్లను మంజూరు చేయాలని కోరారు. కాగా శ్రీకాళహస్తి జనాభా 1.03లక్షలు ఉంది కాబట్టి ఇక్కడి డ్రైనేజి వ్యవస్థ సుమారు 60 సంవత్సరాల నాటిది. నేటి అవసరాలకు తగ్గట్టు లేదన్నారు. కాబట్టి 'అండర్ గ్రౌండ్ డ్రైనేజి' కి ప్రత్యేకంగా రూ.88కోట్లు నిధులు మంజూరు చేయాలని పట్టణాభివృద్ధి సంస్థను కోరారు. పుణ్యక్షేత్రం ఇక్కడకు ప్రతి నిత్యం కనీసం 20వేల మంది బయటి భక్తులు వస్తుంటారు. కాబట్టి ఈ పథకంలో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కార్‌పార్కింగ్, వేదపాఠశాల, ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేటట్లు చక్కటి పార్కు, పక్కనే మాల్‌ను ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.



కేంద్ర గృహ నిర్మాణ, అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి మనోహర్‌లాల్‌కట్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# రాజకీయ విలువలు లేని చంద్రబాబు: మాజీ సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజ కీయంగా విలువలు లేకుండా ప్రవర్తిస్తున్నారని ఏపీ మాజీ సీఎం, వైకాంగ్రెస్ నేత వైఎస్ జగన్ ఆరోపించారు. విశాఖ స్ధానిక సంస్ధల శాసనమండలి ఎన్నికల్లో మెజార్టి లేకుండా టీడీపీ పోటీ చేస్తుందంటే చంద్రబాబును ఎలా అర్ధం చేసుకోవాలన్నారు. గురువారం ఆయన ఉమ్మడి విశాఖ జిల్లా స్ధానిక సంస్ధల ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్టణం, పెందుర్తి, పాయకరావుపేట నియోజకవర్గ స్ధానిక సంస్ధల ప్రజానిధులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాటాడుతూ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సీం ఏం చేస్తున్నాడన్న దానిపై సమాజం చూస్తుందన్నారు. చంద్రబాబుకు అటువంటి విలువలు లేవన్నారు. చంద్రబాబు లాంటి కరుడుగట్టిన నేతలతో యుద్ధం చేస్తున్నాం, నీకు రూ.15వేలు, నీకు రూ.18వేలు అని ప్రచారం చేసారు. ఎన్నికల్లో చంద్రబాబులా హామీలు ఇవ్వాలని తనపై ఒత్తిడి తెచ్చారు. మనం అబద్దాలు చెప్పి, ఆ కిరీటాన్ని మనం నెత్తిన పెట్టుకుంటే మనకు ఏం సంతృప్తి వస్తుందన్నారు. చంద్రబాబు అబద్దపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. ఆయనపై ప్రజల భ్రమలు కేవలం రెండు నెలల్లోనే తొలిగాయన్నారు. ఏపీ రాజకీయహింసకు మారుపేరుగా మారిందన్నారు. విశాఖ స్ధానిక సంస్ధల ఎన్నికల్లో సంఘటితంగా ఉండి. మన అభ్యర్ధి బొత్స సత్యనారాయణను గెలిపించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన వారు, ఓడిన వారు ఆయనను ఏకగ్రీవంగా అభ్యర్ధిగా నిలబెట్టారన్నారు. మనం దేనికి బెదరకూడదన్నారు. మీరు దైర్యంగా ఉండండి. మీతో నేను ఉంటానన్నారు. నేను ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానన్నారు. మనం పార్టీ పెట్టి 10 ఏళ్ళు దాటుతుంది. దాదాపు వెంటనే జరిగిన ఎన్నికల్లో అబద్దాలు చెబితే విజయం సాధించే వాళ్ళమన్నారు. అయినప్పటికి గణనీయంగా సీట్లు సాధించామన్నారు. అప్రజాస్వామిక పద్దతుల్లో మన పార్టీని బలహీనపర్చాలని ప్రయత్నించారు. మనం బెదిరిపోలేదు. ,రెట్టించిన ఉత్సాహంతో తరువాత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చామన్నారు. 2024 ఎన్నికల్లో అసాధ్యమైనవి చేయలేమన్నారు. చంద్రబాబు అబద్దాలు చెప్పి వచ్చాడు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు మంజూరు పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైకాంగ్రెస్ పార్టీ నేతలు లేళ్ళ అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాష్ తదితరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈ నెల 14కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణ గురువారం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వాదనలు విన్పించారు. ఒక పక్కా ప్రణాళికతోనే ఉద్దేశపూర్వకంగా వైకాంగ్రెస్ పార్టీ నాయకులు టీడీపీ కార్యాలయంపై దాడి చేసారని ఉన్నత న్యాయస్ధానానికి తెలిపారు. వ్యక్తులపై భౌతికదాడులకు పాల్పడ్డారన్నారు. దీని వెనుక కుట్ర ఉన్నట్లు భావిస్తున్నామన్నారు.

# తిరుపతిలో రాయలసీమ రంగస్థలి నృత్యకళోత్సవాలు - నేటి నుండి ప్రారంభం



**తిరుపతి,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక యుగంలో, సాంకేతిక కాలంలో నాటక రంగం, కళలు కనుమరుగు కాకుండా రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చేపడుతున్న ప్రోత్సాహం అభినందనీయమని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ప్రతి ఏడాది ఎంతో వ్యయప్రయాసలకోర్చి కళాకారులను ప్రోత్సహించేందుకు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి చేపడుతున్న ఈ నృత్యకళోత్స వాలుకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. శుక్రవారం ఉదయం నుండి మూడురోజులపాటు 11వరకు జరగనున్న రాయలసీమ రంగస్థలి శ్రీకృష్ణదేవరాయుల నృత్యకళోత్సవాలు గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే ఈ ఉత్సవాల్లో నిష్ణాతులైన కళాకారులు డాక్టర్ శాంతి మోహన్(ఖమ్మంజిల్లా), కుమారి భవితశ్రీ (పాల్వంచ), కుమారి విద్యాహాసిని (వరంగల్), ఎ. త్యాగరాజన్ (పెనుగొండ), చైతన్యశ్రీనివాస (వీరవాసరం), ఏనుగ శివాజీ(హైదరాబాద్), శంకర్(తిరుపతి), ఎం. జనార్థన్‌రెడ్డి, ఎన్‌వి రమణయ్య(నెల్లూరు), ఎస్, రవికుమార్ (వెంకటగిరి), కె.వెంకటేశ్వర్లు(వరంగల్) పురస్కారాలు అందుకుంటారన్నారు.

# ఎస్‌పిడిసిఎల్ మొబైల్‌యాప్‌పై అవగాహన కల్పించండి

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని ఆరు జిల్లాల్లో వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులు చెల్లింపుకు నూతనంగా తీసుకువచ్చిన "ఎస్‌పి డిసిఎల్ మొబైల్ యాప్"పై విస్తృతంగా అవగాహన కల్పించాలని సిఎండి కె.సంతోషరావు అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయాలపై సర్కిళ్ళు, డివిజన్, సబ్‌డివిజన్ , సెక్షన్ స్థాయిల్లో సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోదించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు సేవలందించడంలో అలసత్వాన్ని దరిచేరనీయవద్దని నిర్ధేశించారు. విద్యుత్ ప్రమాదాలను నియంత్రించాలని, విద్యుత్ బకాయిలు వసూలుపై అధికారులు దృష్టి పెట్టాలని సిఎండి కోరారు. గురువారం తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో అధికారులతో సిఎండి సంతోషరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన వినియోగదారులకు అందించాల్సిన సేవలు, నిరంతరం విద్యుత్ సరఫరా, మెరుగైన నాణ్యమైన విద్యుత్ అంశాలపై అధికారులకు పలు సూచనలు, నిర్ధేశం చేశారు. వినియోగదారులు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, వర్షం కురిసిన సందర్భాల్లో విద్యుత్ స్తంభాలను తాకరాదన్నారు.

9-8Pg6exHMNWJQE.qxd:9-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



# రూ.70 లక్షల విలువైన సెల్‌ఫోన్లు రికవరీ



రికవరీ చేసిన మొబైల్ ఫోన్లతో ఎస్పీ మణికంఠ చందోలు, పోలీసు అధికారులు.

### - ఏడు దశల్లో రూ.4.30 కోట్ల విలువైన 2,030 సెల్‌ఫోన్లు స్వాధీనం
### - ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:** చిత్తూరు క్రైం పోలీసులు చాట్‌బాట్, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెండిటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా ఒక నెల వ్యవధిలో 70 లక్షల రూపాయల విలువైన 330 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ మణికంఠ చందోలు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏడు దశల్లో పోలీసులు 4.30 కోట్ల రూపాయల విలువైన 2,030 సెల్‌ఫోన్లను రికవరీ చేసి అప్పగించడం జరిగిందన్నారు. ఏడవ దశలో చిత్తూరు క్రైంపోలీసులు కేవలం ఒక్క నెల రోజుల వ్యవధిలోనే 70 లక్షల రూపాయల విలువ చేసే 330 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ మేరకు మొదటి దశలో 500 సెల్‌ఫోన్లు, రెండవ దశలో 200 సెల్‌ఫోన్లు, 3వ దశలో 300 సెల్‌ఫోన్లు, 4వ దశలో 200 సెల్‌ఫోన్లు, 5వ దశలో 300 సెల్‌ఫోన్లు, 6వ దశలో 200 సెల్‌ఫోన్లను తమ పోలీసులు రికవరీ చేశారని వివరించారు. ఇక్కడ బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తమ పోలీసులు ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి రికవరీ చేసి ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అందించడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి సైతం సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు తమకు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నుండి చిత్తూరుకు వచ్చి రికవరీ అయిన సెల్‌ఫోన్లు తీసుకెళ్ళడానికి ఇబ్బందిగా వుంటే వారికి వారి ఫోన్లను కొరియర్ ద్వారా నేరుగా వారి ఇంటికి పంపుతున్నామన్నారు. చాట్‌బాట్, సిఇఐఆర్ సేవలు సెల్ ఫోన్లు పోగొట్టుకున్న మొబైల్ వినియోగదారులకు సులభంగా వుంటుందన్నారు. 300 సెల్‌ఫోన్లకు ఒక నెల వ్యవధిలో ట్రేస్ చేసి రికవరీ చేసిన చిత్తూరు పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ మణికంఠ చందోలు అభినందించారు. మారిన జీవన శైలితో మొబైల్ వినియోగం ఎక్కువై మొబైల్ మనలో ఒకటిగా కలిసిపోయిందన్నారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి బాధలు వర్ణనాతీతం అని, అలాంటి మొబైల్ ఫోన్లను ఎలాంటి ఫిర్యాదు లేకుండా, పోలీస్ స్టేషన్‌కు వెళ్ళకుండా, ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఇంట్లో కూర్చొని చిత్తూరు పోలీసు వారి చాట్‌బాట్, సిఇఐఆర్ సేవల ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను మళ్ళీ పొందవచ్చునన్నారు. జిల్లాలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న 330 మందికి పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి వారికి అందజేయడం తమకు ఆనందంగా వుందన్నారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి మొబైళ్ళను అడ్మిన్ అడిషనల్ ఎస్పీ ఆరీఫుల్లా, చిత్తూరు క్రైమ్ ఇన్స్‌పెక్టర్ రామాంజనేయులు, చాట్‌బాట్ సిబ్బంది బాపూజీ, శ్రీనివాసన్‌ల ఆధ్వర్యంలో రికవరీ చేయడం జరిగిందన్నారు. ప్రజలకు సేవలు అందించడానికి చాట్‌బాట్ సిబ్బంది మొబైల్ ట్రాకింగ్‌పై శ్రద్ధ పెట్టి విధులు నిర్వహిస్తున్నారన్నారు.

మొబైల్స్ పోగొట్టుకున్న వారి మొబైల్స్‌ను మన రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ, రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందిస్తున్నామన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకే స్కిల్ సెన్సెస్



### - స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 08,ప్రభాతవార్త :** యువతలో నైపుణ్యాలను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చే లక్ష్యంతో దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో స్కిల్ సెన్సెస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర,విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సెస్ విధి విధానాల రూపకల్పనపై స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ స్కిల్ సెన్సెస్ పూర్తి చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తొలుత ఒక నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దీన్ని చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని పరిశ్రమలతోపాటు నౌక్రీడాట్.కామ్, లిన్క్‌డిన్ వంటి పోర్టల్స్ ద్వారా మెరుగైన అవకాశాలను పొందడానికి ఈ సర్టిఫికేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానికంగా అందుబాటులో లేకపోయినప్పటికీ ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో విద్యనభ్యసిస్తున్న యువతీ యువకులు కూడా ఆన్‌లైన్ ద్వారా స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జరిగే సమావేశంలో విధివిధానాలు ఖరారు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖల కార్యదర్శి సౌరభ్‌గౌర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండి గణేష్‌కుమార్, న్యాక్ ఎడిజి దినేష్‌కుమార్, సీడాప్ సిఈఓ శ్రీనివాసులు, ఓం క్యాప్ ఎండి శ్రీమతి క్రాంతి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత
## - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### - జూలై నెల వరదల్లో పంట నష్టపోయిన రైతులకు రూ.36కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ
### - సాగులో ఉన్న భూమిని 100శాతం ఈ క్రాపింగ్. మైక్రో ఇరిగేషన్ మాన్యు ఫాక్చరింగ్ పార్కు ఏర్పాటు

**విజయవాడ.ఆగస్టు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు, జూలై నెలలో వరదల వల్ల ప్రభావితమైన రైతులకు రూ.36కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సాగవుతున్న ప్రాంతాన్ని వందశాతం ఈ క్రాపింగ్ కింద నమోదు చేయాలని స్పష్టం చేసారు.. పెట్టుబడి పెద్దలేని ప్రకృతి వ్యవసాయంతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు. మైక్రో ఇరిగేషన్ మాన్యు ఫాక్చరింగ్ పార్కు ఏర్పాటుకు అధికారులనుంచి సూచనలు అవసరమన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి సంబంధించి లబ్దిదారులను గుర్తించేందుకు మొబైల్ నెంబర్లు బ్యాంకు ఖాతాలకు జమచేయలన్నారు. వ్యవసాయం అనుబంధ రంగాలపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన. సాగుకు అయ్యే ఖర్చును తగ్గిస్తే రైతులకు నష్టాలు నివారించగలుగుతామన్నారు. వ్యవసాయంలో డ్రోన్ విధానం తీసుకుని వస్తే ఉపాధి అవకాశాలు కుడా తీసుకుని రావచ్చునన్నారు అన్ని శాఖలు టెక్నాలాజీని అంది పుచ్చుకోవాలన్నారు. ఆహారపు అల వాట్లులో మార్పులు వచ్చా యి. హైప్రోటీన్స్‌కు జనం అధిక ప్రాధాన్యం ఇస్తుం డటంతో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. గతంలో పామా యిల్ కోకో పంటలు తీసుకుని వచ్చామన్నారు. ఇప్పుడు ఉద్యాన శాఖలో అధిక ఉత్పత్తులు చూస్తున్నా మన్నారు. మామిడి. అరటి.డ్రాగన్ క్లస్టర్లు ఏర్పాటవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రాగన్ ఫ్రూట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్రం కుడా క్లస్టర్ విధానం తీసుకుని వస్తుంది. ఉద్యాన, అగ్రికల్చరల్ విధానంలో మరిన్ని మార్పులు తీసుకుని రావాల న్నారు. పాల డైరీలు వ్యవసాయ భూమిలేని వారికి ఆదాయం పెంచుకోవడానికి బాగా ఉపయోగపడు తుందన్నారు. నరేగా ద్వారా నిధులు కేటాయించి ఫామ్ నిర్మించుకోవడానికి అవకాశం ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అదనపు ఆదాయం రావడానికి ఇలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు. 2014-19 మధ్య రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి., ఉచితంగా పోషకాలు అందించామన్నారు. ఇటువంటి సేవలన్నింటిని గత ప్రభుత్వం మరుగన పడేసిందన్నారు. కొండ ప్రాంతాల్లో చెక్ డ్యాములు నిర్మించాం, ఇలాంటి జాగ్రత్తలు లేకపోవడం వల్కేల కేరళలో విపత్తు సంభవించిందన్నారు. స్టెంచస్, చెక్ డ్యాములు ఏర్పాటు చేస్తే పై నుండి వచ్చే నీటిని కంట్రోల్ చేయెచ్చు అన్నారు. హెలికాప్టర్ల ద్వారా విత్తనాలు చల్లి మొక్కలు పెంచాం, వనభోజనాలు కుడా ప్రోత్సహించాలన్నారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో మంచి అధికారులు ఉన్నారు. అడవుల పెంపకంపై దృష్టి పెట్టాలి. వన మహోత్సావాలు నిర్వహించి, మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించామన్నారు. మళ్ళీ అటువంటి కార్యక్రమాలు రావాల్సి ఉందన్నారు. వ్యవసాయంల డ్రోన్ ఎంత మేర ఉపయోగించారో చూడాలన్నారు. చేపలకు ప్రపంచంలో ఎక్కువ డిమాండ్ ఉంది. ప్రతి ఒక్కరు చేసలను ఆహారంగా తీసుకుంటున్నారు. మరింతగా దీన్ని ప్రమోట్ చేయాలన్నారు. కింది స్థాయిలో చెరువులు అప్పగించి చేపల ఉత్పత్తిని పెంచడంతో పాటు ఆదాయాన్ని పెంపొందించడానికి అవకాశం ఉందన్నారు. ప్రజలు ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలి. ఇన్‌పుట్ బీమా,. మార్కెటింగ్ లింకింగ్ కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ , సివిల్, సప్లైయిస్ మార్కెటింగ్ శాఖ సమన్వయంతో పనిచేస్తే ధరల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. 20లక్షల హెకార్టుల్లో ప్రకృతి వ్యవసాయాన్ని పెంచాలనుకున్నట్లు తెలిపారు. ఈ .పంట డిజిటల్ యాప్‌లో వాస్తవ సాగుదారుల పేర్లనే నమోదు చేయాలని స్పష్టం చేశారు.



వ్యవసాయ,అనుబంధరంగాలపై సమీక్షిస్తున్న చంద్రబాబునాయుడు

# ఉన్నత ఆశయాలతో జీవించిన వ్యక్తి ఎంవి.రమణ

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



రమణ అంతిమ యాత్రలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జగదీష్, రామచంద్రయ్య, జాఫర్ తదితరులు

**అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో** మనిషి జీవించి ఉండగా ప్రజల కోసం పని చేయడమే కాకుండా ఉన్నతమైన ఆశయాలతో తాను మరణించిన తర్వాత పరోక్షంగా సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచనతో చివరి కోరికగా తాను మరణించినా తర్వాత తన పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించాలని ఆయన ఆశయం చాలా గొప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి దివంగత ఎంవి.రమణ పార్థివ దేహాన్ని అనంతపురంలో సిపిఐ పార్టీ కార్యాలయం నుంచి సిపిఐ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చేరుకొని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాదడుతూ.. విద్యార్థి దశ నుంచి మరణించేంత వరకు పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి ప్రజల కోసం సేవ చేసిన వ్యక్తి అన్నారు. ఆయన అశయ, సిద్ధాంతాలను ముందుకు తీసుకొని పోయే విధంగా పని చేయాలని కార్యకర్తలకు రామకృష్ణ పిలుపునిచ్చారు. తండ్రి కోరికను గౌరవించి ఎం.వి.రమణ పార్థివ దేహాన్ని మెడికల్ క శాశాలకు అందజేసిన ఆయన కుమారుడు వేణుగోపాల్, కోడలు సునీతల మనోధైర్యాన్ని అభినందిస్తున్నామన్నారు. మెడికల్ క శాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ కేఎస్ఎష్ వెంకటేశ్వరరావు మెడికల్ కళాశాల విద్యార్థులకు ఉపయోగపడేలా ఎం.వి.రమణ పార్థివ దేహాన్ని అందించిన రమణ కుటుంబ సభ్యులకు, సిపిఐ నాయకులకు డాక్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ.. కామ్రేడ్ రమణ విద్యార్థి దశ నుండే కమ్యునిస్టు పార్టీ ఆశయాలను అనుసరిస్తూ సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేశామన్నారు. రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ.. భారత కమ్యునిస్టు పార్టీ ఆశయాలను రమణ బతికి నంత వరకు పాటించడమే కాకుండా విలువలతో కూడిన వాటిని కార్యకర్తలకు బోధించు వారని రమణ గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ సేవలందించారని రామచంద్రయ్య కొనియాడారు.

# ఎంఆర్‌పిఎస్ నాయకత్వానికి శుభాకాంక్షలు

### పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి



సుజనాచౌదరికి స్వీటు తినిపిస్తున్న పేరెల్లి ఎలీషా మాదిగ

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకత్వానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఎంఆర్‌పిఎస్ నేత పేరెల్లి ఎలీషా మాదిగ మర్యాద పూర్వకంగా విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసి రిజర్వేషన్ల వర్గీకరణకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు స్వీటు తినిపించారు. ఈ సందర్భంగా ఈనెల 13న ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు రాబోతున్న ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందాకృష్ణ మాదిగకు స్వాగతర్యాలీ నిర్వహించబోయే ర్యాలీలో పెద్దఎత్తున ఎంఆర్‌పిఎస్ అనుబంధ నాయకులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో దర్శనపు శ్రీనివాస్, మంద వెంకటేశ్వరరావు మాదిగ, కోటా దినియేలు మాదిగ, ఇసుకపల్లి చంటి, చేవులూరి టోని, రవి, కటికల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద శ్రావణ మాసం ప్రత్యేక రైళ్ల తాజా వేళలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 8 ప్రభాతవార్త** ప్రస్తుత శ్రావణ మాసంలో కర్నూలు జిల్లాలో జరుగుతున్న ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాసం ఉత్సవాలకై రైల్వే శాఖ నడుపుతున్నప్రత్యేక రైలు సర్వీసుల వేళల్లో మార్పులు చేర్పులు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దక్షిణ మధ్య రాష్ట్రాల్లోని వివిధప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-రాయచూరు-గుంతకల్లుల మధ్య సెప్టెంబర్ 3 వరకు నెలరోజులపాటు పాటు నడుపుతున్నట్లు ప్రత్యేక రైలు సర్వీసుల విషయం పాఠకులకు విధితమే, అయితే ప్రయాణికుల సౌకర్యార్థం నడుపుతున్న ఈ రైలు సర్వీసుల వేళలను సవరించినట్లు వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07729 ప్రత్యేక పాసింజర్ గుంతకల్లు నుంచి ఉదయం 6:45 గంటలకు బయల్దేరి, నంచెర్ల 07:00/02, నెమకల్లు 07:07/09, మొలగవల్లి 07:16/18, ఆస్పరి 07:28/30, నగరూరు 07:40/30, ఆధోని 07:52/54, ఇసివి 08:00/08:2, కుప్పగల్లు 08:10/12, కోసిగి 08:24/26, ఈరణగల్లు 8:34/36, మంత్రాలయం 08:45/47, హనుమపుర 08:53/54, మట్మారి 08:59, 09:00, మర్రిచెట్టాల్ 09:09/12 రాయచూరుకు 9:40 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాయచూరు నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07730 ప్రత్యేక పాసింజర్ రైలు అదే రోజు ఉదయం 10:50 గంటలకు రాయచూరు నుంచి బయల్దేరి, మర్రిచెట్టాల్ 10:59/11:01, మట్మారి 11:07/09, హనుమపుర 11:14/15, మంత్రాలయం 11:21/23, ఈరణగల్లు 11:32/34, కోసిగి 11:40/42, కుప్పగల్లు 11:54/12:05, ఇసివి 12:03/15, ఆధోని మధ్యాహ్నం 12:24/25, నగరూరు 12:36/38, ఆస్పరి 12:48/50, మొలగవల్లి 13:00/02, నెమకల్లు 13:08/10, నంచెర్ల 13:25/14:20, గుంతకల్లుకు మధ్యాహ్నం 2:45 గంటలకు చేరుకుంటుందని తెలిపారు.

# ధర్మపథంలో అలరించిన ఆంధ్రనాట్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గురువారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

- దుర్గమ్మ సేవలో పివి సింధు దుర్గమ్మను గురువారం ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం ప్రసాదములు అందచేశారు.

- ధర్మపథంలో అలరించిన ఆంధ్రనాట్యనృత్యం : ఆలయంలో ధర్మపథం వేదికపై గురువారం నటరాజ రామకృష్ణ ఆర్ట్స్ కు చెందిన బృందం ఆంధ్రనాట్య ప్రదర్శనతో భక్తులను అలరించారు. ఈ సందర్భంగా వారికి ఈఓ కెఎస్ రామారావు దుర్గమ్మ జ్ఞాపికను అందించారు.

- నిత్యాన్నదానానికి విరాళం: దుర్గమ్మ ఆల యం లో జరిగే నిత్యాన్న దాన పథ కానికి గురువారం విజయ వాడకు చెంది న వి వంశీకృష్ణ రు.1లక్షను విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు ఎందిన టి సత్యవతి వారి కుటుంబ సభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని గురువారం ఆలయాధికారులకు అందించారు. ఏలూరు జిల్లాకు చెందిన ఎం గంగాధరరావు వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1లక్ష విరాళాన్ని నిత్యాన్నదానపథకానికి అందించారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాన్ని అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- దుర్గమ్మకు వె ండిపళ్ళెం కానుక: దుర్గమ్మకు విజయవాడకు చెందిన డి సుదర్శన్ ఆయన కుటుంబసభ్యులతో కలిసి 995 గ్రాముల బరువైన వెండిపళ్ళేన్ని కానుకగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



ధర్మపథం వేదికపై ఆంధ్రనాట్య నృత్యం అభినయంతో అలరిస్తున్న కళాకారులు



బ్యాడ్‌మింటన్ క్రీడాకారిణి పివి సింధు కు శ్రీ అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో

# పుణ్యక్షేత్రంలో మురుగు కాలువలు పరిశుభ్రం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధి శ్రీకాళహస్తి మున్సిపాలిటి ఉంది. ఈ దివ్యక్షేత్రానికి సంబంధించి సుమారు 60 సంవత్సరాల కాలం నాటి మురుగునీటి కాలువలు నేటి అవసరాలను తీర్చలేకున్నాయి. అభివృద్ధి పట్ల అవగాహన ఉన్న శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాలని అందుకు సంబంధించిన ప్రణాళికలను ఆయన శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబుకుఅ ందించారు. అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అధికారిగా కమిషనర్ రమేష్‌బాబుకు పేరుంది. గతంలో ఇక్కడ పని చేసినపుడు ఆయన హయాంలోనే టిడ్కో ఇళ్ళు రూపుదిద్దుకున్నాయి. మున్సిపల్ కార్యాలయానికి చక్కటి అందాలు వచ్చాయి. అమృత పథకంలో నిధులు మంజూరు అయ్యాయి. ఎంఎల్ఏ సూచనలతో కమిషనర్ ముందడుగు వేసారు. మొదటి ప్రాధాన్యత పారిశుధ్యానికి ఇచ్చారు. సుమారు ఐదారేళ్ళుగా శుభ్రం కాని మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన 'సిల్టు తొలగింపుకు' శ్రీకారం చుట్టారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కాలువల్లో పేరుకుపోయిన సిల్టును తొలగించే కార్యక్రమాలకు మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే మున్సిపల్ అధికారులు కాలువల మీద ఆక్రమణలను తొలగించటం తరువాత ఇంటి యజమానులు, వ్యాపారస్తులు ఇంకా గట్టిగా శ్లాబులు వేసుకోవటం జరుగుతుంది. దాంతో ఈ సారి మున్సిపల్ అధికారులు సిల్టుతొలగింపు సందర్భంగా శ్లాబులు వేసుకునేవారికి స్పష్టం చేస్తున్నారు. మీరు కాలువలను మూసివేస్తూ ఉంటే 'ప్రతి ఆరు నెలలకొక మారు మేము సిల్టు తొలగింపు సందర్భంగా ఎంత గట్టి కట్టడమైనా కొట్టేస్తామని హెచ్చరిస్తున్నారు. దాంతో కాలువల మీద నిర్మాణాలు చేపట్టిన వారు స్వచ్ఛందంగా 'మ్యాన్ హోల్స్‌ను' నిర్మించుకుంటున్నారు. గత ఐదేళ్ళుగా మురుగునీటి కాలువల గురించి కానీ పట్టణంలో అధ్వాన్నంగా మారుతున్న రోడ్ల గురించి కానీ పట్టించుకోలేదు. దాంతో కాలువల నిండా సిల్టుపెరిగి పోయింది. ప్రధాన కాలువ ఓటేరు కాలువ లో సిల్టు తొలగింపుకు ప్రత్యేక నిధులు రూ.59.75లక్షలు ఎంఎల్ఏ సాధించారు. ఈ పనులతో పాటు పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో కాలువల మీద ఆక్రమణ దారులకు హెచ్చరించారు. దాంతో కాలువల మీద ఉన్న వారు స్వచ్ఛందంగా మాన్‌హోల్స్‌ను ఏర్పాటు చేస్తూ కాలువల్లో చెత్తా చెదారాల తొలగింపుకు అవకాశం కల్పిస్తున్నారు. జయరామారావువీధి, పెద్ద మసీదు వీధిల్లో యుద్ద ప్రాతిపదికపై పనులు చేయిస్తున్నారు. పాతిక మంది కార్మికులతో శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు ప్రత్యేక పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. ఎప్పటికప్పుడు కమిషనర్ రమేష్‌బాబు పనులను పర్యవేక్షిస్తున్నారు. నాలుగుమాడావీధుల్లో కాలువల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఈ వర్షాకాలం కాలువల్లోనీరు రోడ్ల మీదకు వచ్చే ప్రమాదానికి చెక్ పెట్టారని చెబుతున్నారు.



శ్రీకాళహస్తిలో కాలువల్లో సిల్టుతొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు దృశ్యం

# దక్షిణ భారతదేశానికి గోల్డ్ హబ్‌గా మంగళగిరి

### - కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన లోకేష్



**మంగళగిరి,ఆగస్టు 08,ప్రభాతవార్త :** పద్మశాలీయ బహూత్తమ సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అన్నివర్గాలకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని రాష్ట్ర విద్య,ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నాంచారమ్మ చెరువు ప్రాంగణంలో పద్మశాలి బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపానిన మంత్రి లోకేష్ గురువారం ఉదయం ప్రారంభించారు. లోకేష్ బ్రాహ్మణీ దంపతులకు బహుత్తమ సంఘం పెద్దలు ఘన స్వాగతం పలికారు,. అనంతరం శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయాన్ని దర్శించుకొని లోకేష్, బ్రాహ్మణీ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ పద్మశాలీయ బహుత్తమ సంఘం చేపటే కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చేనేత కార్మికుల ఆదాయం పెంచడానికి పైలట్ ప్రాజెక్టుగా వీవర్స్ శాల ఏర్పాటుచేసి టాటా తనేరా కంపెనీతో మార్కెట్ లింకేజ్ చేశామన్నారు. త్వరలోనే జిఎస్టీ సమస్య కూడా పరిష్కారం అవుతుందని లోకేష్ అన్నారు.

దక్షిణ భారతదేశానికి గోల్డ్ హబ్‌గా మంగళగిరిని తీర్చిదిద్దడానికి సుమారుగా 25ఎకరాల్లో ప్రత్యేక గోల్డ్ హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించామని లోకేష్ తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, పంచమర్తి అనురాధ, నియోజవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, పద్మశాలీయ బహుత్తమం సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట మోసం చేసిన మహిళకు రెండున్నరేళ్లు జైలు

### - 5వ అడిషనల్ జ్యుడిషియల్ జడ్జి తీర్పు

**చిత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఉద్యోగాల పేరిట అమాయకపు యువతీ యువకులను మోసం చేస్తున్న మహిళకు గురువారం చిత్తూరు 5వ అడిషనల్ జ్యుడిషియల్ జడ్జి కీర్తన రెండున్నర ఏళ్ళ జైలు శిక్షను విధిస్తూ తీర్పు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని శ్రీకాకుళం జిల్లా సీతంపేటకు చెందిన బి.నిర్మల(38)పై ఆమెకు డబ్బులు ఇచ్చిన మోసపోయిన నిరుద్యోగ యువతి యువకులు 2020 సంవత్సరంలో చిత్తూరు క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి చిత్తూరు క్రైమ్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్ కేసు నమోదు చేసి అడిషనల్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి క్రైమ్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, అప్పటి క్రైమ్ ఎస్ఐ ఉమామహేశ్వరరావు, సిబ్బంది కలిసి నిందితురాలు నిర్మల కోసం గాలింపు చర్యలు చేపట్టి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు విచారణను ప్రారంభించిన 5వ అడి షనల్ జ్యూడిషియల్ కోర్టు జడ్జి జె.కీర్తన కేసు పూర్వపరాలు పరిశీలించి నిర్మలకు రెండున్నర ఏడాది జైలు శిక్ష, 5 వేలు జరిమానా విధించారు.

9-8pg5.qxd:9-8pg5.qxd 1/1/02 6:23 AM Page 1



# ఉభయ సభల్లో ఫొగట్ అనర్హతపై రగడ

## ఛైర్మన్‌ను అవమానించారని జగదీప్ ధన్‌ఖడ్ వాకౌట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభలో ఒలింపిక్స్ క్రీడాకారిణి వినేష్ ఫొగట్‌పై చర్చకు అనుమతించకపోవడంతో ఇండియా కూటమి సభ్యులు లేవనెత్తిన నిరసనలకు నొచ్చుకున్న రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కొద్దిసేపు సభనుంచి నిష్క్రమించారు. ఒలింపిక్స్ క్రీడల్లో 100 గ్రాముల బరువు ఎక్కువ ఉన్నదని వినేష్ ఫొగట్‌పై నిర్వాహకులు అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని నరేంద్రమోడీ నుంచి అఖిలపక్ష నాయకులు,ప్రజాప్రతినిధులు అందరూ కూడా తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఫైనల్‌లో పసిడిపతకం సాధించే ఫొగట్‌పై అనర్హత వేటు వేయడం కుట్రపూరితమేనని విమర్శించారు.

రానురాను రాజకీయ రంగు పులుముకున్న ఫొగట్ వ్యవహారం గురువారం కూడా ఉభయ సభలను కుదిపేసింది. సభాధ్యక్షుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన అసహనం తెలిపారు. అంతకుముందు సభలో ఇండియా కూటమి సభ్యులు పసిడిపతకం సాధించే ఆస్కారం ఉన్న వినేష్ ఫొగట్‌పై జరి గిన బహిష్కరణ వేటుపై చర్చించాలంటూ ఇండియా కూటమి సభ్యులు పట్టుబట్టారు. ఫొగట్‌పై వేసిన అనర్హతవేటు అన్యాయమని ఈ అంశంపై చర్చించాలని పట్టుబట్టారు. అయితే ఉపరాష్ట్రపతి అందుకు అంగీకరించకపోవడంతో నిరసనలు, నినాదాలతో ఇండియాకూటమి సభ్యులు హోరెత్తించి సభనుంచి వాకౌట్‌చేసారు. సభలో కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్‌ఖర్గే, టిఎంసి నేత డెరెక్ ఒబ్రెయిన్‌లు లేచి మాట్లాడబో తుండగా వారిని సైతం వారించారు. ఫొగట్‌కు జరిగిన అన్యాయంపై చర్చించాలంటూ ఇండియా కూటమి సభ్యులు పట్టుబట్టారు. పసిడిపతకం గెలిచే అవకాశాలు ఎన్నో ఉన్నాయని, అది గెలిస్తే కుస్తీపోటీల్లో మొట్టమొదటి పసిడి పతక విజేతగా ఆమె నిలిచేదని అన్నారు. డెరెక్ ఒబ్రెయిన్‌ను కూడా అలాగే అడ్డుకున్నారు. మీరు సభాధ్యక్ష స్థానంపై నినాదాలుచేస్తున్నారని, మీ వ్యవహార శైలి అత్యంత అధ్వాన్నంగా ఉందని మీచర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఇలాగే కొనసాగితే నేను మీకు తలుపులు చూపించాల్సి ఉందేనని ధన్‌ఖడ్ అన్నారు. దీనితో నిరసనలు పెద్దవిగా మారి విపక్ష ఎంపిలు వాకౌట్‌చేసారు. జాతిమొత్తం ఎంతో బాధపడుతోందని, కానీ విపక్ష ఎంపిలు సభాసాంప్రదాయాలు పాటించడం లేదని తీవ్రవ్యాఖ్యలుచేసారు. ముందురోజు కూడా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ నుంచి వాకౌట్‌చేసారు.

క్రీడామంత్రి మన్సుక్ మాండవీయ ఇచ్చిన నివేదికపై వారు తీవ్రంగా మండిపడ్డారు. ఇదిలా ఉండగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ కూడా ఫొగట్‌పై అనర్హత వేటు వేయడాన్ని తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. 50 కిలోల బరువుకు సంబంధించి ఫొగట్ 100 గ్రాములు ఎక్కువ బరువు ఉండటంతో అనర్హత వేటు వేసారు. తీవ్ర వ్యాకులత చెందిన వినేష్ ఫొగట్ నాపై ఒలింపిక్స్ గెలిచిందని, కుస్తీ గెలిచిందని తాను ఓడిపోయానని వ్యాఖ్యలుచేస్తూ ఇక తాను రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఆమె రిటైర్మెంట్‌పై పలువురు క్రీడాకారులు, పలువురు నాయకులు పునరాలోచన చేయాలని, అధైర్యపడవద్దంటూ ఆమెకు సందేశాలు పంపించారు.



# బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ కన్నుమూత

### జ్యోతిబసు తర్వాత 11 యేళ్లు పాలించిన ముఖ్యమంత్రి

### వామపక్ష ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న నేత

**కొల్‌కత్తా,ఆగస్టు 8:** బెంగాల్ మాజీ మంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య(80)కన్ను మూశారు. కొంతకాలంగా శ్వాసకోశ సంబంధితన సమస్యలలో బాధపడుతున్నారు. గతేడాది న్యూమోనియా సోకడంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి.అయితే గురువారం తీవ్ర అస్వస్థకులోనై బుద్ధదేవ్ మృతి చెందారు. భట్టాచార్యకు భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు. మార్చి1, 1944న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన బుద్ధవేవ్.. కోల్‌కత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో ఉన్నత చదువులు చదివారు. బెంగాల్ సాహిత్యం చదివిన ఆయన ఉపాధ్యాయుడిగా కెరీర్ మొదలు పెట్టారు.ఇక ప్రజాసేవే లక్ష్యంగా 1966లో రాజకీయాల్లోకి వచ్చి.. పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 1968లో జరిగిన వియత్నాం ఉద్యమానికి మద్దతు ఇచ్చారు.1977లో కాశీపర్-బెల్గాచియా నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటిసారే గెలవడమే కాదు.. సమాచార శాఖ మంత్రిగా పదవి కూడా చేపట్టిరు. 1982 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోసిపూర్ నియోజకవర్గం నుంచి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 1984లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1987లో జాదవ్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సారికూడా మొదటిసారిమాదిరగానే సమాచారశాఖ మంత్రిగా పనిచేశారు.1991లో సమాచార శాఖతోపాటు సాంస్కృతిక వ్యవహారాలు,పట్టణాభివృద్ధి,మునిసిపల్ వ్యవహారాల శాఖలకు మంత్రిగా తన కర్తవ్యాలను నిర్వర్తించారు. అలా పార్టీకి విధేయుడిగా ఉండడంతోపాటు ఈయనపైన అవినీతి ఆరోపణలు కూడా ఉన్నాయని అప్పట్లో పెద్ద చర్చజరగడం ..కొన్ని నెలల వ్యవధిలోనే తిరిగి జ్యోతి బసు మంత్రివర్గంలో చేరారు.1996 ఎన్నికల్లో గెలిచిన తర్వాత జ్యోతిబసుకు అనారోగ్యంతో బాధపడు తుండదటంతో నాడు సీనియర్‌గా ఉన్న భట్టాచార్య డిప్యూటి సిఎం, హోం శాఖ కూడా బాధ్యతలు కూడా అప్పగించారు.2000లో బసు రాజకీయాలకు దూరమైన తర్వాత బుద్ధదేవ్ దశతిరిగింది.ఆ తర్వాత జరిగి 2006 అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం గెలుపులో ప్రధానపాత్ర పోషించారు. దీంతో రెండోసారి సీఎంగా ఎన్నికయ్యారు.


అలా జ్యోతిబసు తర్వాత ముఖ్యమంత్రిగా మంచి పేరు సంపాదించుకున్న భట్టాచార్జి..నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు,సంస్కరణలతో పార్టీ ఓటమిని చవిచూసింది.రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన్పటికీ సాధారణ జీవితాన్ని గడుపుతూ వచ్చారు. బాలీగంజ్‌లోని చిన్న ఇంట్లో నివసించడం, సిఎంగా కూడా ఇక్కడ్నుంచే విధులు నిర్వర్తించడం ఈయన స్పెషాలిటీ. ఆఖరికి అదే ఇంటిలోనే తుదిశ్వాస విడిచారు. రెండు దఫాలుగా సిఎంగా పని చేసిన భట్టాచార్య రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జ్యోతిబసు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లో ఈయన పేరు ఎక్కువగా వినిపించేది. 34 ఏళ్ల పాటు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు పాలన సాగగా.. ఇందులో బుద్ధదేవ్ పాత్ర కీలకం.. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం సాధించినప్పుడు 2011 ఎన్నికలలో భట్టాచార్య సిపిఎంకు అన్నీ తానై ముందుకు నడిపించారు. ఈయన హయంలో జరిగిన సింగూర్ టాటా నానో వివాదం, నందిగ్రామ్ హింస ఎప్పటికీ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరని చెబుతుంటారు. ఈ వివాదాల కారణంగానే పార్టీ నుంచి బయటికి పంపడం, కాంగ్రెస్‌లో చేరడం చకచకా జరిగిపోయాయి. ఇదిలా ఉంటే జనవరి 2022లో కేంద్ర మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ప్రకటించగా.. అవార్డును తిరస్కరించారు.



## బంగ్లాలో అనిశ్చితికి పాకిస్థాన్ ఆజ్యం పోస్తోంది - హాసీనా తనయుడు

**ఢాకా, ఆగస్టు 8:** బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ అనంతరం షేక్ హాసీనా తిరిగి స్వదేశానికి వస్తారని ఆమె తనయుడు సాజీబ్ వాజెద్ జాయ్ పేర్కొన్నారు. బంగ్లాకు తిరిగి వచ్చిన తర్వాత క్రియాశీల రాజకీయాల్లో ఉంటారా? లేదా? అన్న విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. తల్లి షేక్ హాసీనా దేశం విడిచివెళ్లిపోయిన అనంతరం నెలకొన్న పరిణామాలపై దేశంలో కొనసాగుతున్న అనిశ్చితికి పాకిస్తాన్ ఐఎస్ఐ ఆజ్యంపోస్తోందని ఆరోపించారు. తన తల్లికి రక్షణ కల్పించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హాసీనా తనయుడు సాజిద్ వాజెద్ పేర్కొన్నారు. అవామీలీగ్ పార్టీ భారత్‌కు అన్ని వేళలా స్నేహపూర్వకంగా కొనసాగుతోందని, బంగ్లాదేశ్‌లో ఆపార్టీ నేతలు సురక్షితంగా ఉండేందుకు, అక్కడ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అంతర్జాతీయ సమాజంపై భారత్ ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# రేపు వయనాడ్‌కు ప్రధాని మోడీ



### వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే జరుపనున్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ప్రకృతి సృష్టించిన భీభత్సంతో కేరళ వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 10న ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పురావాస కేంద్రాలను ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శిస్తారు. వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో పాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపిలు విజ్ఞప్తి చేసారు. అలాంటి వేళ ప్రధాని మోడీ వయనాడ్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన అనంతరం జాతీయ విపత్తుగా ప్రధాని మోడీ ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది. వయనాడ్‌లో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే వందలాది మంది గల్లంతయ్యారు. వారికోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్నారు. లోక్‌సభలో జీరో అవర్‌లో వయనాడు అంశంపై వాడి వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ వయనాడ్ ప్రజలకు నష్ట పరిహారం ప్రకటించాలని మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఈ విపత్తు సంభవించిన ప్రాంతాల్లో తాను పర్యటించారన్నారు. ఈ విపత్తులో మొత్తం కుటుంబం కుటుంబమే తుడుచుపెట్టుకుని పోయిందన్నారు. ఇక కొన్ని చోట్ల కుటుంబంలో ఒక్కరు మాత్రమే మిగిలారని చెప్పారు. అదీ కూడా ఇంట్లో పెద్ద వారు లేకుంటే చిన్నారుల్లో ఒక్కరే మిగిలి ఉన్నారని ఇటువంటి ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ ఇటీవల వయనాడ్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల కీలక ప్రకటన చేశారు. భారీ వర్షాలు, వరదలపై కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించామని చెప్పారు. కానీ కేరళ ప్రభుత్వం తమ హెచ్చరికలను బేఖాతరు చేసిందన్నారు. దీనిపై కేరళ సిఎం పినరయి రవి స్పందించారు. మోడీ ప్రభుత్వం ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. ఆ క్రమంలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేరళ సిఎం ఖండించారు.

# ట్రంప్ ఓడిపోతే.. అశాంతి!

### అధికార మార్పిడి శాంతియుతంగా జరగదంటూ బైడెన్ ఆందోళన



**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విషయంలో అధ్యక్షుడు జో బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోతే కమలాహారిస్‌కు శాంతియుతంగా అధికారాన్ని దక్కనిస్తారన్న విశ్వాసం తనకు లేదని వ్యాఖ్యానించారు. ఒక అంతర్జాతీయ మీడియా ఇంటర్వ్యూలో ఈ సందేహం వ్యక్తం చేశారు. 2025 జనవరిలో అధికార మార్పిడి శాంతియుతంగా ఉంటుందా? అని అడిగిన ప్రశ్నకు బైడెన్ సమాధానమిస్తూ ట్రంప్ ఓడిపోతే, నాకు ఆ విశ్వాసం లేదు అని అన్నారు. 2021లో జనవరి 6న ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్ హిల్‌పై దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. జో బైడెన్ గెలుపును ధృవీకరించేందుకు కాంగ్రెస్ ఉభయ సభలు సమావేశమవగా వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు యత్నించారు. బారికేడ్లు దాటుకుని, గోడలు ఎక్కుతూ భవనం లోపలికి దూసుకొచ్చాక వారిని అడ్డుకునేందుకు పోలీసులు కాల్పులు జరపగా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు కొన్ని గంటల ముందు నాటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ ప్రసంగం చేశారు. బైడెన్ తన ఓట్లు దొంగిలించి ఎన్నికల్లో గెలిచారని ఆరోపించారు. ఆ తర్వాతే తీవ్ర ఘర్షణలు జరగడం గమనార్హం. గత పరిణామాల నేపథ్యంలోనే బైడెన్ నుంచి స్పందన వచ్చింది. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వ రేసులో ఉన్న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ మిచిగాన్‌లోని రోమోలస్‌లో నిర్వహించిన ర్యాలీలో పాలస్తీనా మద్దతుదారులు నిరసన గళం వినిపించారు. కమలా మేం ఊచకోతకు ఓటేయం అని నిరసించారు. ప్రజాస్వామ్యంపై నాకు నమ్మకం ఉంది. అందుకే నేనిలా మీ ముందు ఉన్నాను. ప్రతి ఒక్కరి గొంతునూ వినిపించాల్సిందే.

అయితే ప్రస్తుతం నేను మాట్లాడుతున్నాను అంటూ వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. అదే పనిగా నినాదాలు చేయడంతో ఆమె ఒకింత అసహనానికి గురయ్యారు. ట్రంప్ గెలుపును కోరుకుంటే అదే చెప్పండి. లేదా నేను మాట్లాడతాను అని స్పష్టం చేశారు. అధ్యక్ష రేసు నుంచి బైడెన్ వైదొలగడంతో హారిస్ బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. ఆమె అభ్యర్థిత్వాన్ని డెమొక్రాట్లు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమెకు పార్టీ నుంచి అనుహ్య మద్దతు దక్కుతోంది. బరాక్ ఒబామా కూడా తన సహకారం ఉంటుందని తెలిపారు.

## 73 లక్షల సిమ్‌కార్డులు రద్దుచేసాం

### పార్లమెంటులో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** మొబైల్ సిమ్ కార్డుల రీ వెరిఫికేషన్‌లో 73 లక్షల సిమ్‌కార్డులను రద్దు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. అన్ని మొబైల్ రీకనెక్షన్లను వెరిఫై చేయాలని టెల్కోలకు డాట్ ఆదేశాలు జారీచేయడంతో ఈ వెరిఫికేషన్‌లో టెలికాం కంపెనీలు మొత్తం 73 లక్షల సిమ్ కార్డులు రద్దుచేసినట్లు కేంద్రం పార్లమెంటుకు వివరించింది. నకిలీ ఐడిలతోను, తప్పుడు వెరిఫికేషన్ పత్రాలతో సిమ్‌కార్డులు పొందేవారిని గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించినట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకూ 81 లక్షల అనుమానిత మొబైల్‌కనెక్షన్లను డాట్ గుర్తించిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వివరాలను ధృవీకరణలో విఫలమైన కంపెనీలు ఆ కనెక్షన్లను రద్దు చేసాయని, నకిలీ ఐడిలు లేదా అడ్రస్‌లతో తప్పుడు కనెక్షన్లుపొందినవారినిగుర్తించేందుకు డాట్ ఒక వ్యవస్థని రూపొందించి నట్లు కేంద్రం ప్రకటించింది. నకిలీ రుజువులతో సిమ్ కార్డులుయాక్టివేట్‌చేయడానికి సంబంధించిన ప్రశ్నకు కూడా మంత్రి వివరణ ఇస్తూ పాన్ ఇండియా ప్రాతిపదికన అన్ని ఆపరేటర్లలో ఒక వ్యక్తి కలిగి ఉండే మొబైల్ కనెక్షన్‌ల నిర్ణీత పరిమితిని మించి దాదాపు 16 లక్షలమంది చందాదారులు ఉన్నారని, సుమారు 1.92 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఈవిధంగా ఉన్నట్లు తేల్చారు.

# రూ.25 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇడి అధికారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ముంబయి కేంద్రంగా ఉన్న ఆభరణాల వ్యాపారినుంచి 20 లక్షలు లంచం తీసుకుంటుండగా ఇడి అసిస్టెంట్ డైరెక్టర్‌ను సిబిఐ అధికారులు అరెస్టుచేసారు. ఈడీ జ్యూయెలర్ ఆవరణల్లో ఈనెల 3,4 తేదీల్లో విస్తృత స్థాయి తనిఖీలుచేసింది. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్‌సింగ్ యాదవ్ జ్యూయలర్ కుమారుడిని అరెస్టుచేస్తామని బెదిరించి 25 లక్షలు డిమాండ్‌చేసారు. సంప్రదింపుల్లో ఈ మొత్తం 20 లక్షలకు తగ్గించినట్లు సిబిఐ వెల్లడించింది. కేంద్ర ప్రత్యక్ష పన్నులబోర్డు సిబిడిటి అధికారిగాకూడా పనిచేస్తున్న యాదవ్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఇదిలాఉంటే మరో సంఘటనలో సిబిఐ ముంబయి కస్టమ్స్ సూపరిటెండెంట్‌ను కూడా అరెస్టుచేసింది. అంతర్జాతీయ కొరియర్ టెర్మినల్ సహార్ ఎయిర్‌పోర్టు అంధేరిలో పనిచేస్తున్న ఆయన్ను 80వేలు లంచం డిమాండ్ చేసినందుకుగాను ఆయన్ను అరెస్టుచేసింది. ఒక విదేశీ దిగుమతి కన్సైన్‌మెంట్‌కు సంబంధించి ఆయన లంచం డిమాండ్‌చేయడంతో అరెస్టు అయినట్లు తేలింది. ఈ అధికారిపై గతనెలలోనే కేసు నమోదు చేసామని, ఫిర్యాది చైనానుంచి యంత్రాల విడిభాగాలను దిగుమతిచేసున్నాడని, వాటిని ముంబయి అంతర్జాతీయ కొరియర్ టెర్మినల్‌కు గతనెల 6వ తేదీ వచ్చాయని చెప్పారు. కస్టమ్స్ అధికారి దిగుమతి సుంకం సుమారు 2.80 లక్షలుచెల్లించాలని, అయితే సుంకం లేకుండా క్లియర్‌చేయాలంటే 1.40 లక్షలు చెల్లించాలని డిమాండ్‌చేసాడు. ఈ మొత్తం కూడా సుంకంలో 50శాంగా ఉంది. సంప్రదింపుల్లో లక్ష రూపాయలవరకూ వచ్చి తర్వాత 80 వేలకు సెటిల్‌చేసుకున్నట్లు తేలింది. అయినా కూడా ఫిర్యాదిదారుడులంచం ఇవ్వడం ఇష్టంలేక సిబిఐని సంప్రదించాడు. తన కార్యాలయంలోనే లంచం ఇస్తుండగా ఆతడిని అరెస్టుచేసారు.

# సునీతా విలియమ్స్ 2025 ఫిబ్రవరి వరకు అంతరిక్షంలోనే!



**న్యూయార్క్, ఆగస్టు 8 :** వ్యోమనౌకలో సాంకేతిక లోపం కారణంగా అంతరిక్షంలో చిక్కుకున్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్ మోర్ మరికొన్ని నెలలపాటు అక్కడే ఉండాల్సి వస్తుందట. ఈ మేరకు నాసా తాజా అప్‌డేట్ ఇచ్చింది. మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సాంకేతిక కారణాలతో రోజుల తరబడి అక్కడే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఆమె రాక ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. మరో ఎనిమిది నెలల పాటు అంటే ఏడాది ఫిబ్రవరి వరకు ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాసా తాజాగా విడుదల చేసింది. 8 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ జూన్6నబోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుప్రయాణం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. ఇంకా సరిదిద్దకపోవడంతో గత రెండు నెలలుగా వీరద్దరూ ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయారు. ఈ క్రమంలోనే వ్యోమగాముల రాకపై నాసా ఓ అప్‌డేట్ ఇచ్చింది.'బోయింగ్ స్టార్‌లైన్ తిరిగి భూమ్మీద ల్యాండ్ అయ్యేందుకు సురక్షితంగా లేకపోతే వ్యోమగాలను తీసుకొచ్చేందుకు ఎంచుకున్న ఆప్షన్లలో ఒకటి 2025 ఫిబ్రవరిలోఉంది. అది కూడా స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకత్లో అని నాసా పేర్కొంది. దీన్ని బట్టి చూస్తుంటే సునీత, విల్‌మోర్ మరో ఎనిమిది నెలల పాటు ఐఎస్ఎస్‌లోనే ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. వారిని తీసుకొచ్చేందుకు నాసా అన్ని ప్రణాళికలు సిద్దంచేస్తోంది.స్పేక్స్ క్రూ-9 మిషన్‌లో భాగంగా ఇద్దరు వ్యోమగాములతో క్రూ డ్రాగన్‌ను పంపిచే అవకాశాలున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఈ ప్రయోగం ఉండొచ్చని సమాచారం. ఈ వ్యోమనౌకతో వచ్చే ఏడాది పిబ్రవరిలో సునీత, విల్ మోర్‌ను భూమ్మిదకు తీసుకురావాలని నాసా భావిస్తున్నట్లు సమాచారం. అయితే, విల్ మోర్‌ను భూమ్మిదకు తీసుకురావాలని నాసా భావిస్తున్నట్లు సమాచారం. అయితే, స్టార్‌లైనర్ లోనే వారిని తీసుకు రావాలాలేదా క్రూ డ్రాన్‌ను ఉపయోగించాలా ? అన్నదానిపై పై వచ్చేవారం నాసా నిర్ణయం తీసుకోనున్నట్లు అంతర్జాతీయా మీడియా కథ నాలు వెల్లడించాయి.

## ఆగస్టు 26న స్పేస్‌ఎక్స్ పోలారిస్ డాన్ ప్రయాణం



**న్యూయార్క్, ఆగస్టు 8:** స్పెస్‌ఎక్స్ మరో చారిత్రక ప్రాజెక్టుకు తెరతీసింది. అతి త్వరలోనే పోలారిస్ డాన్ పేరిట మరోమిషన్ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.ప్రైవేటు రంగం అంతరిక్ష సంస్థ స్పేస్ ఎక్స్ ఆగస్టు 26న చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. తొలిసారి అంతరిక్షంలో ప్రవేటు స్పేస్ వాక్ నిర్వహించనుంది.

ఈ ప్రాజెక్ట్‌కు పోలారిస్ డాన్‌గా పేరు పెట్టింది. నేడు ఈ విషయాన్ని ఆ ప్రాజెక్టు బృందం ట్విట్టర్‌లో ప్రకటించింది. ఈ ప్రాజెక్టు కింద నలుగురు వ్యోమగాములను స్పేస్ ఎక్స్‌క్రూ డ్రాగన్ క్యాప్సుల్ సాయంతో భూకక్ష్యలోకి పంపనున్నారు. ఇందుకోసం ఫ్లోరిడాలో నాసాకు చెందిన కెన్నడీ స్పేస్ సెంటర్‌లో ఫాల్కన్ -9 రాకెట్‌ను వినియోగించనున్నారు. ఆమెరికా ఎయిర్‌పోర్స్ మాజీ ఉద్యోగి స్కాట్ కిడ్ స్పేస్ ఎక్స్‌లో ఉద్యోగులు. ఈ మిషన్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర సమీపంలో ఆగదు. కానీ, భూమికి దాదాపు 700 కిలోమీటర్ల ఎత్తులోకి వ్యోమగాములను తీసుకెళ్లి.. భూ ప్రదక్షిణ చేయనుంది. గతంలో అపోలో మిషన్ల తర్వాత మరే ప్రాజెక్టులు మానవులు ఇంత ఎత్తులో తీసుకెళ్లలేదు ఇది కూడా ఓ రికార్డే. పోలారిస్ ప్రోగ్రామ్‌లో తలపెట్టిన మూడు మానవ సహిత యాత్రలో ఇది తొలిది. ఈ ప్రాజెక్టులో మొత్తం స్పేస్ ఎక్స్ పరికరాలను వినియోగిస్తున్నారు. మూడు యాత్రలకు ఇన్సాక్‌మన్ నిధులను సమకూరుస్తున్నారు.

2021 లో కూడా ఆయన స్పేస్ ఎక్స్ చేపట్టిన ఎర్త్‌ఆర్బిట్ ప్రాజెక్టులకు ప్రయోజకుడిగా ఉన్నారు. స్పెస్ ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ -9 రాకెట్ దశాబ్ద కాలంలో తొలిసారిగా జులైలో విఫలమైంది. దీంతో ఆ రెకెట్ ద్వారా ప్రయోగించిన 20 స్టార్ లింక్ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోలేకపోయాయి. ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన ఆ శాటిలైట్లు తక్కువ ఎత్తులోనే ఉండిపోయాయి. రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన కొద్దిసేపటికే దాని ఎగువదశ ఇంజన్ నుంచి ఆక్సిజన్ లీక్ కావడం వల్ల ఇలా జరిగిందని స్పేస్ ఎక్స్ వెల్లడించింది.

## నేపాల్‌లో కుప్పకూలిన హెలికాప్టర్ ఐదుగురు మృతి

**ఖాట్మండు, ఆగస్టు 8:** నేపాల్‌లో తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇటీవల జరిగినప్రమాదం మరువకముందే తాజాగా మరోప్రమాదం జరిగింది. నేపాల్ రాజధాని ఖాట్మండునుంచి సియాప్రుబెన్సికి వెళుతున్న ఓ హెలికాప్టర్ సువాకోట్ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను చైనాకు చెందిన వారుగా గుర్తించారు. గత ఏడాది యతి ఎయిర్ లైన్స్ విమానం పొఖారా విమానాశ్రయం వద్ద కుప్పకూలింది. ఈప్రమాదంలో 72మంది దుర్మరణం చెందారు.

# ధరల పెరుగుదలపై ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** పార్లమెంటు ఆవరణలో వివిధరాజకీయ పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు కూరగాయల ధరల పెరుగుదలపై నిరసన ప్రదర్శననిర్వహించారు.గురువారం పార్లమెంటు ఆవరణలోనే ఎంపిలందరూ ఉల్లిగడ్డలతో తయారుచేసిన దండలను ధరించి ప్యాజ్‌కా దామ్ కమ్‌కరో అంటూ నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శనలునిర్వహించారు. ప్రధానినరేంద్రమోడీపై ధ్వజమెత్తుతు ఆర్జేడి ఎంపి మనోజ్‌ఝా మాట్లాడారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత అనేది ఇపుడు అతిపెద్ద సమస్య అని ప్రభుత్వం ఒక క్రీడాకారిణికి ఖర్చులు పెట్టామని పార్లమెంటులో చెప్పడం సిగ్గుచేటు అని, అదే ప్రధానమంత్రి, కేబినెట్‌మంత్రులపై పన్నుల చెల్లించే ప్రజల సొమ్ము ఎంత ఖర్చుపెడుతున్నారో చెప్పాలని డిమాండ్‌చేసారు. థాకరే శివసేన ఎంపి ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఉల్లిగడ్డలరైతులు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని, ఇపుడు గుజరాత్‌లో ఉల్లిరైతులకు ఇచ్చినట్లే మహారాష్ట్ర ఉల్లిరైతులకు ఇచ్చిందని, దీనివల్ల ధరలు విపరీతంగాపెరిగాయని ఆరోపించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకూ ఎంఎస్‌పికి చట్టబద్ధత కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ఇందుకు సంబంధించి వక్ఫ్ బిల్లు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నోటీసు ఇచ్చారు. అలాగే హిబీ ఈడెన్‌కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ నోటీసు ఇచ్చామన్నారు. సమాజ్‌వాదిపార్టీ కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తోంది. ప్రతిపక్షం మొత్తం ఈ వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు సానుకూలం కానేకాదని, తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పార్టీ చీఫ్ విప్ కె.సురేష్ వెల్లడించారు.

## ఆర్కేబీచ్‌లో మునిగిపోయిన ఫిషింగ్ బోటు

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆర్కేబీచ్ వద్ద ప్రమాదానికి గురై మునిగిన ఫిషింగ్ బోటు (నెంబర్ 529) మత్స్యకారులతో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రమాదానికి గల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందజేయాలని తెలిపారు. బోటు ఓనర్ వాసుపల్లిరాజు, ఎల్లయ్య జనసేన వార్డు అధ్యక్షుడు గరికిన రవి, మత్స్యకారులు పాల్గొన్నారు.

# బట్టల వ్యాపారం ముసుగులో మత్తు మందుల విక్రయాలు

**గోపాలపట్నంలో టాస్క్‌ఫోర్స్, డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు**
**మత్తు మాత్రలు, సిల్డెనాఫిల్ సిట్రేట్, అబార్షన్ కిట్స్ పట్టివేత**

విశాఖ క్రైమ్, ఆగస్టు 8, ప్రభాతవార్త

విశాఖ నగరంలో బట్టల వ్యాపారం ముసుగులో మత్తు మాత్రలను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసారు. గురువారం సాయంత్రం సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇచ్చిన సమాచారంతో జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారు. స్థానిక గోపాలపట్నం లోని బిఆర్ జంక్షన్ లో కేకే సిల్క్స్ పేరిట బట్టలు షాపు నడుపుతూ లైసెన్సు లేకుండా మత్తు మందులు , సిల్డెనాఫిల్ సిట్రేట్ , అబార్షన్ కిట్స్ ను అమ్ముతున్న మల్లిపూడి హరికృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి సుమారు రూ. 4 వేలు విలువ కలిగిన అల్ప్రజోలం అను పేరు కలిగిన మత్తు మందులు, సిల్డెనాఫిల్ సిట్రేట్ ( అంగ స్తంభన కొరకు వాడే మందు) , అబార్షన్ కిట్స్ ( ప్రెగ్నెన్సీ ని తీసివేసే మందు) లను జప్తు చేసినట్లుగా ఔషధ తనిఖీ అధికారి ఎం శ్రీనివాస్ రావు తెలిపారు. డ్రగ్ ఆక్ట్ ప్రకారం సదరు వ్యక్తి పైన కేసు నమోదు చేశామని తదుపరి విచారణ జరిపి దీని వెనక ఉన్న భాద్యులపైన కూడా చర్యల చేపడతామని, జప్తు చేయబడిన సదరు మందులను తదుపరి చర్యల నిమిత్తం కోర్ట్ వారికి అప్పచెప్పడమును అని తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్ ,సిల్డెనాఫిల్ సిట్రేట్ ,అబార్షన్ కిట్స్,అల్ప్రజోలం లాంటి మందులు డాక్టర్ సూచన మేరకు సూచించిన మోతాదు లో మాత్రమే బిల్లుతో లైసెన్స్ మెడికల్ షాపు వద్ద మాత్రమే కొనుక్కుని వాడాలని లేనిచో వాటి దుష్ప్రభావాలు కి లోనయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఔషధ నియంత్రణ విభాగము డీజీ లక్ష్మీషా ఆదేశాల మేరకు 100 రోజుల ప్లాన్ లో భాగం గా మత్తు , నిషేధిత మందులు అమ్మకం పై ప్రత్యేక నిఘా ఉంచామని దుర్వినియోగం చేసే వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని తెలియచేసారు. ఈ ఆపరేషన్ లో టాస్క్ ఫోర్స్ ఎస్సై రాధాకృష్ణ , సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్తేరు డివిజన్‌ను సందర్శించిన రైల్వే జనరల్ మేనేజర్

విశాఖపట్నం ఆగస్టు 8, ప్రభాతవార్త

ఈస్ట్ కోస్ట్‌రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ వాల్తేరు డివిజన్‌లో మెయిన్ లైన్ సౌకర్యాలతోపాటు యార్డులపై దృష్టి సారించి సమగ్ర తనిఖీని నిర్వహించారు. వారితోపాటు డివిజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వైఎస్. బాబు, ప్రిన్సిపల్ ఛీఫ్ కమర్షియల్ మేనేజర్ వి.ఆర్. లెనిన్, చీఫ్ ట్రాక్ ఇంజనీర్ కె.ధనుంజయరావు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ మునిగిపోయిన నావ

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

వైసీపీ మునిగిపోయిన నావ అని ఒకప్పుడు ఆ పార్టీ ఉండేదని భవిష్యత్తులో చరిత్రగా చెప్పుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జోస్యం చెప్పారు. ఎంవిపి కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవిఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పది స్థానాలను పదింటిని గెలుచుకుని నూరుశాతం స్ట్రైకింగ్ రేటు సాధించామని చెప్పారు. తనను కలిసిన 40మంది కార్పొరేటర్లతో కూడా జగన్మోహన్‌రెడ్డి విశ్వాసం కలి ్పంచలేకపోయారని 96ఓట్ల కు గాను 66ఓట్లు కూటమి అభ్యర్ధికి రావడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మూడింట రెండు వంతుల సభ్యుల విశ్వాసం కోల్పోయిన తర్వాత మేయర్ స్థానంలో కొనసాగడం గురించి వైసీపీ పునరాలోచనచేసుకోవాలని హితవు పలికారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్ధి ఎవరైనా గెలుపు కూటమిదే అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్ధి ఘన విజయం ఖాయమని జ్యోష్యం చెప్పారు. దౌర్జన్యాలతో 30శాతం ఏకగ్రీవాలు చేసుకున్న వైసీపీ ప్రతిపక్ష నాయకుల నామినేషన్లు సైతం విత డ్రా చేయించి స్థానిక సంస్థలను గెలుచుకుందన్నారు. అదే వైసీపీ ఇప్పుడా రాజకీయ విలువల నైతికత గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాల వల్లించినట్లు ఉందని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంలో కలిసి నడవాలనుకుంటున్న వారే కూటమికి మద్దతుగా నిలబడతున్నారన్నారు. వైసీపీ తమ నాయకులను క్యాంపులకు తరలించినా ప్రస్తుతం కూటమికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న వారిని ఎవరూ ఆపలేరని చెప్పారు. వైసీపీ విధ్వంస పాలన పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్న ప్రజలు ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఆ పార్టీపై కసి తీర్చుకున్నారని ఎన్నికలు మరికొని ్న నెలలు ఆలస్యమైతే బంగ్లాదేశ్ శ్రీలంకలో మాదిరిగా ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి ఉండేవారని పేర్కొన్నారు.

**మేం గేట్లు ఎత్తేస్తే వైసీపీలో ఎవరూ మిగలరు**

2019లో 23సీట్లతో ప్రతిపక్ష హోదా పొందిన టీడీపీ నుంచి కొందరు ఎమ్మెల్యేలను తీసుకుంటే ఆ హోదా ఉండదని శాసనసభ సాక్షిగా చంద్రబాబు నాయుడిని ఎగతాళి చేసిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు 10శాతం స్థానా లు కూడా గెలుచుకోకపోయినా ప్రతిపక్ష హోదా కోరుతోందని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రజా సమస ్యలపై సభలో మాట్లాడకుండా సీఎంగా ఉన్నప్పుడు రక్షణ కోసం నియమించుకున్న 900మందిని తిరిగి సెక్యూరిటీగా కావాలని అడుగుతున్న జగన్ మానసిక పరిస్థితి ని సమీక్షించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోనే రాష్ట్రపతి పాలన డిమాండ్ చేసి జగన్ ఢిల్లీలో అభాసుపాలయ్యాడని తెలిపారు. కూటమి ప్రభుత్వం గేట్లు తెరిస్తే ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్యనాయకులు సహా ఎవరూ వైసీపీ లో మిగలరని గంటా శ్రీనివాసరావు అన్నారు. పోలవరాన్ని 2026కి అందుబాటులోకి తీసుకువచ్చి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ లో ఈ రెండు ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారని పేర్కొన్నారు.

**భోగాపురం వరకు మెట్రో ఎక్స్‌ప్రెస్ హైవే 12పై ఓవర్లు..**

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణంతో భోగాపురం నుంచి భీమిలి వరకు ఉన్న ప్రాంతం హైదరాబాద్ లోని గచ్చిబౌలి, మాదాపూర్ హైటెక్ సిటీలా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని గంటా తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు మెట్రో రైలుతో పాటు ఎక్స్‌ప్రెస్ హైవే కూడా అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించడానికి 12జంక్షన్లలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తామన్నారు. బీచ్‌రోడ్‌లో కొనసాగించి భూ మూల ధరలు పెంపు కోసం భోగాపురం ఎక్స్ పెస్ రోడ్డును అనకొండలా ఇష్టమొచ్చినట్లు మెలికాలు తిప్పారని పేర్కొన్నారు. మాస్టర్‌ప్లాన్ రోడ్ల అలైన్‌మెంట్‌ను సమీక్షించి మార్పు చేస్తామని ప్రకటించారు. నష్టపరి హారం విషయంలో బాధితులకు న్యాయం చేసిన తర్వాత భీమిలిలో ప్రధాన రహదారులను విస్తరిస్తామని చెప్పారు.

**2లక్షల గజాల భయపెట్టి లాక్కున్నారు...**

పార్టీ ఇంచార్జిగా ఉన్న ఒక ముఖ్య నాయకుడు భూ యజమానులను భయపెట్టి విశాఖ విజయ నగరం జిల్లాల్లో కనీసం 2లోల గజాల భూములను లాక్కున్నారని తెలియజేశారు. వేల ఎకరాల అసైన్డ్ భూములను వైసీపీ నాయకులు నిబంధనలకు విరుద్దంగా ఫ్రీ హోల్డ్ చేసుకున్నారని ఇందులో వైసీపీ పార్టీ ఇంచార్జిలు మంత్రులు సీఎంఒలోని ఉన్నతాధికారులుగా చలామణి అయిన ఐఎఎస్‌లు, ఉన్నారని చెప్పారు. విశాఖ ఫైల్స్ పేరుతో తొందర్లోనే అధారాలతో సహా ఆ వివరాలు వెల్లడిస్తామన్నారు.

**నిజమైన బాధితులకు కూడా టీడీఆర్ ఇవ్వాలంటే ఆలోచించేలా చేశారు..**

వైసీపీ నాయకులు టీడీఆర్ స్కాముల కారణంగా నిజమైన బాధితులకు టీడీఆర్‌లు ఇవ్వాలన్నా ఆలోచించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ, తిరుపతి, తణుకు టీడీఆర్‌ల కారణంగా సింహాచలం బిఆర్‌టి ఎస్ బాధితుల టీడీఆర్‌లు విడుదలకు నోచుకోలేదని చెప్పారు. దీన్ని స్పెషల్ కేసుగా పరిగణించి టీడీఆర్‌లు విడుదల చేయాలని మంత్రి పి.నారాయణకు విజ్ఞప్తి చేసి ఒప్పించామని వివరించారు. జగన్మోహన్‌రెడ్డి తన సొంత కుటుంబ కోసం రుషికొండ ప్యాలెస్ డిజైన్ చేసుకున్నట్టుగా ఉందిన హోటల్, కన్వెన్షన్ సెంటర్ ఇలా దేనికి వినియోగించలేని విధంగా ఆ ప్యాలెస్ నిర్మాణం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎస్ మాజీ చైర్మన్ కొయ్యి ప్రసాదరెడ్డి, కార్పొరేటర్లు పివి నరసింహం పిల్లా మంగమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

అనకాపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆగస్టు 15వ తేదీన స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి స్థాయి చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ పలు అంశాలుపై అధికారులకు దిశనిర్ధేశం చేశారు. పిల్లల్లో దేశభక్తి పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అనకాపల్లి స్థానిక ఎన్టీఆం స్టేడియంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు స్వాతంత్ర్య సమర యోధుల కుంటుంబీకులు ఇతర ప్రముఖులతో పాటు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. స్టేజ్ అలంకరణ సీటింగ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు సౌండ్ సిస్టం మైదానంలో అవసరమైన మేరకు పనులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని పైలెట్ వాహనం ఫిట్ నెస్ చెక్ చేసుకోవాలనన్నారు. ముందుగానే పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్‌సిసి విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లుపై అధికారులు దృష్టి సారించి సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకలకు వచ్చే అతిధులకు, సామాన్య ప్రజలకు విద్యార్థులకు చిన్నా రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఫైర్ స్టేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సంద ర్భంగా అధికారులందరూ సాంప్రదాయ చేనేత వస్త్రాలు ధరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జాహ్నవి ఎడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు విజయభాస్కర్ ఇన్చార్జి డీఆర్వో వై.శ్రీనివాసరావు అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం : జిల్లా ఎస్పీ దీపిక

అనకాపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త



అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ నందు హోంగార్డుగా నిధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన జి శ్రీనివాస రావుఉమ్మడి విశాఖ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోం గార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3, 83,400 చెక్‌ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక చేతుల మీదుగా మృతి చెందిన హోమ్‌గార్డు భార్య తులసి రామలక్ష్మికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి టౌన్ పోలీసు స్టేషన్ నందు ప్రశంసాపూర్వకమైన విధులు నిర్వహిస్తూ పోలీసుశాఖకు మెరుగైనసేవలు అందించాడనికి ప్రశం సించారు. ఈసం దర్భంగా మరణించిన హోంగార్డు శ్రీనివాసరావును సేవలను ప్రత్యేకంగా గుర్తుచేసుకొని ఆయన భార్య తులసిరామలక్ష్మిని ఓదార్చి భరోసా కల్పించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పని చేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా లేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను ఆర్థిక సహాయంగా అందజేస్తారు. అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, ఏఓబి శారత, సూరింటెండెంట్ వరలక్ష్మి జూనియర్ అసిస్టెంట్ వంశీ పాల్గొన్నారు.


## జీవన్‌ధాన్ పథకంపై అవగాహన కల్పించాలి..

7వ పేజీ తరువాయి..

లభించడం పట్ల డా.రాంబాబు చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఏపీ జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్ విమ్స్ డైరెక్టర్ డా.కె.రాంబాబు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విద్యార్థి దశ నుంచి ప్రత్యే కంగా అవయువ దానంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు ఆదేశాలను పాటిస్తూ ఈ పథకాన్ని మరింత పక్కగా అమలు చేస్తామన్నారు.

## 14న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం : ఎంపిడిఒ లాలంసీతయ్య

కొయ్యూరు, ఆగస్టు8, ప్రభాతవార్త



ఈనెల14న బుధవారం ఉదయం 11గంటలకు మం డలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు ఎంపిపి బడుగురమేష్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని పలుప్రజాప్రతినిధులు, అన్నిశాఖల మండలస్థాయి అధికారులు విధిగా పాల్గొనాలని, ఎన్నికలకోడ్ నిబంధనలకులోబడి తాగునీరు, విద్యుత్, వైద్యం తదితర అత్యవసరాలపై మాత్రమే సమావేశంలో చర్చించ నున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య కోరారు.



## కాకులమామిడిలో వింత'సర్పం'..!

కొయ్యూరు, ఆగస్టు8, ప్రభాతవార్త

మండలంలోని మఠంభీమవరం పంచాయితీ, మారుమూల కాకులమామిడి గ్రామంలో వింతసర్పం దర్శనమిచ్చింది. గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు గ్రామానికి సమీపంలో రోజువారీపనుల్లో నిమగ్నమై ఉండగా, దగ్గరలోని ఓ గుహలో నుండి చిన్నపాటి శబ్ధం రావడంతో అటుగా వెళ్లిన గిరిజనులు పరిశీలించిచూడగా ఆ గుహలో వింతసర్పం దర్శనమివ్వడంతో గిరిజనులంతా ఒక్కసారిగా భయాందోళనకు గుర య్యారు. ఇటువంటి వింతసర్పాన్ని గతంలో తామెప్పుడూ చూడలేదని గ్రామానికి చెందిన గిరిజనులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్ / punjab national bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

**సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ మదన్ మోహన్ యల్లంకి మరియు హామీదారు: యల్లంకి జ్యోతి సూర్య లక్ష్మీ** వారిని నోటీసులో ఉదహరించబడిన అకౌంట్ నెం. 05226015001036 క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం తేది. 25.01.2024 నాటికి **రూ. 6,53,683.95 (అక్షరాల ఆరు లక్షల యాభై మూడు వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు)** ((ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 31.12.2023 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **25.01.2024**న **డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (తేది. 30.11.2023న నిరర్ధక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **05-08-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 25.01.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 6,53,683.95 (అక్షరాల ఆరు లక్షల యాభై మూడు వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు)** + తేది. 31.12.2023 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

**శ్రీ యల్లంకి మదన్ మోహన్ పేరునగల ఆస్తి:** విశాఖపట్నం-530017, జివిఎమ్‌సి, చినవాల్తేరు, నేతాజీ వీధి, వాల్తేరు వార్డు, వార్డు నెం. 17, టి.ఎస్. నెం 680, డోర్ నెం. 8-15-3, మొత్తం 80.50 చ॥గ॥లలో **అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 20.125 చ॥గ॥** వాటాతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణపు **ఏరియా 100 చ॥అ॥ గల ఆర్‌సిసి ఇల్లు. ఆస్తికి హద్దులు: తూర్పు:** చంద్రన చిట్టిబాబు ఇల్లు, **దక్షిణం:** 33 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** 10 అ॥ సిమెంట్ రోడ్డు, **ఉత్తరం:** యల్లంకి మదన్ మోహన్ ఇల్లు.

తేది: 05.08.2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



**ఇండియన్ బ్యాంక్** — **సరస్వతీ పార్క్ శాఖ**
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2567933

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.11-09-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.06-08-2024** నాటికి **రూ.6,57,180/-** (అక్షరాల ఆరు లక్షల యాభై ఏడు వేల నూట ఎనభై రూపాయలు మాత్రము) మరియు **తేది.06.08.2024** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : శ్రీ గంటల రాము,** తండ్రి : శ్రీ గంటల సత్యనారాయణ (లేటు) & **శ్రీమతి గంటల సూర్యకాంతం (హామీదారు),** భర్త : గంటల సత్యనారాయణ (లేటు), డి.నెం.7-44-80/1, జోగావారి వీధి, తగరపువలస, భీమునిపట్నం, విశాఖపట్నం - 531162.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, తగరపువలస గ్రామం వద్ద సర్వే.నెం.33/12 క్రింద బ్లాక్ నెం.44, వార్డు నెం.8, డి.నెం.7-44-80/1 లోని 104 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. ఇది ఎల్ ఆకారంలో ఉన్న ప్లాట్. **హద్దులు : తూర్పు** : ఎ. ఈశ్వరమ్మ మరియు శశి భూషణ్‌రావు గార్ల ఇల్లు, **పడమర:** దేముని అప్పలరాజు గారి ఇల్లు, **ఉత్తరం** : మున్సిపల్ కాలువ, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు. | రూ. 33.90 లక్షలు (అక్షరాల ముప్పై మూడు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే) | రూ. 3.39 లక్షలు (అక్షరాల మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | **11-09-2024** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB30174776344 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.10.09.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారి వెబ్‌సైట్ (**www.psballiance.com**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **M/s PSB Alliance** హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **psba@psballiance.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **https://ebkray.in/eauction-psb/bidder-registration** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ebkray.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. **https://ebkray.in/eauction-psb/bidder-registration** లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 06-08-2024
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

Scan For Document | Scan For E-Auction Website | Scan For Indian Bank Tenders | Scan For Image of Property - 1 | Scan For Image of Property - 2 | Scan For Video of Property



**ఇండియన్ బ్యాంక్** — **గాజువాక శాఖ**
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.11-09-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **తేది.07-08-2024** నాటికి **రూ.36,50,358/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల యాభై వేల మూడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రము) మరియు **తేది.08.08.2024** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1.** మెస్సర్స్ సత్య ధీరజ్ మోటార్స్ (సంస్థ), **ప్రొప్రయిటర్ : టి. మోహన్‌రావు,** వెల్లంకి గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా - 531163, ఆంధ్రప్రదేశ్. **2. శ్రీ తాటిశెట్టి మోహన్‌రావు (ప్రొప్రయిటర్),** తండ్రి: టి. తాతమ్మ, డి.నెం.1-17/3, ఎస్.నెం.124/10, ఎన్‌హెచ్ 16 రోడ్డు, వెల్లంకి గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా - 531163, ఆంధ్రప్రదేశ్. **3. శ్రీమతి తాటిశెట్టి శైలజ (హామీదారు మరియు తనఖాదారు),** భర్త: టి. మోహన్‌రావు, డి.నెం.1-17/3, ఎస్.నెం.124/10, ఎన్‌హెచ్ 16 రోడ్డు, వెల్లంకి గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా - 531163, ఆంధ్రప్రదేశ్.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **ఆస్తి :** విశాఖపట్నం జిల్లా, ఆనందపురం ఎస్ఆర్ఓ, ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామం & పంచాయితీ, సర్వే నెం.124/10 లోని 251.44 చ॥గ॥ల విస్తీర్ణంలో 715 చ॥అ॥లతో గల పక్కా ఇల్లు & ఆర్‌సిసి రూఫ్ నివాస మరియు కమర్షియల్ షెడ్ నిర్మాణంతో గల భూమి. **హద్దులు: తూర్పు** : టి. చిన్నారావు గారి స్థలం, **దక్షిణం** : టి. మోహన్‌రావు మరియు బ్రదర్స్ గార్ల స్థలం, **పడమర** : టి. బంగారయ్య గారి సూర్యనారాయణ బ్రదర్స్ గార్ల స్థలం, **ఉత్తరం** : ఎన్‌హెచ్ 5 రోడ్డు. | రూ. 67,12,000/- (అక్షరాల అరవై ఏడు లక్షల పన్నెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 6,71,200/- (అక్షరాల ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల రెండు వందల రూపాయలు మాత్రమే) | **11-09-2024** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB3229692070 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.10.09.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారి వెబ్‌సైట్ (**www.psballiance.com**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **M/s PSB Alliance** హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **psba@psballiance.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **https://ebkray.in/eauction-psb/bidder-registration** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ebkray.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. **https://ebkray.in/eauction-psb/bidder-registration** లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 07-08-2024
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

Scan For Document | Scan For E-Auction Website | Scan For Indian Bank Tenders | Scan For Image of Property - 1 | Scan For Image of Property - 2 | Scan For Video of Property



**ఇండియన్ బ్యాంక్** — **సరస్వతీ పార్క్ శాఖ**
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2567933

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.11-09-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.03-08-2024** నాటికి **రూ.58,09,278/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల తొమ్మిది వేల రెండు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రము) మరియు **తేది.03.08.2024** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : శ్రీ బందారు నారాయణమూర్తి,** తండ్రి : బి. వెంకటేశ్వర్రావు & **బందారు కాంచన,** డి.నెం.1-79-18, ఫ్లాట్ నెం.194, సెక్టార్-3, [illegible], ఎమ్‌వీపీ కాలనీ, విశాఖపట్నం - 530017.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.62, బ్లాక్ నెం.6, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డు పడమర వైపున 1212.75 చ॥గజాల మొత్తం విస్తీర్ణంలో ... [illegible] ... **హద్దులు : తూర్పు** : ... [illegible] ... ఉత్తరం : ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-6. | రూ. 61.50 లక్షలు (అక్షరాల అరవై ఒక్క లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | రూ. 6.15 లక్షలు (అక్షరాల ఆరు లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే) | **11-09-2024** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB30146395523 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.10.09.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారి వెబ్‌సైట్ (**www.psballiance.com**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **M/s PSB Alliance** హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **psba@psballiance.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **https://ebkray.in/eauction-psb/bidder-registration** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ebkray.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. **https://ebkray.in/eauction-psb/bidder-registration** లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 03-08-2024
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

Scan For Document | Scan For E-Auction Website | Scan For Indian Bank Tenders | Scan For Image of Property - 1 | Scan For Image of Property - 2 | Scan For Video of Property



**ఇండియన్ బ్యాంక్** — **సీతమ్మపేట శాఖ**
47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.11-09-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.04-08-2024** నాటికి **రూ.52,78,059/-** (అక్షరాల [illegible] రూపాయలు మాత్రము) మరియు **తేది.05.08.2024** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : శ్రీ బందారు నారాయణమూర్తి,** తండ్రి : బి. వెంకటేశ్వర్రావు & **బందారు కాంచన,** డి.నెం.1-79-18, ఫ్లాట్ నెం.194, సెక్టార్-3, [illegible], ఎమ్‌వీపీ కాలనీ, విశాఖపట్నం - 530017.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.62, బ్లాక్ నెం.6, ... [illegible] ... ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-5 ... [illegible] ... | రూ. 96.12 లక్షలు (అక్షరాల తొంభై ఆరు లక్షల పన్నెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 9.61 లక్షలు (అక్షరాల తొమ్మిది లక్షల అరవై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | **11-09-2024** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB30146395523A | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.10.09.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారి వెబ్‌సైట్ (**www.psballiance.com**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **M/s PSB Alliance** హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **psba@psballiance.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **https://ebkray.in/eauction-psb/bidder-registration** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ebkray.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. **https://ebkray.in/eauction-psb/bidder-registration** లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 05-08-2024
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

Scan For Document | Scan For E-Auction Website | Scan For Indian Bank Tenders | Scan For Image of Property - 1 | Scan For Image of Property - 2 | Scan For Video of Property

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 9 ఆగస్టు, 2024




జీవన్ ధాన్ పథకంపై

# అవగాహన కల్పించాలి

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీవన్ ధాన్ పథకం పై జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో విస్తృత ప్రచారం కలి ్పంచాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హారేంధ్రప్రసాద్ కోరారు. జాతీయ అవయువదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల ఢిల్లీలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వానికి లభించిన జీవన్‌ధాన్ అవార్డును రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాంబాబు విశాఖ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె రాంబాబు, స్వీకరించారు. ఈసందర్భంగానే గురువారం జీవన్ధాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. కె రాంబాబు విశాఖ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్ధాయి నుంచి అవయవ దానంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో అత్యవసర పరిస్థితుల్లో పులువురికి ప్రాణదానం చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దేశంలోనే తొలిసారి ఆంధ్ర రాష్ట్రానికి జీవన్ధాన్ అవార్డు – మిగతా 6లో

## ఆర్కే బీచ్‌లో మునిగిపోయిన ఫిషింగ్ బోటు


6లో

- మత్స్యకార బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ
- నష్టపరిహారం అందజేయాలని అధికారులకు ఆదేశం


6లో

వైఎస్సార్‌సిపి..

# మునిగిపోయిన నావ

- సభ్యుల విశ్వాసం కోల్పోయాక మేయర్‌గా ఎలా కొనసాగుతారు ?
- భీమిలి ఎమ్మెల్యే , మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు ప్రశ్న

# ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్
- ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగ్ హాలులో అధికారులతో సమావేశం


6లో

బట్టల వ్యాపారం ముసుగులో..

# మత్తు మందుల విక్రయాలు




6లో

- గోపాలపట్నంలో టాస్క్‌ఫోర్స్, డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు
- మత్తు మాత్రలు, సిల్డెనాఫిల్ సిట్రేట్, అబార్షన్ కిట్లు పట్టివేత

# కథలు చెబితే వినను!

- పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఖచ్చితంగా మెరుగుపర్చాలిందే
- మౌలిక సదుపాయాలకు రూ.2.5 కోట్లు ఖర్చు చేయండి
- జిల్లాలోని ఎంఈవోలు, ఏటిడబ్ల్యూవోలతో సమీక్ష, చింతూరు, రంపచోడవరం అధికారులతో వర్చువల్ విధానంలో సమావేశం
- అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్


9లో



9లో

# ఇండియన్ బ్యాంక్ వారి వాక్‌థాన్

- ఆర్‌కె బీచ్ రోడ్డులో నిర్వహణ
- ప్రారంభించిన జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ పుర్వే

నక్కపల్లిలో ఏపిఐఐసి

# జోనల్ కార్యాలయం

- ఇప్పటికే 4300 ఎకరాల భూ సేకరణ పూర్తి
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు




నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఏపీఐఐసి నక్కపల్లి జోనల్ కార్యాలయాన్ని నక్కపల్లి తాసిల్దార కార్యాలయంపైన ఏపీఐఐసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఏపీఐఐసీ కార్యాలయం నక్కపల్లి జోన్‌కి సంబందించి ఎలమంచలి నియోజకవర్గం అచ్చుతాపురం కేంద్రంగా ఉండేది ఎటువంటి ఏ సమస్య వచ్చినా రైతులకు సంబంధించిన భూముల వివరాలైన పరిహారానికైన భూముల వివరాలైన పరిహారానికకైనా భూములు వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేసేందుకు అక్కడికి అటువంటి ఈ ఏపీఐఐసీ జోనల్ కార్యాలయం ప్రస్తుత పరిస్థితులు రీత్యా నక్కపల్లి కి ప్రతే ్యకంగా జోనల్ కార్యాన్ని ఏర్పాటు చేశారు ఇప్పటికే భూసేకరణ నక్కపల్లి, మండలంలో రాజయ్యపేట వేంపాడు చందనాడ, బుచ్చిరాజుపేట, డిఎల్‌పురం గ్రామాల్లో సుమారు 4300 ఎకరాలు భూసేకరణ చేసిన విషయం తెలిసినదే ఇందుకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉండేందుకు సంబందించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉండేందుకు ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఏపీఐఐసీ సేకరించిన భూములకు సంబంధించి పరిహారం కొంతమేరకు చెల్లించినట్లు తెలిసింది. పూర్తిస్థాయిలో పరిహారం చెల్ల్లించేందుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నాట్లు తెలిసిది...! ఏది ఏమైనప్పటికీ నక్కపల్లి జోనల్ కార్యాలయం ఏర్పాటు వల్ల రైతులకు కొన్ని ఇబ్బందులు తొలతగినట్లే ఇక్కడ జోనల్ కార్యాలయంలో ఒక డిప్యూటీ జెడ్ ఎమ్ స్థాయి అధికారిని ఏర్పాటు చేశారు. తనతో పాటు కొంత సిబ్బంది నిత్యం పర్యవేక్షిస్తున్నారు. జోనల్ కార్యాలయం ఏర్పాటు వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## మహిళలు,చిన్నారుల కేసుల పట్ల తక్షణమే స్పందించండి



విశాఖ క్రైమ్, ఆగస్టు, 8, ప్రభాతవార్త

కంచరపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి చెప్పారు. ఈ మేరకు కంచరపాలెం పరిధిలోని పలు కేసులకు సంబంధించిన రికార్డులను సీపీ పరిశీలించారు. పెఅనంతరం ఆయన కంచరపాలెం, ఎయిర్ పోర్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ మేరకు సీపీ, విజిటింగ్ పుస్తకంలో స్టేషన్ల పనితీరుపై అభిప్రాయాన్ని రాశారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల కేసుల పట్ల తక్షణమే స్పందించాలని చెప్పమన్నారు. అదేవిధంగా గంజాయి, డ్రగ్స్ వినియోగించిన వారిపై కట్టిన చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. సిపి పోలీస్ స్టేషన్ సందర్శించినప్పుడు సిఐ ఎస్ భాస్కరరావు, ఎస్సైలు రవికుమార్, ప్రకాష్, ఏఎస్ఐ సతీష్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## మలకరిపుట్టు గ్రామంలో మంచినీటి బోరుకు మరమ్మతులు

ముంచంగిపుట్టు, ఆగస్టు, 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామపంచాయతీ మలకరపుట్టు గ్రామంలో మంచినీటి బోరు మరమతులకు గురైంది. గ్రామ ప్రజలు తీవ్ర మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ సర్పంచ్ కే. శివ శంకర్ రావు కు గ్రామస్తులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ సకాలంలో స్పందించి గ్రామపంచాయతీ నిధుల నుంచి కొత్త మోటర్ ప్యానెల్ బోర్డును ఏర్పాటు చేసి ఆ గ్రామంలో ఉన్నటువంటి 60 కుటుంబాలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. పంచాయతీ సెక్రెటరీ మహేష్ ,వార్డు మెంబర్ ఎం మత్య రాజు, గతంలో పనిచేసినటువంటి వాలంటీర్ కామేష్ ,గ్రామంలో ఉన్నటువంటి యువకులు మహేష్ ,గణేష్, నీలయ్య, సహకారంతో కొత్త బోర్ అండ్ ప్యానెల్ బోర్డు ను అమర్చి గ్రామానికి మంచినీళ్లు అందించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు., తాగునీటి సమస్య లేకుండా చేసినందుకు సర్పంచ్ శివ శంకర్ రావు కు మలకరిపుట్టు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ పెద్దలు గణేష్, కామేష్, నీలయ్య, రవికుమార్, మహేష్, తదితరులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలకు కొట్టుకుపోయిన పంట పొలాలు పరిశీలన



సర్పంచ్ కే. శివ శంకర్ రావు, అగ్రికల్చర్ ఎం.పీ కిరణ్ కుమార్

ముంచంగిపుట్టు, ఆగస్టు, 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామపంచాయతీ పరిధిలోగల రాయిపల్లి , మలకరిపుట్, చెరువుపాకాల, గ్రామాల్లో గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ కే శివశంకర్ రావు అగ్రికల్చర్ ఎంపీ ఓ కిరణ్ కుమార్ పర్యటించారు. రైతు సోదరులతో సమావేశం ఏర్పాటు చేసి తుఫాను వలన కలిగిన నష్టాన్ని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ శివశంకర్ రావు మాట్లాడుతూ నష్టపోయిన పంట పొలాల వివరాలను ఈక్రాప్ ద్వారా నమోదు చేయించడం జరిగిందన్నారు. సుమారు 20 నుంచి 30 ఎకరాల వరకు పంట నీటమునిగిందన్నారు. నష్టపోయిన రైతులంతా పట్టాదారు పాసు బుక్కు ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు యజమాని ఎంతవరకు పొలం పోయిందో దాని ఫోటో ఫోన్ నెంబరు తీసుకొచ్చి ఎంపీఓకి అందజేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నందన్న, గ్రామ పెద్దలు సన్యాసయ్య ,కృష్ణారావు, రాజేంద్ర , ఆశ వర్కర్ నీలమ్మ పాల్గొన్నారు.

## భీమిలి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతం పరిశుభ్రత

భీమునిపట్నం ఆగస్టు, 8, ప్రభాతవార్త



భీమిలి పోలీస్ స్టేషన్లో గురువారం భీమిలి పోలీస్ స్టేషన్ సిఐ డి రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది స్టేషన్ ఆవరణంలో ఉన్న మోటార్ సైకిల్ను ఖాళీ చేసి ఆ ప్రాంగణం అంతా పరిశుభ్రంగా తయారు చేశారు అంతేగాక చుట్టుపక్కల మొక్కలను నాటి ఎక్కడికక్కడ చెత్తను వేసుకునేందుకు చెత్తకుండీని ఏర్పాటు చేశారు. స్టేషన్కు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా కూర్చునేటట్లు ఏర్పాటు చేశారు. ప్రాంగణంలో ఉన్న చెట్లకు తెలుపు రంగు పెయింట్ వేయడంతో ఆ చెట్లు మరింత అందంగా తయారయ్యాయి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో స్టేషన్ వాతావరణం చాలా ఆహ్లాదకరంగా కనిపించడంతో స్టేషన్ సిబ్బంది అంతా ఆనందం వ్యక్తం చేశారు.

## జిఓ నెంబర్ మూడు రిజర్వేషన్‌కు చట్టబద్ధత చేస్తూ

## ఆదివాసీ దినోత్సవం సిఎం చంద్రబాబు ప్రకటన చేయాలి

మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార్ రాష్ట్ర మంచ్ జాతీయ ఉపాధ్యక్షులు మిడియం బాబూరావు:

పాడేరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిఓ నెంబర్ మూడు రిజర్వేషన్ కు చట్టబద్ధత చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆగస్టు 9న ప్రకటన చేయాలని మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార్ రాష్ట్ర మంచ్ జాతీయ ఉపాధ్యక్షులు మిడియం బాబూరావు డిమాండ్ చేశారు. పాడేరు పి.ఎం.ఆర్.సి సమావేశ మందిరంలో గురువారం ఆదివాసీ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు జిఓ నెంబర్-3 పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు బాబూరావు గుర్తు చేశారు. ముందుగా ఆదివాసీ రాష్ట్ర సదస్సులో ఆదివాసీ ప్రాంత సమగ్రాభివృద్ధి- సవాళ్లపై చర్చ జరిపారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మిడియం బాబూరావు మాట్లాడుతూ ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జీవో నెం.3 చట్టబద్ధత చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు ప్రకటన చేయాలన్నారు. ఆదివాసీలకు స్పెషల్ డీఎస్సి ప్రకటన చేయాలని, పోలవరం వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మన్నపడాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ అధికార్ రాష్ట్ర మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోరాబు సత్యనారాయణ, ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి పొద్దు బలదేవ్, బోనంగి చిన్నయ్యపడాల్, పాంగి శ్రీను, మర్రి చిట్టిబాబు, చిన్నంనాయుడు, జీవన్ కృష్ణ, కార్తీక్, నర్సయ్య, పాలికి లక్కు, సుందరరావు, కుమారి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు

- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త

ఈ నెల తొమ్మిదవ తేదీ శుక్రవారం నిర్వహించనున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం, శుక్రవారం ఆదివాసీ దినోత్సవాన్ని ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించడంలో భాగంగా "మీకోసం" రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మీకోసం కార్యక్రమం రద్దును దృష్టిలో ఉంచుకొని వివిధ సమస్యలపై దరఖాస్తులు అందించడానికి ప్రజలెవ్వరూ రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఐతే అదే ప్రాంగాణ0లో జరుగుతున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని, రక్త దాన శిభిరంలో పాల్గొని విరివిగా రక్తాన్ని దానం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## లక్ష్మీపురం హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్‌గా మొకర శంకర రావు ఎన్నిక

భీమునిపట్నం ఆగస్టు, 8, ప్రభాతవార్త



భీమునిపట్నం రూరల్ మండలంలో గల లక్ష్మీపురం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా లక్ష్మీపురం గ్రామానికి చెందిన మొకర శంకరరావు వైస్‌చైర్మన్ గా కరుభుక్త ఆదిలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాడు పైడిరాజు ప్రకటించారు గురువారం ఉదయం నిర్వహించిన విద్యార్థులు తల్లిదండ్రులు సమావేశంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికునే నిమిత్తము ముందుగా 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులు చొప్పున ఎన్నుకొని తరువాత చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు చైర్మన్ గా మొకర శంకర రావు,వైస్ ఛైర్మన్ గా కరుభుక్త ఆదిలక్ష్మి తో పాటు సభ్యులు ను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం చైర్మన్ మరియు భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు, భీమిలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డీ ఏ ఎన్ రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుద్దాల ఎల్లయ్య,గాడు తాతినాయుడు సింగనబంధ గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ,ఎంపీటీసీ సభ్యులు తుపాకుల పైడిరాజు మరియు ఇతర తెదేపా జనసేన కూటమి నాయకులు పాల్గొన్నారు

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర కుటుంబ సభ్యులు

ముంచంగిపుట్టు, ఆగస్టు, 8, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో పాడేరు, అరకు నియోజకవర్గ , ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పిటిసి సభ్యులతో జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర ,జల్లిపల్లి మూర్తి ఆమె తనయ సొనాలి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రపంచ ఆదివాసి ప్రారంభోత్సవ వేడుకలు

చింతూరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసి దినోత్సవ ప్రారంభోత్సవ వేడుకలను, వివిధ ఆదివాసి సంఘాలు, గురువారం చింతూరు మండలం కాటుక పల్లిలో ఘనంగా నిర్వహించారు. వందల మంది గిరిజనులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మురళి కాక అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువుల కిడ్నాప్‌లు, మార్పిడిలను నిరోధించండి



భద్రతా చర్యలు.. ముందస్తు నివారణా ఏర్పాట్లపై సీపీ శంఖబ్రత బాగ్చి కలెక్టర్ కు లేఖ

విశాఖ క్రైమ్, ఆగస్టు, 8, ప్రభాతవార్త

విశాఖలో గడిచిన కొంత కాలంలో కొన్ని చోట్ల నవజాత శిశువుల కిడ్నాప్ లు, మార్పిడులు జరిగిన నేపథ్యంలో వాటిని పూర్తిగా నిరోధించడానికి ఆయా కేంద్రాల వద్ద ముందస్తు భద్రతా చర్యలపై నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి జిల్లా కలెక్టరుకి లేఖ రాశారు.. విశాఖలో అన్ని ప్రైవేట్ , ప్రభుత్వ ఆసుపత్రులు, నర్సింగ్ హెూమ్‌లు, డెలివరీ, నవజాత శిశువులు సంరక్షణా సదుపాయం ఉన్న ప్రసూతి గృహాల వద్ద భద్రతా చర్యలు , ఇతర ముందస్తు నివారణా ఏర్పాట్లను ఆయా ఆసుపత్రులకు సూచించి తగు ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్ ని లేఖలో అభ్యర్థించారు..సీసీటీవీ కవరేజ్, కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం సీసీటీవీ పర్యవేక్షణ, నియోనాటల్ కేర్ యూనిట్ (నవజాత శిశువుల సంరక్షణా కేంద్రం) వెలుపల ఉన్న ప్రైవేట్ గార్డులు/నవజాత శిశువులు ఉన్న తల్లులకు వసతి కల్పించే గదులు, తల్లులు, నవజాత శిశువులకు ఆర్.ఎఫ్.ఐ.డి గుర్తించదగిన ట్యాగ్‌లు తద్వారా శిశువుల కిడ్నాప్ లు, మార్పిడిలకు అవకాశం ఉండదనీ సూచనల ద్వారా సిఫార్సు చేశారు. నగరంలో 68 ప్రయివేటు ఆసుపత్రులు ,12 ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఉన్న నవజాత శిశు కేంద్రాలలో కొన్నింటిలో భద్రతా సౌకర్యాలు లేవని గుర్తించి ఈ మేరకు జిల్లా కలెక్టరుకి చర్యలపై సీపీ సిఫార్సు చేశారు..

## అధిక లోడు వాహనాలపై కేసులు



ఆనందపురం, ఆగస్టు, 8, ప్రభాతవార్త

అధిక లోడుతో వెళ్తున్న వాహనాల పై రవాణా శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. ఆనందపురం పరిసర ప్రాంతాలలో గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక లోడుతో వెళ్ళుతున్న వాహనాలను తనిఖీలు చేసిన అధికారులు నిబంధనలను ఉల్లంఘించిన రెండు వాహనాల పై కేసులు నమోదు చేశారు. పరిమితికి మించి వాహనాల లో లోడు వేయడం వలన ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోందని అలాంటి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు.ఈ తనిఖీలలో ఎంవిఐ లు బి. రాజారావు, ఎస్ఎస్ శిరీషా దేవి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎంపీపీ



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 8, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మన్యం ప్రజాప్రతినిధులంతా విజయవాడ వెళ్లారు. ఈ నేపథ్యంలో తాడేపల్లి లోని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అరకు ఎంపీ తనుజరాని, చెట్టి పాల్గుణ, దుంబ్రిగూడ ఎంపీపీ బాకా ఈశ్వరి మాజీ ముఖ్యమంత్రిని కలిసిని మన్యప్రాంత సమస్యలపై వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపుపై దృష్టి సారించాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు బాక సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 8, ప్రభాతవార్త

క్రీడలతోనే మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ అన్నారు. రానున్న ఆగస్టు 15 సందర్భంగా గురువారం నుంచి దుంరిగూడ మండల ఆశ్రమ పాఠశాలలో కబడి, కోకో, వాలీబాల్, రన్నింగ్ పోటీలను ఆయా పీటీలు ప్రారంభించారు. విద్యార్థులు వారి వారి ఆటలను ఉల్లాసంగా ఆడుతున్నారు. గెలుపొందిన వారికి ఆగస్టు 15న బహుమతుల తో పాటు, సర్టిఫికెట్లు అందజేస్తామని ఆయా ఉపాధ్యాయులు తెలిపారు

## సికిల్ సెల్ ఎనీ మియాపై అవగాహన



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 8, ప్రభాతవార్త

సికిల్స్ ఎనీ మియా పై దుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జై శంకర్ శివ శంకర్ కళాజాతర బృందం వారిచే సికిల్ సెల్ ఎనీ మియా పై ఆశ కార్యకర్తలకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీ మియా పైఆస కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ముందుగా అవగాహన చేసుకున్నాడే గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. గిరిజన గ్రామాల్లో వ్యాధులతోపాటు పరిసరాల పరిశుభ్రంతం ఉంచుకోవాలని వాటి నుంచి వ్యాధులనుంచి విముక్తి పొందుతామని ప్రతి ఒక్కరు సహకరిస్తేనే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండొచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శౌరి, స్వామి, ఆస కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి చేరుకున్న వైకాపా ప్రజాప్రతినిధులు..

నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలిసేందుకు పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలానికి చెందిన వైకాపా ఎంపీటీసీలు, సర్పంచులు గురువారం ఉదయం అమరావతికి చేరుకున్నారు. రాష్ట్ర మాజీ కార్పొరేషణ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, ఎంపీటీసీలు వీసం దేవి, కోల్నాటి పార్వతి, బుజ్జి ,ఉప సర్పంచ్ వీసం రాజు, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు తదితరులు తాడేపల్లిలో కలవనున్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నక్కపల్లి పంచాయతీకి చెందిన పలువురు వార్డు సభ్యులు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వీసం నానాజీల సారధ్యంలో తాడేపల్లి లోని పార్టీ కార్యాలయంలో కలిశారు. ఆయన కలిసిన వారిలో వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు తదితరులు ఉన్నారు.

## రోగులకు పళ్ళు రొట్లు పంపిణీ



నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త

విశాఖ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ , జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ జన్మదిన సందర్భంగా నల్లల దొరబాబు ఆధ్వర్యంలో మండలంలోని గుడిచెర్ల పీహెచ్ సిలో రోగులకు పాలు ,రొట్టె, పండ్లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ శ్రావణి సంధ్య, శ్రీకాంత్ , కుమారి , బిజెపి , జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావును సత్కరించిన పార్టీ శ్రేణులు..



నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావును పలువురు టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు సత్కరించారు. గురువారం పాయకరావుపేటలో జరిగే మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్ జన్మదిన కార్యక్రమానికి హాజరైన ఆయనను కలిసిన పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు.

## చింతూరు బస్టాండ్ సమస్యలపై ఐటిడిఏ పిఓకి వినతి

చింతూరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త



చింతూరు మండల కేంద్రంలోని ఆర్ టీ సి బస్టాండ్ పరిస్థితి దయనీయంగా ఉందని, ఎటు చూసినా అపరిశుభ్రతతో దుర్వాసన వెదజల్లుతు కనీస శుభ్రతకి నోచుకోకుండా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీ నికి తోడు పక్కనే ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాల నుండి వచ్చే వ్యర్థాలు సమీపంలోని అన్ని కుటుంబాలకు,ప్రజలకు తీవ్ర అనారోగ్యాల పాలు చేస్తున్నాయి అని, మూడు రాష్ట్రాల సరిహద్దు అయిన చింతూరు బస్టాండ్ అభివృద్ధికి నోచుకోకుండా దయనీయంగా ఉందని, కిటకాలు పాముల స్థావరాలుగా మారింది అని కనీస భద్రతకు కరువైందని తక్షణమే బస్టాండ్ కి ఒక మనిషిని నియమించి పరిశుభ్రంగా ఉంచి బస్టాండ్ అభివృద్ధి చెందడానికి చరియలు తీసుకోవాలని చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య కికు చింతూరు యువకులు వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో మల్లిపూడి సతీష్,వీరబోయిన రాజ్ కుమార్,షాహీద్, వెంకన్న,సమీర్ తదితరులు పాల్గొన్నారు .

## సార్వత్రిక విద్య విధానంలో ప్రవేశాలు

చింతూరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక విద్యా విధానంలో 2024-25 విద్యా సంవత్సరానికి చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ జరుగుచున్నాయని కళాశాల కో-ఆర్డినేటర్స్ కే.గణేష్ కుమార్, లాడే శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ అడ్మిషన్స్ బైపీసీ, ఎంపీసి, సీఈసీ మరియు హెచ్ఈసీ గ్రూప్ లలో తెలుగు మీడియం మరియు ఇంగ్లిష్ మీడియం లో అడ్మిషన్స్ జరుగుచున్నాయని, అడ్మిషన్స్ కి చివరి తేది ఈ నెల 28 వ తేదీ అని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఓపెన్ ఇంటర్ లో అడ్మిషన్స్ పొందుటకు టెన్త్ మెమో, ఆధార్ కార్డు, క్యాస్ట్, బ్యాంకు అకౌంట్ అన్ని కలర్ జిరాక్స్ లు మరియు పాస్ ఫొటోస్ మూడు తప్పనిసరిగా కావలెను.పూర్తి వివరాలకు 9908343906, 8790237732 లను సంప్రదించగలరు.

## జగనన్నకు వెంకన్న చిత్రపటాన్ని అందజేసిన వైసీపీ రాష్ట్ర నేత "వీసం

నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తాడేపల్లిలో గురువారం కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యులు బచ్చల రాజు తో కలిసి శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ కు జగన్మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటదని రామకృష్ణతో జగన్ అన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సిపిఎం నాయకులు



నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు ఇచ్చిన విత పత్రంపై స్పందించి పరిష్కారానికి సిద్ధమైన ఆయనకు సిపిఎం నాయకులు అభినందనలు తెలిపారు.2024 జూలై 11 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, దార్ల పూడి వద్ద పోలవరం ఎడమ కాలువ సందర్శనకు వచ్చిన సందర్భంగా సిపిఎం పార్టీ గా పాయకరావుపేట నియోజకవర్గం లో గల ప్రధాన సమస్యలు పై వినతి పత్రం అందజేసిన విషయం తెలిసినదే!. వీటిపై సంబంధిత అధికారులు సంప్రదింపులు చేస్తున్నారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు పై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ చేసి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలియ చేయడం ఎంతో ఆనందంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు తెలిపారు. అనకాపల్లి జిల్లా వైద్య విధాన పరిషత్ కో- ఆర్డినేటర్ కూడా ఫోన్ చేసి వారికి కూడా ప్రభుత్వం నుండి అందిన సమాచారం తెలియజేయడం ఆనందంగా ఉందని అన్నారు ,ఆ విషయాన్ని నక్కపల్లి ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ ద్వారా కూడా తెలియజేశారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

## తోట జన్మదిన వేడుకల్లో గంటా శ్రీనివాసరావు

# నగేష్‌కు మంచి భవిష్యత్తు ఉంది "గంటా"

నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త





మాజీ ఉమ్మడి జిల్లా గ్రంధాల సంస్థ అధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకులు ప్రస్తుత జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ జన్మదిన వేడుకల్లో మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనుభవం కలిగిన రాజకీయ నాయకుల్లో తోట నగేష్ ఒకరని అటువంటి నగేష్ కు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు పాయకరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తుల్లో నగేష్ ఒకరని గంటా శ్రీనివాసరావు అన్నారు. నగేష్ భవిష్యత్తు కాలంలో మంచి ఉన్నత స్థితిలోకి వెళ్ళబోతున్నారని చెబుతూ రైతన్న కోసం ఆయన చేపట్టిన అనేకమైన కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అనాథ పిల్లలకు కిరాణా సరుకులు బియ్యం పంపిణీ చేశారు. ముందుగా ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ద్వారా వైద్యశాల అందించారు డాక్టర్ భరద్వాజ తో పాటు హాలో వైద్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి, జనసేన నాయకులు గడ్డం బుజ్జి ,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు, పలువురు పాయకరావుపేట నియోజకవర్గం చెందిన ఉమ్మడి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ ఆటల పోటీలు ప్రారంభం



నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త

లిస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంధర్భంగా పెదబోదుగల్లం హైస్కూలు తో పాటు మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థులు కు ఆటలపోటీలు, వ్యాసరచన, వక్తృత్వం , చిత్రలేఖనం వంటి వివిధ పోటీలను ఎంఈఓ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.హెచ్. ఎమ్. సత్యనారాయణ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు ఈ పోటీలను నిర్వహిస్తున్నారు..బాలబాలికల కు కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్,ఖోఖో, క్రికెట్, వంటి పోటీలతో పాటు పరుగుపందెం, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ వంటి పలు పోటులను నిర్వహించారు. విద్యార్థులు ఈ పోటీలలో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అనేక అంశాలపై ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.విద్యార్థులు లో ఆటపాటలతో పాటు దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యమని ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు , ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి,చిన్నారావు, శ్రీదేవి ,కె.రమేష్ బాబు తదితరులు తెలిపారు.

## సీతంలో రెండవ రోజు ఇండక్షన్ ప్రోగ్రామ్

మాధవధార, ఆగస్టు, 8, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలోమొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ రోజు ఇండక్షన్ ప్రోగ్రామ్ లో భాగంగా టిసిఎస్ -అయాన్ జోనల్ ఆపరేషన్స్ మేనేజర్ శ్రీ కె. పవన్ కృష్ణ, విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు విద్యార్థులు ఏ పనిని వాయిదా వేయవద్దని కోరారు.అలాగే అతను పరిశ్రమలో తీవ్రమైన పోటీ ఉందని దానిని అధిగమించడానికి బిహేవియర్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ , కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులు కోరారు. అలాగే టిసిఎస్ -అయాన్ జోనల్ అడ్మిన్ మేనేజర్ శ్రీ కె.గిరి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కలలు కని వాటిని సార్థకం చేసుకోనే దిశగా ప్రయత్నం చేసి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు , ,అధ్యాపకులు మరియు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు నక్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

నక్కపల్లి, ఆగస్టు, 8, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పలు గ్రామా లకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కృష్ణ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న నక్కపల్లి, ఉపమాక మామిడి వాణి పాలెం గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

## బీచ్‌లో గుర్తు తెలియని మృతి దేహాన్ని ఒడ్డుకి చేర్చిన జీవీఎంసీ లైఫ్ గార్డులు

జీవీఎంసీ అదనపు కమిషనర్ డా.వై.శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు, 8, ప్రభాతవార్త



విశాఖపట్నం కోస్టల్ బ్యాటరీ గోకుల్ పార్కు వద్ద రాళ్ల మధ్య చిక్కుకున్న గుర్తు తెలియని మృతి దేహాన్ని జీవీఎంసీ లైఫ్ గార్డులు అతి కష్టం మీద ఒడ్డుకు చేర్చారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జీవీఎంసీ పరిధిలో సముద్ర తీర ప్రాంతం వెంబడి ప్రమాదంలో ఉన్న వారిని రక్షించేందుకు జివిఎంసి లైఫ్ గార్డులను ఏర్పాటు చేసిందని, నేడు గోకుల్ పార్కు వద్ద రాళ్ల మధ్యలో ఉన్న గుర్తు తెలియని మృతదేహాన్ని జీవీఎంసీ లైఫ్ గార్డులు ధనరాజు, వాసు, కళ్యాణ్, ఎర్నిరాజు ఒడ్డుకి చేర్చి పోలీసులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే జీవీఎంసీ లైఫ్ గార్డులు ఇప్పటివరకు ఆత్మాహత్యకు పాల్పడిన ఎంతోమందిని, ప్రమాదవశాత్తూ బీచ్ లో కొట్టుకుపోతున్న వారిని రక్షించి కాపాడారని తెలుపుతూ ఈ సందర్భంగా లైపు గార్డులను అదనపు కమీషనరు అభినందించారు

## పాతమల్లంపేటలో పొలంబడి .. ఆధునిక పద్ధతులపై ఏడిఏ టి శ్రీదేవి సూచనలు




గొలుగొండ ఆగస్టు, 8, ప్రభాతవార్త

సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించి రైతులు పెట్టుబడి తగ్గించుకునే విధంగా వ్యవసాయ శాఖ సూచనలు సలహాలు పాటించాలని ఏడిఏ టి శ్రీదేవి సూచించారు. పాత మల్లంపేట గ్రామంలో రైతులతో కలిసి పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న వరి పంటలో దిగుబండ్లు పెంచే విధంగా పెట్టుబడి తగ్గించే సూచనలను రైతులకు వివరించారు. అలాగే వరి నాట్లు నాటేముందు కలుపు తగ్గించే పద్ధతులను అవలంబించాలని ఇందుకు తగిన సలహాలు వ్యవసాయ సిబ్బంది దగ్గరుండి రైతులకు వివరించాలన్నారు. సమగ్ర ఎరువు విధానం అవలంబించే పద్ధతులను రైతులు పాటించాలని అన్నారు. అర్హులైన కౌవులు రైతులు దింపు కార్డు పొందేందుకు ఆయా రెవెన్యూ పరిధిలో వీఆర్వోలను సంప్రదించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారిని సుధారాణి మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని రైతు సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా నమోదు చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వీఎ పీహెచ్ఏ ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హీరో షిమా దినోత్సవం

పాడేరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ మరియు చరిత్ర విభాగము ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో హీరో షిమా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనమి చిట్టి అబ్బాయి మాట్లాడుతూ జపాన్ లోని హీరో షిమా పై అనుబాంబు దాడి జరిగినది. శాంతి మరియు అణు వ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించవలసిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం మెరుగైన సమాజం కోసం సైన్స్ వ్యవస్థాపకుడు జగదీష్ మాట్లాడుతూ ఈ సంఘటనల లోతైన విశ్లేషణను బి బి సి ఛానల్ యొక్క ఒక డాక్యుమెంటరీ చిత్రము ద్వారా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. భౌతిక శాస్త్ర విభాగధిపతి పి.సౌజన్య మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం వివిధ దేశాలు చేయవలసిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు అడ్డకట్ట నాటిన మొక్కలు తొలగింపు



ఆనందపురం, ఆగస్టు, 8, ప్రభాతవార్త

మండలంలోని బాకురుపాలెం గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొంతమంది మొక్కలు నాటుతుండగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. బాకురుపాలెం సర్వే నంబరు 3 లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది స్థానికులు మూడు రోజులుగా చదును చేసి మొక్కలు నాటుతున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందగా తహసిల్దార్ శ్యాం ప్రసాద్, ఆర్ ఐ మణికంఠ పలువురు వీఆర్వోలు అక్కడికి వెళ్లి ప్రభుత్వ భూములో నాటిన మొక్కలను తొలగించారు. మరలా ఆక్రమణకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి



మోతుగూడెం, ఆగస్టు, 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ చింతూరు పీవో కావూరి చైతన్య ఆదేశాల మేరకు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ పుల్లారావు వారి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం వి.ఎస్.ఆర్. రూరల్ మీడియా కళాకారులు జానపద గీతాలు హాస్యవల్లరి వీధి నాటికతో ఆరోగ్య విషయాలు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సూత్రాలపై అలాగే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి యొక్క లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు రక్త పరీక్ష వల్ల ఈ వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు అప్పుడే పుట్టిన పిల్లవాడు మొదలుకొని 40 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పరీక్ష చేయించుకోవాలి గవర్నమెంట్ ఆసుపత్రిలో ఫ్రీగా ఉచితంగా ఈ పరీక్షలు చేస్తున్నారు ఈ కార్యక్రమాన్ని మోతుగూడెం పిహెచ్సి డాక్టర్ ప్రజ్ఞ అలాగే నఫియా సుల్తాన్ వారి ఆధ్వర్యంలో హెల్త్ సిబ్బంది వారి సంరక్షణలో ఈ కార్యక్రమాలు మోతుగూడెం జడ్పీహెచ్ హైస్కూల్లోనూ సుకుమామిడి గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిదని డాక్టర్ ప్రజ్ఞా తెలిపారు.

## చేతులు పరిశుభ్రత అలవాటు చేద్దాం. - డిప్యూటీ డిఇఓ అప్పారావు

కసింకోట ఆగస్టు, 8, ప్రభాతవార్త



కసింకోట జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు డెటాల్ బనేగా స్వస్థ ఇండియా నిర్వహించనున్న విద్యార్థుల పరిశుభ్రత కార్యక్రమం గురించి సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపిక చేసిన పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం గురువారం కసింకోట డి పి ఎన్ జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచంట రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా డిప్యూటీ డిఇఓ కే అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులు పరిశుభ్రత ద్వారా 80 శాతం వ్యాధులు నియంత్రించవచ్చని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్వ శిక్ష అభియాన్ ఏ ఎం ఓ మురళీమోహన్ పట్నాయక్ మాట్లాడుతూ పాఠశాలలలో పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత గురించి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఈరోజు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు ఆ పాఠశాలల్లో చేయనున్నట్లు తెలిపారు. కసింకోట ఎంఈఓ కె ఎస్ ఎన్ మూర్తి గారుడెటాల్ హైజిన్ ఒలంపియాడ్ అనే పేరుతో జాతీయస్థాయిలో పోటీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఎంపిక చేసిన మండలాలలో ఎంపిక చేసిన పాఠశాలల్లో సంవత్సరమంతా చేయనున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి 55 మంది ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఎంఈఓ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిబిఎస్ఐ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ ఏఎస్ కుమారి,ప్రతినిధులు భగవాన్ దాస్ పాఠశాల సిబ్బంది ఆనంద్ రిసోర్స్ పర్సన్ ఎం నాగేశ్వరరావు వివిధ మండలాల నుండి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బలోపేతం



పాడేరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసి, సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ జిల్లా సహకార సంస్థ అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 22 సహకార సంఘాలూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని సంఘాలలో కొంతమంది సభ్యులు రుణాలు చెల్లించడంలో అశ్రద్ధ వహిస్తున్నారని, అటువంటి వాటిని వసూలు చేసే భాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా వ్యవసాయ రుణాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే వ్యవసాయ రుణాలు ఇస్తున్నప్పటికీ రుణాలు వసూలు చేయడంలో శ్రద్ధ కనపరచక పోవడం పట్ల అసహనం వ్యక్త పరిచారు. సహకార సంఘాల పేరుతో జరుగుతున్నా మోషాలను అరికట్టాలని సూచించారు. గత 60 ఏళ్లుగా కొనసాగుతున్న సహకార సంఘాల వ్యవస్థలో ఉన్న విధానాలను మార్చవలసిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేసిన కలెక్టర్ అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న 42 గోదాముల్లో పూర్తైన ఐదు గోదాములు అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని సంఘాలలో కంప్యూటరీకరణ జరగాలని ఆదేశించారు. చాలా మండలాలలో సహకార సంఘాలకు స్వంత భవనాలు లేనందున, మండల కేంద్రం సచివాలయాలలో నిర్మించిన స్టోర్ రూములను వారికి కేటాయించాలని జేసిని ఆదేశించారు. ఆయా గదులకు కిటికీ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, నెట్ కనెక్టివిటీ ఏర్పాటు చేసుకోవాలని సహకార కేంద్ర బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఇ. కిషాన్ ఉపజ్ నిధి కింద గోదాములకు అక్రెడిటేషన్ చేయి0చాలన్నారు. డిఆర్డిఏ కు చెందిన మహిళా సంఘాల సభ్యులకు వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కమిటీ సమావేశంలో సంయుక్తిత కలెక్టర్ డా. ఎం.జే అభిషేక్ గౌడ్, సహకార అధికారి ఎం.వి. రామకృష్ణం రాజు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, పశు సవర్ధక అధికారి నరశింహులు, మత్స్య శాఖాధికారి శ్రీనివాస రావు, డిసిసిబి జనరల్ మేనేజర్లు శ్రీనివాసరావు, శ్రీధర్ చౌదరి, డిసిసిబి మేనేజర్లు, ఇఇ కొండయ్య పడాల్, సహకార శాఖ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంటల యాజమాన్య పద్ధతులు పై పొలంబడి కార్యక్రమం

ఆనందపురం, ఆగస్టు, 8, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని బోని గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ పంటల సాగు యాజమాన్య పద్ధతుల పై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కె.అప్పలస్వామి,భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. విజయ్ ప్రసాద్ , మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ సంధ్య రత్న ప్రభ రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులు ద్వారా పండించే వరి పంటకు ఉన్న మార్కెటింగ్ సదుపాయాల పై రైతులతో చర్చించి అవగాహన కలిగించారు. వారి పంటకు రెండో విడతలో ఎకరానికి 20 కిలోల యూరియా వేయాలన్నారు. నాట్లు వేసిన 15- 20 రోజులకు కలుపు గమనించినట్లయితే నామినీ గోల్డ్ 100 ఎంఎల్, ఆల్మిక్స్ 8 ఎంఎల్, లేదా కౌన్సిల్ యాక్టివ్ 90 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వి.ఏ ఏ. దిలీప్ రైతులు పాల్గొన్నారు .

## అనుమానాస్పద మృతి చెందిన డాక్టర్ శ్యామల మృతిపై విచారణ జరిపించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు



కసింకోట ఆగస్టు, 8, ప్రభాతవార్త

మంగళగిరి జనసేన కేంద్ర పార్టీ ఆఫీస్ లొ 2020 ఆగస్టు 4 న తాళ్లపాలెం పోలవరం కాలువ లో అనుమానస్పదం గా మృతి చెందిన %ఐతీ% మళ్ళా శ్యామల మృతి పై ధర్యాప్తు జరిపించమని డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ కు కసింకోట అచ్చర్ల గ్రామానికి చెందిన జనసేన నాయకులు దొడ్డి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నాయకులు అర్జీ పెట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరుపున మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి %మీూా% అయిన శ్రీ కొణతాల రామకృష్ణ కి అర్జీ అందించారు. అయితే 2020 సంవత్సరంలో డాక్టర్ మల్ల శ్యామల తాళ్లపాలెంలో గల పోలవరం కాలవలో ముడుకుల్లోతు నీటిలో చనిపోయి శవమై తేలింది. అప్పుడు ఆమె మృతి మిస్టరీని పోలీసులు ఎప్పటికీ చేరించలేకపోయారు. పోలీసులు ఈ కేసును చేదించలేకో, రాజకీయ కోణమో తెలియదు గాని ఇప్పటికీ డాక్టర్ శ్యామల మృతి మిస్టరీగా మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో జనసేన నాయకులు దొడ్డి నాగేశ్వరావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున అనకాపల్లి ఎమ్మెల్యే కొంత రామకృష్ణకు ఆ కేసు పై దర్యాప్తు చేయమని ఫిర్యాదు అందజేశారు.??


## గంభీరం రిజర్వాయర్ వద్ద హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు

ఆనందపురం, ఆగస్టు, 8, ప్రభాతవార్త



ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్ వద్ద ఇటీవల జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని వృక్ష ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం అక్కడ హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేశారు. ఇటీవల రెండు రోజులు వ్యవధిలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు అక్కడ దుర్మరణం పాలయ్యారు. దీంతో అక్కడకు వచ్చే వారికి పరిసరాలు అవగాహన కోసం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో వృక్ష ఫౌండేషన్ ఫౌండర్ కాకర సురేష్ కుమార్ ,మేము సైతం సేవా సొసైటీ ఫౌండర్ అక్కిరెడ్డి దేవుడు బాబు ,వృక్ష ఫౌండేషన్ ప్రతినిధులు కే కిరణ్,సిహెచ్ నాయుడు, ఉప్పాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## నేటి నుండి పివిటిజి గృహాల సర్వే : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, ఆగస్టు, 8, ప్రభాతవార్త

: పివిటిజిల గృహాలు మరియు ఆవాసాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడానికి ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బందితో కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, పివిటిజిలకు సురక్షిత గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషకాహార0, మెరుగైన రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి అవసరమైన సౌకర్యాలను అందించడమే పిఎం జన్ మన్ ముఖ్య ఉద్దేశమన్నారు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి వీలుగా తొమ్మిదవ తేదీ శుక్రవారం నుండి పివిటిజిల గృహాలను ఇంటి ఇంటి సర్వే నిర్వహించి వారి అవసరాలను గుర్తించాలని ఆదేశించారు. ఇదివరకు సర్వే నిర్వహించినప్పటికీ అదనపు వివరాలతో కూడిన యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి లోపాలను, అవసరాలను గుర్తించాలన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచి ఆరోగ్యం, విద్య, జీవనోపాధిలో అంతరాలను తగ్గించడం ద్వారా పివిటిజిల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసి డా. ఎం.జే అభిషేక్ గౌడ్, ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, కే. సింహచలం, వి. చైతన్య, డిఎల్డిఓ శాంత లక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ కే. సునీల్ ఎంపిడిఓలు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండపై భవనాలకు రూ.420 కోట్ల దుర్వినియోగం

### హైకోర్టులో వ్యాజ్యం ...విచారణ 21కి వాయిదా

విశాఖపట్నం ఆగస్టు 8, ప్రభాతవార్త

పర్యావరణ అనుమతులు లేకుండా రుషికొండపై భవనాలు నిర్మించారంటూ జూన్ 23న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాధ్యులపై కేసు నమోదు చేసేలా మంగళగిరి గ్రామీణ పోలీసులను ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. అప్పటి ముఖ్యమంత్రి జగన్‌తోపాటు సీఎస్ జవహర్‌రెడ్డి, మరి కొందరు అధికార దుర్వినియోగానికి పాల్పడి రూ.420 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారంటూ సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షుడు టి.గంగాధర్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అప్పటి సీఎస్ జవహరెడ్డితోపాటు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా,జోగి రమేష్, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, అంబటి రాంబాబు, ఇతర మంత్రులు అధికారులు నేరపూరిత విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్‌చక్రవర్తి ముందుకు ఈ వ్యాజ్యం విచారణకు తదుపరి విచారణ ఈ నెల 21కి వాయిదా పడింది.

## తూర్పు నౌకాదళ కమాండ్‌ను సందర్శించిన సీఎన్ఎస్

విశాఖపట్నం ఆగస్టు 8, ప్రభాతవార్త



నేవల్ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియే షన్ అధ్యక్షురాలు శశిత్రిపాఠితో కలసి నావల్ స్టాఫ్ (సీఎన్ఎస్) చీఫ్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి తూర్పునౌకాదళ కమాండ్ (ఈఎన్‌సీ)కి సందర్శించారు. రెండు రోజుల పర్యటన కోసం వీరి ఈఎన్ ఎస్‌కు చేరుకోగా వారికి ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటన సందర్భంగా సీఎన్ఎస్ వీఏడీఎమ్ రాజేష్ పెంధార్కర్ ఈస్ట్‌తో సంభాషించారు.

## ప్రశాంతంగా ముగిసిన స్కూల్ కమిటీ ఎన్నికలు

### మూడు హైస్కూల్లో పోటీ నెగ్గిన కూటమి బలపరిచిన అభ్యర్థులు



ఆనందపురం, ఆగస్టు, 8, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో గురువారం నిర్వహించిన పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మూడు పాఠశాలల్లో మాత్రమే పోటీ ఏర్పడగా కూటమి బలపరిచిన అభ్యర్థులే చైర్మన్ లాగా ఎన్నికయ్యారు. మండలంలో 63 ప్రాథమిక పాఠశాలలు, ఏడు ప్రాథమికోన్నత పాఠశాలలు, 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అందులో ఫోరం సరిపడక వెల్లంకి -2 పాఠశాల ఎన్నికలు నిర్వహించలేదు. సొంత్యం, గిడిజాల, బోయపాలెం హైస్కూల్లో పోటీ ఏర్పడగా కూటమి బలపరిచిన అభ్యర్థులే గెలుపొందారు. హైస్కూల్లో చైర్మన్ లుగా ఆనందపురం- బంటుబిల్లి లక్ష్మి, గొట్టిపల్లి- వెన్ని నారాయణరావు, గండిగుండం - గొంతిన కుమారి, సొంత్యం - లోకిరెడ్డి రాంబాబు, రామవరం - సదప రామచంద్ర, చిర్లపాలెం - కోరాడ గౌరీ నాయుడు, వెల్లంకి- కంచరాపు కృష్ణ, బోని - కాళ్ళ ఆదినారాయణ, తర్లువాడ - మజ్జి రాంబాబు, బోయపాలెం - చల్లా రామిరెడ్డి చైర్మన్ ల్ గా ఎఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు వారికి ఎన్నిక పత్రాలను అందజేశారు.

## భవన నిర్మాణ కార్మికుని అనుమానస్పద మృతి

### నిర్మాణంలోని భవనం పై నుండి కిందపడి దుర్మరణం

### హత్యా, ప్రమాదవశాత్తు జరిగిందా? - గోప్యత పాటిస్తున్న ఆరిలోవ పోలీసులు



విశాఖ క్రైమ్, ఆగస్టు, 8, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికుడు అనుమానస్పద మృతి చెందిన సంఘటన ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నిర్మాణంలోని భవనం పై నుండి కిందపడి దుర్మరణం చెందినట్లు భవన యజమాని చెప్తున్నారు.సంఘటన జరిగి రెండు రోజులు కావస్తున్న పోలీసులు విషయాన్ని బయటకు రాకుండా గోప్యంగా ఉంచడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక సాగర్ నగర్ లోని రాడిసన్ బ్లూ హోటల్ ఎదురుగా గల ప్రాంతంలో ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. ఇందులోని గ్లాస్ డోర్స్ పనుల కోసం కన్యాకుమారి నుండి ముగ్గురు భవన నిర్మాణ కార్మికులను యజమాని రప్పించి గ్లాసింగ్ ఫినిషింగ్ వర్క్ చేయిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల ఆరో తేదీన రాత్రి సమయంలో ఆ ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు వర్క్ చేస్తుండగా అజిత్ రాజ్(26) అనే యువకుడు భవనం పై నుండి కిందపడి మృతి చెందాడు.హత్యా, ప్రమాదవశాత్తు జరిగిందా అన్నది పోలీసులు నిర్ధారించాల్సిన అవసరం ఉంది. అయితే భవనం గ్లాసింగ్ ఫినిషింగ్ పనులు జరుగుతున్నప్పుడు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన అజిత్ రాజ్ మృతి చెంది ఉంటారని భవన నిర్మాణ కార్మికులు చెబుతున్నారు. ఒకవేళ అలాగే జరిగినట్టయితే భవన యజమానిపై పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది. అంతేకాకుండా రాత్రిపూట కార్మికులతో పని చేయించడం లేబర్ యాక్ట్ ప్రకారం నేరం కూడా. అయితే ఈ కేసుకు సంబంధించి ఆరిలోవ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. చిన్నపాటి విషయానికి హడావిడి చేసే పోలీసులు భవన నిర్మాణ కార్మికుడు చనిపోతే విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంపై సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే గాని, కేసు అసలు విషయాలు వెలుగులోకి రావని స్థానికులు అంటున్నారు. ఆరిలోవ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రౌడీయిజానికి చోటులేకుండా చేయండి





విశాఖ క్రైమ్ ఆగస్టు, 8, ప్రభాతవార్త

విశాఖ నగరంలో రౌడీయిజం ,గుండాయిజాలకు చోటు లేకుండా చేయాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. గురువారం సాయంత్రం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ లో నగర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లతో రౌడీ షీటర్స్ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఎస్.హెచ్.ఓ తో స్టేషన్ లో రౌడీ షీట్ కలిగి ఉన్న వారి పై దర్యాప్తు పెండింగ్ లో ఉన్న ప్రతీ కేసునూ పరిశీకుళించారు. రౌడీ షీట్ కలిగి ఉన్న వారి పై కోర్టులో ట్రైయిల్ అవుతున్న కేసులనూ సదరు ఎస్.హెచ్.ఓ సమక్షంలోనే నిశితంగా పరిశీలించారు. సదరు కేసు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు సమీక్షించి, పరిష్కరించే కారణాలను గుర్తించి, తక్షణం కేసు పరిష్కారమై కన్విక్షన్ పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతీ పోలీస్ స్టేషన్ల లో గల రౌడీ షీటర్లు పేర్లు వారీగా పరిశీలించి వారు ఎన్నెన్ని కేసులతో సంబంధం ఉన్నది, వాటిపై తీసుకున్న చర్యలపై ఆరాతీసి యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్లు ఎవరూ నగరంలో ఉండరాదని తెలిపారు. ఎక్కువ కేసులలో సంబంధం కలిగిన వారిపై రౌడీ షీట్ వెంటనే పెట్టమని ఆదేశించారు, అలాగే స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్స్ ను ఎల్లవేళలా గమనిస్తూ ఏటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నా తక్షణం కఠిన చర్యలు తీసుకోని కారాగారానికి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కిరప్ప, డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల , డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) తుహిన్ సిన్హా, డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకట రత్నం ,నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఉత్తరాంధ్ర జాతర'.. పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్




విశాఖపట్నం, ఆగస్టు, 8, ప్రభాతవార్త

ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా ఆగస్టు 22వ తేదీన రైటర్స్ అకాడమీ సారథ్యంలో భారీ ఎత్తున జరగనున్న ఉత్తరాంధ్ర జాతర పోస్టర్‌ను రాష్ట్ర సాంస్కృతిక టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. సచివాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కూడా పాల్గొన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి .రమణమూర్తి, సభ్యులు విక్రమ్‌కుమార్, ధనుంజయ సచివాలయం లో మంత్రి దుర్గేష్‌ను తన ఛాంబర్ లో కలిసి కార్యక్రమం గురించి వివరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న దాదాపు 50 జానపద కళారీతుల్ని ఆగస్టు 22వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి విశాఖలోని గురజాడ కళాక్షేత్రంలో ప్రదర్శిస్తున్నట్లు మంత్రికి తెలియజేశారు. అంతకుముందు బీచ్ రోడ్డులో మధ్యాహ్నం 3 గంటల నుంచి సుమారు రెండు వేల మంది జానపద కళాకారులు ఊరేగింపు నిర్వహిస్తూ.. తమతమ కళారూపాలు ప్రదర్శిస్తారని చెప్పారు. ఇందులో గిరిజన సాంప్రదాయ నృత్యం థింసా, తప్పెట గుళ్లు, డప్పు నృత్యం, పులి వేషాలు, కోలాటం, గరగలు, జముకులు, యక్షగానం, చిందు భాగోతం, గొల్లసుద్దులు, గురువయ్యలు, చిరుతల రామాయణం, చెక్క భజన వంటి తెలుగు జానపద కళారీతులు ఉంటాయని వీరు మంత్రికి వివరించారు.ఈ బృహత్తర కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రత్యేక అతిథిగా ప్రముఖ నటులు ప్రద్మశ్రీ బహ్మానందం విచ్చేస్తున్నట్లు మంత్రికి తెలియజేశారు ఉత్తరాంధ్రలో మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఈ జానపద కళల ప్రదర్శన జరుగుతున్నందున ముఖ్యఅతిథిగా రావాలని వీరు కందుల దుర్గేష్‌కు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం పట్ల ఆసక్తిని కనబరిచిన మంత్రి ఉత్తరాంధ్రేతర కళారూపాలను కూడా ఆరోజు విశాఖ పంపడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

## ఆగనంపూడి పునరావాస కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

### ఈపీడీసీఎల్ఎస్ ఈఈకి అందజేసిన కూటమి నాయకులు

ఆగనంపూడి, ఆగస్టు 8, ప్రభాతవార్త



ఏపీ ఈపీడీసీఎల్ ఉమ్మడి విశాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ గా నూతనంగా భాద్యతలు తీసుకున్న బి శ్యాంబాబుని అగనంపూడి కూటమి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం విశాఖ టిఎన్టి యుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి పునారావస కాలనీ లో 16గ్రామా లు ఉండి 35వేల జనాభా కలిగి ఉన్నరని విద్యుత్ సబ్‌స్టేషన్ లేక అప్రకటిత కోతలతో విద్యుత్ వోల్టేజ్ ఎచ్చుతగ్గులతో కాలనీ నివాసికులు చాలా ఇబ్బంది గురవుతున్నారని కాలనీలో ఉన్న ట్రాన్స్ఫర్స్ పురాతనగాలో వోల్టేజ్‌తో ఉన్నాయని ఈ మధ్య సర్వీసులు ఎక్కువ అవ్వటం వల్ల విద్యుత్ సరిగా సరిపోవడం లేదనిదీనివల్ల టీవీలు ఫ్రిజ్లు ఏసీలు ఇంటర్నెట్ పాడవుతున్నాయని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంగళపాలెం అగనంపూడి కాలేజీ వెనుక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యేకి కాలనీవాసులు విన్నవించుకోనగా ఆయన పునరావాస కాలనీకి ప్రత్యేక ఇండోర్ స్టేడియం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అగనంపూడి ఆర్ఈసీఎస్ సెక్షన్ కార్యాలయం ప్రాంగణంలోఏర్పాటు చేయాలని ఎస్ ఈకి లేఖ ఇవ్వడం జరిగింది. ఆ లేఖను ఎస్ఈజి శ్యాంబాబుకి ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనకాపల్లి డివిజన్ ఈఈ కె చంద్రశేఖర్, జనసేన పార్టీ తరపున మోటూరు వెంకటరమణ విందుల నారాయణరావు మజ్జి శ్రీనివాసరావు బిజెపి తరపునకోసూరి తాతారావు పాల్గొన్నారు.



## తల్లి ముర్రిపాలలో రోగ నిరోధకశక్తి : భారీ ర్యాలీ ప్రతిజ్ఞ

రాజవొమ్మంగి, అగస్టు 8, ప్రభాతవార్త

తల్లి ముర్రిపాలలో రోగ నిరోదకశక్తి ఉంటుందని రాజవొమ్మంగి సిడిపిఓ ఎల్.దేవమణి అన్నారు. రాజవొమ్మంగి గ్రామ సచివాలయ ప్రక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రం వద్ద తల్లి పాలు వారోత్స వాల కార్యక్రమం సూపర్‌వైజర్ అరుణలత అధ్యక్షతన నిర్వహించారు. సిడిపిఓ దేవమణి మాట్లాడుతూ తల్లి కాన్పు అయిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వలన రోగ నిరోధకశక్తి పెరుగు తుందని అన్నారు. ఆరునెలలు వరకూ తల్లిపాలను మాత్రమేపట్టించాలన్నారు. తదుపరి రెండు సంవత్స రాల వరకూ పాలను కొనసాగిస్తూ బాటు అనుబంద పోషకాహారాన్ని కొనసాగించాలన్నారు. ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించడమే మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ లక్ష్యమని అన్నారు. అనంతరం ర్యాలీ మెయిన్‌రోడ్డు మీదుగాఅల్లూరి జంక్షన్ వరకూ నిర్వహించి అక్కడ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ ఎల్.దేవ మణి, సూపర్‌వైజర్ అరుణలత, వర్కర్లు కలింకోట వెంకటలక్ష్మి, చిన్ని కుమారి, నూకరత్నం, సుంద రమ్మ, రమణి, లక్ష్మి, గౌరీపార్వతి, ఎర్రయ్యమ్మ, నర్సి వేణి, హెల్పరు భవాని, మహిళా పోలీసు విజయ కుమారి, ఎఎన్ఎమ్ సత్యవతి, గర్భవతులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రాజవొమ్మంగి, అగస్టు 8, ప్రభాతవార్త

ఈనెల 12 తేదీన రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సమావేశం యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావుతెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు.

### 17న విద్యాకమిటీ ఎన్నికలు : ఎంఇఓ కె.వి.వి.సత్యనారాయణదొర

17న అన్ని పాఠశాలల విద్యాకమిటీ ఎన్నికలు జరుగుతాయని ఎంఇఓ.1 కె.వి.వి.సత్యనారాయణదొర పేర్కొన్నారు. 8న ఓటర్ల లిస్టు ప్రకటించాలి. 12 తేదీన ఓటర్లును పిలిచి అర్హాలను నిర్ధారించాలి. 17న 7గం.లు నుండి మధ్యాహ్నం ఒంటి గంటలోపు సభ్యులను ఎన్నుకోవాలి. ఒంటి గంటన్నరకు సభ్యులు చైర్మన్, వైస్‌చైర్మన్‌ను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్నికైనవారి సమావేశం ఉంటుందన్నారు.

## కథలు చెప్పితే వినను..

పాడేరు. ఆగస్టు 8, ప్రభాతవార్త

విద్యుర్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంఇఓలు, ఎటిడబ్ల్యూలతో గురువారం సమావేశం నిర్వహించారు. చింతూరు రంపచోడవరం అధికారులతో పర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ ఎనోల్ చేసి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఆధార్ లేదని కథలు చెబితే ఉపేక్షించనని హెచ్చరించారు. ఎంఇఓలు తప్పని సరిగా పాఠశాలలు తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలన్నారు ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండా భినామీ ఉపాధ్యాయులతో నడిపిస్తే ఎంఇఓలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండు నెలలైనా ఎన్‌రోల్మెంట్ పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాల వారీగా ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ఎంఇఓలను ప్రశ్నించారు. దగ్గరలో ఎక్కడ నెట్ వర్కు అందుబాటులో ఉంటే అక్కడకు వెళ్లి ఫేషియల్ అటెండెన్సు వేసి పాఠశాలకు హాజరు కావాలన్నారు. ఈనెల 17పాఠశాల విద్యకమిటీలు ఎన్నికలు నిర్వహించి వెంటనే కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించాలని సూచించారు. 18వ తేదీ నుంచి పాఠశాలలో తాగునీరు విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.2.5కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యా యులు పాఠ్యప్రణాళికలు తయారు చేసి అమలుచేయాలన్నారు. విద్యార్థులకు కనీసం చదవటం, రాయడం రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎంఇలు హెడ్ క్వార్టరులో కూర్చుంటే కుదరదని విద్యాప్రమాణాలు పర్యవేక్షించాలని చెప్పారు మధ్యాహ్నం భోజన పథకాన్ని పక్కా అమలు చేసి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ విద్యార్థులకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మండాలాల ఎం బ్రహ్మాజీరావు కొండలరావు 11లు ఎటిడబ్ల్యూ ఓలు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ వారి వాక్‌థాన్

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఇండియన్ బ్యాంక్ వారి 118వ వ్యవస్థాపక దినోత్స వ వేడుకలను పురష్కరించుకుని డిపాజిట్ల సమీకరణ కొరకు ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్‌కుమార్ పుర్బే ప్రారంభించారు. ఈ వాక్‌థాన్ కార్యక్రమంలో స్థానిక ఇండియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు, సిబ్బంది పాల్గొని బ్యాంక్ సేవలను, బ్యాంక్ నందు లభిస్తున్న వివిధ రకాల డిపాజిట్లు వగైరాకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందచేశారు. డిపాజిట్ల గురించి వివరించారు. ఈసందర్భంగా బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ పుర్బే మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ పూర్వ చరిత్రను, బ్యాంక్, జోనల్ కార్యాలయం సామాజిక బాధ్యతలో భాగంగా చేపట్టిన మొక్కలు నాటటం వంటి కార్యక్రమాలు గురించి వివరించారు. ఖాతాదారుల అవసరాలకు ఆర్థిక సహాయం అందించుటకు మద్దతును ఉత్తమ పెట్టుబడి మార్గాలను కల్పించుటలో ఇండియన్ బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం బ్యాంక్ అమలు చేస్తున్న ఆకర్షనీయమైన వడ్డీ రేట్లతో అందిస్తున్న డిపాజిట్ పథకాలు గురించి వివరించారు. ఈ వాక్‌థాన్ కార్యక్రమం చాలా గొప్పగా నిర్వహించామని ఈకార్యక్రమంలో సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని సహకరించడం ఎంతో ప్రోత్సా హకరంగా ఉంది అన్నారు.

## వైసిపి అరాచకాలే ఆ పార్టీని పాతాళానికి తొక్కాయి

### తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం ఆగస్టు 8, ప్రభాతవార్త

వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచక పనులే పాతాళానికి తొక్కేశాయని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖానించారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్‌ను తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలిసి అభినందించారు. సార్వత్రిక ఎన్నికలలో కేవలం 11 స్థానా లకే పరిమితమైన వైసిపి జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేక పోయిందని ప్రస్తావించారు. వైసిపిని నమ్ముకుని తన ఆస్తులను కూడా అమ్ముకున్న వంశీకృష్ణశ్రీనివాస్ యాదవ్‌కు జీవీఎంసీ మేయర్ స్థానం ఇస్తానని చెప్పి ఉన్న కసి ఆక్రోసంతోనే వైసిపి పతనమైందన్నారు. వైసిపికి చెందిన కార్పొరేటర్లు కూటమిలో చేరడం అనుకూలంగా ఓటు వేయడం వెనక వంశీ అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని ఆయన తెలిపారు. ఈ పరిస్థితులలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా వైసీపీ ఘోర పరాభావం తప్పదని జోస్యం చెప్పారు. ఇప్పటికైనా ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల అభ్యర్ధిగా వైసిపి తరుపునుంచి బరిలోకి దిగిన బొత్స ఘోర ఓటమికి ముందే పోటీ నుంచి తప్పుకోవాలని సూచించారు.




## గణాత్మక రసాయన శాస్త్రంపై గీతంలో కోర్సు

విశాఖపట్నం, ఆగస్టు 8,ప్రభాతవార్త

రసాయన శాస్త్రంలో అణువులు, పదార్థ నిర్మాణం వాటి గుణాలను కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి ఖచ్చితంగా లెక్కిం చడానికి ఉపయోగపడే గణాత్మక రసాయనశాస్త్రం నైపుణ్యా లపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆప సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సర్టిఫికేట్ కోర్సు ను ఇన్‌చార్జి వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ప్రారంభించారు. రసాయన శాస్త్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యంగా క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో పదార్థ విజ్ఞానం రసాయన సంకలనాలను అర్థం చేసు కోవడంలో కంప్యూటేషనల్ టెక్నిక్‌లు పరిశోధకులకు ఉపయోగ పడుతున్నాయన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ క్వాంటమ్ కెమిస్ట్రికి ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో గణాత్మక రసాయన శాస్త్రంలో విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రాసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్‌వీఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో కంప్యుటేషనల్ టెక్నిక్ అవసారానిన గుర్తించి కెమ్‌డ్రా, గుస్సైన్, ఫోర్ట్రాన్ వంటి అంశాల ఆధారంగా సర్టిఫికేట్ కోర్సు ను రూపొందించామన్నారు. కోర్సు కోఆర్డినేటర్‌లు డా.అనిక్‌సేన్, డా.రాహుల్ శుక్లా పాల్గొన్నారు.


## స్టాండింగ్ కమిటి సభ్యుడు బొమ్మిడి రమణకు విజయోత్సవ అభినందనలు

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలో గల 90వ వార్డు కార్పొ రేటర్ బొమ్మిడిరమణ స్టాండింగ్‌కమిటి సభ్యులుగా ఎన్నికైన సందర్భంను పురస్కరించుకుని కార్య కర్తలు, అభిమానులు రమణకు కేక్ కట్‌చేసి అభినందనలు తెలియచేసారు. బొమ్మిడి సత్య నారాయణ మాట్లాడుతూ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు ఆశీస్సు లతో ఈరోజు నేను జివిఎంసి స్టాండింగ్ కమిటికి ఎన్నికవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్డీఎ కూటమి ప్రభుత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సేవచేసే విధంగా ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటానని, నాకు మరింత భాధ్యత పెరింగిందన్నారు. విశాఖజిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవపైడిరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే గణబాబు ఆశీస్సు లతో మా కార్పొరేటర్‌కు భాధ్యతగల పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వార్డుప్రజలకు అందుబాటులో ఉండాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు.

## గీతంలో టిసిఎస్ అగ్రశ్రేణి నిపుణులు



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ప్రముఖ ప్రపంచ శ్రేణి ఐటి సంస్థ టాటా కన్స ల్టెన్సి సర్వీసెస్ (టిసిఎస్) గ్లోబల్ అధిపతి, సంస్థ సీనియర్ ఉపాధ్యక్షులు జి సుధాకర్, మానవ వనరుల విభాగం అధి పతి శ్రీరామ్ జోషి గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు టిసిఎస్ సంస్థకు గీతంతో ఉన్న దీర్ఘకాల అనుబంధం దృష్ట్యా విద్యా ర్థులతో ప్రత్యేకంగా వారు సమావేశం అయ్యారు. టిసిఎస్ లీడర్‌షిప్ కనెక్ట్ పేరిట జరిగిన కార్యక్రమంలో వారు ఇంజనీరింగ, ఎంబిఎ తదితర కోర్సు లు అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా ఐటి, వాణిజ్యరంగాలలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. టిసిఎస్ సంస్థ ప్రస్తుత పోటీ వాతావరణంలో సవాళ్ళను స్వీకరించి ఎలా ఎదుగుతోంది వివరించారు. కనైపుణ్యాలను పెంచుకోవలసిందిగా విద్యార్థులు సూచించారు. కార్యక్రమంలో భాగంగా టిసిఎస్ నిపుణులు గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాపి, పప్పులతో సమావేశం అయి సంయుక్తంగా కోర్సు ల రూపకల్పన తదితర అంశాలను చర్చించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ విభాగం అధిపతి డాక్టర్ కెవి ఉమాదేవి, డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజుల, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, గీతం రీసెర్చి అండ్ ఇన్నోవేషన్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి రవికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ వినియోగదారులతో ఇ-కామర్స్ మీషో

ఆరిలోవ, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ మీషో తన స్మార్ట్ షాపర్ రిపోర్ట్ యొక్క మొదటి ఎడి షన్‌ను విడుదల చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. 2024లో దేశంలోని డైనమిక్ ఆన్‌లైన్ షాపింగ్ ట్రెండ్‌ల సమగ్ర విశ్లేషణ ను అందిస్తోందని ఈ నివేదిక మారుతున్న అలవాట్లను అన్వేషిస్తుందని, మాస్ కస్టమర్ల అభిరుచులు, ప్రస్తుతం ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే జనాభాలో 80శాతం ఉన్నారని, గత 9 ఏళ్ళుగా, మీషో దేశవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు ఇ-కామర్స్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు.

## పుష్ప సినిమా తరహాలో గంజాయి అక్రమ రవాణా



సాలూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ఒరిస్సా రాష్ట్రం నుంచి సాలూరు మీదుగా నిషేదిత గంజాయి అక్రమ రవాణా పోలీసుశాఖ కళ్లు గప్పి ఆ మధ్య వచ్చిన పుష్ప సినిమాలో ఎర్రచంద్రనం స్మగ్లింగ్ ఏ తరహాలో తరలిస్తారో అదేవిధంగా గంజాయి రవాణా చేస్తుండగా వాహనంతో పాటుగా ఒక వ్యక్తి పోలీసులకు బుక్ అయిపోయాడు. ఇంకా వివరాల్లోకి వెళితే సాలూరు రూరల్ పోలీస్టేషన్‌లో గురువారం ఎఎస్పీ సునీల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మండలంలో బాగువలస సరిహద్దులో యుపి 32 ఎఫ్ ఎక్స్ బలోరా వాహనంతో గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా వ్యక్తిని అరెస్టు చేశామని తెలిపారు. వాహనంలో ఉన్న 87.29 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకుని బలోరాను సీజ్ చేశామన్నారు. ప్రాథమిక విచారణంలో గంజాయిని బీహారికు చేరవేస్తున్నట్లు డ్రైవర్ బలధర్‌సింగ్ తెలియజేశాడని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అలాగే సిఐ బాలకృష్ణ, ఎస్ఐ వెంకటరమణ, సిబ్బందిని ఎఎస్పీ సునీల్ సియోరన్ అభినందించారు.

## జెఎన్టీయులో చట్ట వ్యతిరేక బదిలీలు



విజయనగరం, ఆగస్టు 8 ప్రభాతవార్త ప్రతినిధి :

మహాకవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు పేరిట ఎంతో ప్రతిష్టాత్మకంగా 2021లో నెలకొల్పిన జెఎన్టీయు గురజాడ విశ్వవిద్యాలయం గత వైకాపా ప్రభుత్వం చర్యలతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. జెఎన్టీయు కాకినాడకి అనుబంద కళాశాలగా ఉన్నటువంటి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విజయనగరం యూనివర్సిటీ హోదా కల్పిస్తూ గ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ యాక్ట్ నెంబర్ 30 ఆఫ్ 2008ను సవరణ చేసి జెన్టీయు అమెండ్మెంట్ యాక్ట్ 22 ఆఫ్ 2021 ద్వాఆర జెఎన్టీయు జీవీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, పేరుకి విశ్వ విద్యాలయం అయితే ఏర్పాటు చేశారు గాని దానికి సమకూర్చాల్సిన నిధులు, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు ఏమీ చేపట్టకుండా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ విశ్వా విద్యాలయానికి కావాల్సిన వసతులు సమకూర్చకపోగా అక్కడ నియమితులైనటువంటి బోధన, బోదనేతర సిబ్బందిని చట్ట వ్యతిరేక బదిలీలు చేశారని ఆరోపించారు. ఈ చట్ట వ్యతిరేక బదిలీల వ్యవహారంపై ప్రభుత్వం పెద్దలు, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించి వెనుకబడిన ఉత్తరాంధ్రలో స్థాపించబడిన ప్రతిష్టాత్మక జెఎన్టీయుజీవి విశ్వవిద్యాలయంలో చదువుతున్న వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్‌కు న్యాయం చేకూర్చి విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రతిభకు పట్టం.. సేవలకు గుర్తింపు..



గరివిడి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తూ వృత్తికి న్యాయం చేయడమే కాకుండా నిరంతరం దివ్యాంగ విద్యార్థుల సేవలో తరిస్తూ అధికారులు మన్ననలను, ప్రజల అభిమానాన్ని చూరగొన్న గరివిడికి చెంఇన ఉప్పు మహేశ్వరి (లీల) సేవలు చిరస్మరణీయమని నిరుపేద వికలాంగు విద్యార్థులను అక్కున చేర్చుకుని వారి ప్రత్యేక పాఠశాలలో చేర్పించి విద్యాబుద్దులు నేర్పించడంలో మహేశ్వరి సేవలు నిరూపమానం. సేవే పరమావధిగా భావించి దివ్యాంగ విద్యార్థుల సపేవలో తరించే గరివిడికి చెందిన ఉప్పు మహేశ్వరికి సావిత్రిబాయిపూలే అవార్డు లభించింది. ఆ అవార్డు బీమునిపట్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా స్వీకరించారు. గరివిడికి చెందిన మహేశ్వరి పాలకొండలో స్పెషల్ ఎడ్యుకేటర్‌గా విధులు నిర్వహిస్తూ వికలాగ విద్యార్థులకు అత్యున్నత సేవలు అందివ్వడంలో ఈ పురస్కాం లభించింది. పలువురు మహేశ్వరిని అభినందించారు.

## ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు



బలిజిపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలోని 49 ఎస్ఎంసిలకు ఎన్నికలు పూర్తయ్యాయి. బలిజిపేట మండలంలో 56 స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీల ఎన్నికలకు సంబందించి 49 స్కూల్ కమిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు మండల ఎంఈఓ సామల సింహచలం తెలిపారు. స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీల ఎన్నికలు నిర్వహించేందుకు తగిన సంఖ్యలో కోరం లేకపోవడం తదితర కారణాల వల్ల ఏడు పాఠశాలలో నిలిచినట్లు తెలిపారు.

జగన్నాథపురం ఎంపిపి పాఠశాలకు

## విద్యా కమిటీ చైర్మన్‌గా కందివలస ఏకగ్రీవ ఎన్నిక



మెంటాడ, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మెంటాడ మండలంలో జగన్నాథపురం గ్రామ పంచాయతీలో ఎంపిపి పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కందివలస ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ ఎర్రగడ్డ గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రమేష్, టీడీపీ పార్టీ కార్యకర్త ఎర్రగడ్ర రాధ, గుమ్మిడి తిరుపతి, ప్రసాద్, కిరణ్, పెంటయ్య విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకే గ్రామ సందర్శన



దత్తిరాజేరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :

దత్తిరాజేరు గ్రామస్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకే గ్రామ సందర్శన ముఖ్య ఉద్దేశ్యమని నోడల్ అధికారి జోసప్ అన్నారు. మండలంలోని చినకాద గ్రామంలో అధికారులతో ప్రత్యేక నోడ్ అధికారి వెళ్ళగా ఎంపిడివో చంద్రకుమారి, తహశీల్దార్ విజయబాస్కర్ ఆధ్వర్యంలో గురువారం అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామ సమస్యలు ఉంటే తెలియజేయాలని ఎంపిడివో సూచించారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాన్ని మధ్యాహ్న భోజన వంటలు, రేషన్ డిపోను సందర్శించారు. రికార్డులు పిల్లల హాజరు పిల్లలకు వండిప ఎట్టి భోజనాలను తనిఖీ చేశారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు టీడీపీ వైసిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు



మెరకముడిదాం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న 73 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల విద్యాకమిటీ ఎన్నికలకు 55 పాఠశాలలు స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. 13 పాఠశాలలకు ఎన్నికలవ్వగా ఐదు పాఠశాలలు కోరం లేక వాయిదా పడ్డాయి. కోరం లేక వాయిదా పడిన పాఠవాలలో శాతంవలస ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉత్తరావల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల బీమవరం ప్రాథమిక పాఠశాల ఉన్నాయి. ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు బుధరాయవలస ఎస్ఐ బి.లోకేశ్వర్ ఆధ్వర్యంలో సిబ్బంది పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రత్యేక అధికారి శ్రీధర్‌రాజు, మండల రెవెన్యూ తహాశీల్దార్ ఆజురఫీజాన్, మండల అభివృద్ధి అధికారిణి పావని, ఉప తహాశీల్దార్ గిరిధర్, మండల విద్యాశాఖాధికారు చంద్రశేఖర్, దర్మశ్రీ పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన పేరెంట్స్ కమిటీ ఎన్నిక



బాడంగి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

స్థానిక జడ్పీ పాఠశాలలో గురువారం పేరెంట్స్ కమిటీ ఎన్నిక హెచ్ఎం దత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు అందరూ తరగతి వారీ తరగతికి ముగ్గురు చొప్పున 24 మంది సభ్యులను ఎన్నికైన సభ్యుల నుంచి చైర్మన్‌గొ బొమ్మి భారతి బాడంగి గ్రామం వైస్ చైర్మన్‌గా పైల సూర్యనారాయణ పిన్నివలస గ్రామం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల జరిగిన తీరును ఎంపిడిఓ ఆంజనేయులు, ఎంఈఓ లక్ష్మణదొర పరిశీలించారు.

ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు..

## 53 పాఠశాలల్లో ఏకగ్రీవం.. రెండు వాయిదా




గజపతినగరం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలో గురువారం స్కూల్ మేనేజ్‌మెంటు కమిటి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో 42 ప్రాదమిక, 5 ప్రాథమికోన్నత , 8 ఉన్నత పాశ్శాలలను కలిపి మొత్తం 55 పాఠశాలల్లో ఎన్నికలు జరగ్గా 53 పాఠశాలల్లో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రామన్నపేట ప్రాథమిక పాఠశాల, కెంగువ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్నికలు కోరం చాలని కారణంగా వాయిదా వేశారు. రామన్నపేటలో నాలుగో తరగతిలో కోరం చాలకపోగా, కెంగువ పాఠశాలలో 3,8 తరగతులకు కోరం లేని కారణంగా అక్కడ ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరరావు, ప్రసాద్ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మండలంలోని ఎస్ఎంసి ఎన్నికలను మండల విద్యాశాఖాధికారులు ఎస్.విమలమ్మ, సాయిచక్రధర్ పర్యవేక్షించారు. ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు ఈ ఎన్నికల ప్రక్రియ కొనసాగింది.

## దత్తిరాజేరు మండలంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు



దత్తిరాజేరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలోని స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీ ఎన్నికలను ఉపాధ్యాయులు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలోని 67 పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించగా 61 పాఠశాలలో ఎన్నికలు పూర్తయ్యాయని మిగతా ఆరు పాఠశాలలు ఎన్నికలు వాఇదా పడినట్లు ఎంఈఓ వెంకట్రావు తెలిపారు. చినకాద రెండు స్కూల్, ఎం.లింగాలవలస, పెదకాద, పాచలవలస, వంగర ఒక్కొక్క ప్రాథమిక పాఠశాలలో ఎన్నికల వాయిదా పడ్డాయన్నారు. దత్తిరాజేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వైసిపి అభ్యర్థి సాకేటి మంగ ఏకగ్రీవంకాగా కేజిబివీ పాఠశాల టీడీపీ తరపున పెందుర్తి పైడిరాజు ఏకగ్రీవం ఎన్నికైనట్లు తెలిపారు. గురుకుల పాఠశాల మోడల్ స్కూల్ గడసాం పెదమానాపురం మరడాం దత్తి, రామచంద్రపురం కె.కృష్ణాపురం, జడ్పీ హైస్కూల్‌లో టీడీపీ తరపున స్కూల్ చైర్మన్‌గా ఏకగ్రీవం అయ్యారని తెలిపారు.

## ఎస్ఎంసి చైర్మన్‌గా కోన ఈశ్వరరావు ఎన్నిక



మక్కువ, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్‌గా కోన ఈశ్వరరావ, మునక్కాయ వలస ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్‌గా సిస్టు భారతిని విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. మండలంలోని మొత్తం 85 పాఠశాలలలో ఈ ఎన్నిక జరగగా అధికశాతం ఎంఎంసి చైర్మన్‌లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలుపొందారు. జిల్లా పరిషత్ పాఠశాలలో శంబర్, ఎ.వెంకంపేట పాఠశాలల్లో తెలుగుదేశంపార్టీ బలపరిచిన అభ్యర్థులు చైర్మన్‌లుగా ఎన్నుకోబడ్డారు. మండలంలో ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా ఎటువంటి తగాదాలు లేకుండా జరిగాయి.

## 62 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు

చీపురుపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలో 67 పాఠశాలలకు గాను 62 పాఠశాల స్కూల్ మేనేజర్‌మెంటు కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయని మండల విద్యాశాఖాధికారి బూసి నాయుడు తెలిపారు. 67 పాఠశాలలకు గాను గురవారం ఉదయం 62 పాఠశాలకు కోరం సక్రమంగా ఉండటంతో ఎన్నికలు పూర్తి చేశామని ఎంఈఓ తెఇపారు. మండలంలోని చీపు8రుప్లిఓ బాలుర ఉన్నత పాఠశా చీపురుపల్లి బాలికోన్నత పాఠశాల, రామలింగాపురం, ఆర్జివలస, గుణిదాం పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం కాగా కోరం లేక పోవడంతో నిర్ణీత సమయం వరకకు వేచి చేసే కోరం రాకపోవడం వలన ఎన్నిక వాయిదా వేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. ఈ ఎన్నికలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం మెరుగుకు ప్రజలు సహకరించాలి



### - మున్సిపల్ ఆర్‌డి నాగరాజు

నెల్లిమర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త :

నగర పంచాయితీలో పారిశుద్య పరిస్థితుల మెరుగుకు ప్రజలు సహకరించాలని పురపరిపాలన శాఖ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సంచాలకులు జి.నాగరాజు సూచించారు. ఆయన గురువారం నెల్లిమర్ల నగర పంచాయితీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరపంచాయితీలో జరుగుతున్న పారిశుద్య పనులపై ఆరా తీశారు. పారిశుద్య నిర్వహణ, తాగునీటి సరఫరా, సచివాలయ పనితీరును పరిశీలించారు. సమీక్ష సమావేశం నిర్వహించి ప్రగతిపై ఆరా తీశారు. అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను, మొయిద జంక్షన్‌లోని ప్రధాన కాలువలో ఇదివరకు తీసిక పూడికతీత పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి ఇళ్లల్లో పేరుకుపోయిన చెత్తను, రోడ్లపైన కాలువల్లోనే వేయకుండా నేరుగా పారిశుద్య సిబ్బందికి అందజేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, శానిటరీ ఇనస్పెక్టర్ డి.ఉమాభాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కురుపాంలో ఎస్ఎంసి ఎన్నికలు ఏకగ్రీవం



కురుపాం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గురువారం జరిగిన ఎన్నికల్లో కురుపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్‌పర్సన్‌గా సువ్వాన సుధారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో ఎనిమిది తరగతులకు 24 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వీరిలో సుధారాణి చైర్‌పర్సన్, ముత్త సూర్యనారాయణ వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రధానోపాధ్యాయులు తోట శంకరరావు తెలిపారు. అలాగే ఏపి మోడల్ స్కూల్ చైర్మన్‌గా తంగుడు గౌరీశంకరరావు, వైస్ చైర్మన్ ఆకుల స్రవంతి అలాగే 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు. అలాగే ఎలిమెంటరీ పాఠశాలో శివ్వన్నపేట ఉన్నత పాఠశాలలో ఎన్నికల ఏకగ్రీవంగా జరిగాఇ. ఈ ఎన్నికల్లో విద్యార్థులు తల్లిదండ్రులు, తెలుగుదేశం నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోల రంజిత్‌కుమార్, మాజీ ఎంపిపి రమణ,మూర్తి, టీడీపీ యువజన నాయకులు చందన రామకృష్ణ, సుకేష్ చంద్ర పండా, అజిత్, ఆకుల రమేష్, చిలకలపల్లి వెంకటరావు, కోలా చిరంజీవి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌విజికె రంగారావు 98వ జయంతి వేడుకలు

బొబ్బిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

బొబ్బిలి సంస్థానాదీసులు కుమార రాజా స్వర్గీయి ఆర్‌విజికె రంగారావు 98వ జయంతి ఉత్సవాలు ఘనంగా ఎమ్మెల్యే ఇర్‌విఎస్‌కె రంగా రావు (బేబినాయన) పూలమాలవేసి అంజిలి ఘటిం చారు. గురువారం స్థానిక స్మృతివనం వద్ద ఘణంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం తండ్రి జ్ఞాపకాలు పలువురు ఆభిమానులు కొనియాడారు. వారి జ్ఞాపకార్ధం పలువురకు అన్నదానం, ఆటలు పోటులు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. పలువురు వక్తలు మాట్లాడుతూ రంగారావు సేవలను కొనియాడారు.

## కెంబూరికి మంత్రి కొండపల్లి నివాళి



చీపురుపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత కెంబూరి రామ్మోనరావు మృతదేహం వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శ్రద్దాంజలి ఘటించారు. కెంబూరి మృతి తెలిసిన వెంటనే గురువారం మంత్రి శ్రీనివాస్ చీపురుపల్లి వెళ్ళి మృతదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంత్రి వెంట టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఇతర నాయకులు ఉన్నారు. బొబ్బిలి మాజీ ఎంపి కెంబూరి రామ్మోహనరావు మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించారు. ఇతను అందించిన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి గుమ్మిడి సంద్యారాణి, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు, సీనియర్ నాయకులు పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు సంతాపం తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## నాగరికతకు మూలపురుషులు ఆదివాసీలే



### - ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

పార్వతీపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ప్రపంచ నాగరికతకు మూలపురుషులు ఆదవాసీలేనని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. అంతటి ప్రాధాన్యతను ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ప్రారంభం కావడం ఎంతో ఆనందాన్ని నింపిందన్నారు. రేపు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముందు రోజు అడవితల్లికి పూజలు చేసి ఆదివాసి దినోత్సవానికి ఆహ్వానించడం జరిగిందని అందులో బాగస్వామి కావడం ఆనందదాయకమని ఎమ్మెల్యే అన్నారు. పార్వతీపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆదివాసీలతో కలిసి సందడిగా ఐటిడిఎకి చేరుకున్న ఎమ్మెల్యే అక్కడ అడవి తల్లికి పివో మాధవతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి చూపనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు తదితర సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు. గిరిజనుల సంతోషమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పివో మాదవన్ గిరిజన నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాచిపెంట జడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా యడ్ల



పాచిపెంట, ఆగస్టు 8 ప్రభాతవార్త :

పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా యడ్ల రమేష్ ఎన్నికయ్యారు. గురువారం నాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మూడోతరగతి నుంచి పదోతరగతి వరకు విద్యాకమిటీ ఎన్నికలు నిర్వహించగా, తెలుగుదేశంపార్టీ మద్దతు దారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పి.ప్రసాద్ ప్రతిపాదించిన రమేష్‌ను మిగతా డైరెక్టర్లు అంతా కలిసి ఎన్నుకున్నారు. తెలుగుదేశం మద్దతు దారులకు వైసిపి అనుకూల వ్యక్తుల నుంచి ఎటువంటి పోటీ లేకపోవడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాఇ. తెలుగుదేశం పార్టీ నుంచి ప్రతిపాదించిన వ్యక్తులు అంతా ఎన్నిక కావడంతో వారందరికీ ప్రధానోపాధ్యాయులు ఎన్నికల్లో గెలిచినట్లు దృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ హైస్కూల్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. మండలంలో పాచిపెంట పాంచాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశ్శాలలో జరిగిన కమిటీ ఎన్నికల్లో కూడా టీడీపీ అభ్యర్థిని దండి వరలక్ష్మి గెలుపొందినట్లు పంచాయతీ సర్పంచ్ యుగంధర్ తెలిపారు. వరలక్ష్మిని 17 మంది డైరెక్టర్లు పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహణ : ఎంవిఐ



మక్కువ, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రహదారి భద్రతపై విద్యార్థులకు సాలూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఎస్ ప్రసాద్ అగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వాహనాలు నడిపేవారు నిబంధనలు మేరకు హెల్మెట్‌ను ధరించాలని అతివేగం ప్రమాదకరమని, సీట్ బెల్ట్ ధరించాలని ఆన సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగిన గంటలోపు ఆసుపత్రికి తీసుకెళ్ళకలిగితే ప్రాణాలు దక్కే అవకాశం ఎక్కువగా ఉందని ఆయన విద్యార్థులకు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.నారాయణరావు, రోడ్డు సేఫ్టీ అధికారి జూనియర్ కళాశాల సిబ్బంది, రవాణశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఆపదర్భాందువుడు గొంప కృష్ణ



శృంగవరపుకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త :

రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా మంది సంపాదన కోసం చూస్తారు ఇది అందరికీ తెలిసిందే. అయితే కొందరు రాజకీయ నాయకులు మాత్రం సంపాదనతో పాటు ప్రజలకు సేవ చేయాలనే ఒక దృక్పథంతో ఉంటారు ఆ కొందరిలో వచ్చిన వ్యక్తే గొంపకృష్ణ. ఆయన గత రెండేళ్ళ క్రితం రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఇక ఎస్.కోట నియోజకవర్గంలో గొంప కృష్ణ టీడీపీ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన చేసిన కృషికి టీడీపీ పార్టీ అదిష్టానం ముందుగా రాష్ట్ర టీడీపీ కార్యదర్గిఆ నియమించారు. తరువాత రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధిగా గొంపకు మరో హోదా దక్కింది. గొంప టీడీపీ పార్టీలో చేరినప్పటి నుంచి పదవులకు ఆశించకుండా ఒకపక్క పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోపక్క సేవా కార్యక్రమాలు నిర్వహించే వారు రైతులకు ఉచితంగా వ్యవసాయ కిట్లు పంపనీ అలాగే అగ్నిమాపక బాధితులకు ఆర్థికసాయం నిరుపేదలకు కుటుంబలకు ఆదుకోవడం ఉచిత టైలరింగ్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూనే వస్తున్నారు. ఈ విధంగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని కొట్టాం గ్రామానికి చెందిన కడమటి అప్పారావు అనే రైతు ఇటీవల బైరుబండి ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గొంప స్వయంగా అప్పారావు ఇంటికి వెళ్ళి అతనిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అప్పారావు కుటుంబానికి గొంప 80 వేలు రూపాయలు ఆర్థిక సహయాన్ని అందించారు. ఇది ఒక నిజమైన రాజకీయ నాయకుడకు ఉండాల్సిన లక్షణాలు ఏదిఏమైనా సేవా సహయ కార్యక్రమాలు చేపట్టడంలో గొంపకృష్ణ ఆయనకు ఆయనే సాటి అని చెప్పుకోక తప్పదు.

## జిల్లా ఎస్పీని కలిసిన టిడిపి నేత రవిశేఖర్



నెల్లిమర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త :

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందల్‌ను టిడిపి సీనియర్ నాయకుడు, ఆ పార్టీ విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు రవిశేఖర్ పుష్పగుచ్చం అందజేసి శుభాకంక్షలు తెలిపారు.

పబ్లిక్ నోటీసు
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC – CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.
ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన ఫిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు ఫిరాస్తి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri SANGEESA MOHAN , Gl no : 82021<br>S/O Late S.PATEL<br>Cell: 8885230320 | The property which is an extent of undivided and unspecified site of 98.88 Sq.yards in 3 items (along with joint rights in bath room construction) of house site along with RCC roofed residential building therein, in TS No.29, Ward No.4, Door No :4-3-18, Block No :3, Asst No: 1093007100, Situated at Kotha Agraharam, Vizinagaram (M), Vizianagaram District. Value: Rs. 57.06 Lakhs. |
| 2 | Sri SANGEESA SAI KISHORE ,Gl no:61390<br>S/O S.SUBBA RAO<br>Cell: 9008288121 | |
| 3. | Sri SANGEESA PRASAD Gl No :91682(A)<br>S/O S.SAMBHA MURTHY<br>Cell:9866750585 | |
| VIZIANAGARAM<br>Date: 08.07.2024 | | Branch Manager<br>M V N MURTY<br>Cell: 9281029462/8555833588 |

ప్రాథమిక రంగ మిషన్‌లో వంద రోజులు...

## సంవత్సరానికి సరిపడా లక్ష్యాలు నిర్ధారించుకోవాలి



పాతపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ప్రాథమిక రంగ మిషన్‌లో వంద రోజులు మరియు సంవత్సరానికి సరిపడా లక్ష్యాలు నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం ప్రాథమిక రంగ మిషన్‌లో ఉన్న వ్యవసాయ మరియు అనుబంధ రంగాల గ్రామస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖలో 100 రోజులకు మరియు సంవత్సరానికి సరి పడ్డట్టుగా లక్ష్యాలు నిర్ణయించుకోవాలని దానికి అనుకూలంగా గ్రామస్థాయి వరకు లక్ష్యాలు నిర్దేశించాలని జిల్లాస్థాయి అధికారులను నిర్ణయించుకోవాలని దానికి అనుకూలంగా గ్రామస్థాయి వరకు లక్ష్యాలు నిర్దేశించాలని జిల్లా అధికారులను కోరారు. వరుసగా వ్యవసాయ, ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, పశుసంవర్ధక, మత్స్య, ఫారెస్ట్ మరియు మైన్స్ శాఖ, జిల్లాస్థాయి అధికారులతో వారి వారి లక్ష్యాలను వివరించనున్నారు. ప్రతి గ్రామస్థాయి అధికారికి నిర్దేశించిన లక్ష్యాలు ఖచ్చితంగా తెలపాలని జిల్లాస్థాయి అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక అధికారి మంచు కరుణాకరరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ కృష్ణంరాజు, తహశీల్దార్ కిరణ్‌కుమార్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యా కమిటీ ఎన్నికలు



ఆముదాలవలస, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాకమిటీ ఎన్నికలు పకడ్బందీగా అధికారులు నిర్వహించారు. గురువారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా సభ్యులు ఎన్నుకుని అనంతరం కమిటీ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ఉపాధ్యాయులు ఎన్నికలు నిర్వహించారు. మున్సిపాలిటీలో రెండవ వార్డు కృష్ణాపురంలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్‌గా డాక్టర్ అంపోలు యశోదమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 13వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిగురుపల్లి సుశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొగరాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్‌గా కూన రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వంజంగిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్‌గా పొన్నాడ అరుణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం మీద మండలంలో, పట్టణంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, వీరగొట్టపు బాలమురళి, బుడుమూరు గోవిందరావు, తమ్మినేని రాజేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజాం మున్సిపల్ కార్యాలయంలో దస్త్రాలకు చెదలు



రాజాం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమస్యల నుంచి మొదలు ప్రతి ఒక్క కార్యకలాపాలకు సంబంధించిన దస్త్రాలు చాలా కీలకం. అలాంటి దస్త్రాలు విషయంలో అధికారులు అలసత్వం వహించడంతో రాజాం పురపాలక సంఘం కార్యాలయంలో దస్త్రాలు ఒక మూలకు చేరి చెదలు పట్టే పరిస్థితికి వచ్చాయి. ఈ దస్త్రాలు విషయంలో ఇంత వరకు ఏ ఒక్క అధికార కూడా పట్టించుకోలేని పరిస్థితి నెలకొందంటే అధికారుల తీరు అర్థమవుతుంది. దీనికి తోడు ఆ దస్త్రాలపై కరెంటు వైర్లు వేలాడుతున్నాయి. ఏదైనా ప్రమాదం వలన కరెంట్ షార్ట్ సర్క్యూట్ సంభవిస్తే ఆ దస్త్రాలన్నీ ఆహుతికి బూడిద అయిపోవాల్సిందే. అసలు మున్సిపల్ కార్యాలయం అంటేనే పరిశుభ్రతకు మారుపేరు. అలాంటిది రాజాం మున్సిపల్ కార్యాలయం మాత్రం దానికి భిన్నంగా మారింది. తక్షణమే ఇలాంటి కార్యాలయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే ముమ్ముందు చాలా ఇబ్బందులు తలెత్తే పరిస్థితి నెలకొంటుంది.

## దంత మినహా అన్ని చోట్ల ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు





కోటబొమ్మాళి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలో గురు వారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికలు దంత మినహా అన్ని చోట్ల ప్రశంతంగా ముగిసాయి. 106 పాఠశాలలకు గాను 103 పాఠశాలలకు ఎన్నిక జరగ్గా రామేశ్వరం, రామయ్యపేట పాఠశాలల్లో సభ్యుల కోరం సరిపోకపోవడంతో రేపు తేల్చుకుని వస్తామని పోటీదారులు వెళ్లిపోవడంతో ఎన్నిక వాయిదా పడింది. కాగా దంత గ్రామంలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుని రసభసా కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్కడ ఎన్నిక వాయిదా పడింది. ఒక సందర్భంలో వివాదం తారా స్థాయికి వెళ్లిపోవడంతో ఉపాధ్యాయులు ఫిర్యాదు మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ప్రశాంత వాతావరణం నెలకొంది.

## ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు..

- బొడ్లపాడులో కోరం లేక వాయిదా





వీరఘట్టం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

వీరఘట్టం మండలంలో గురువారం 62 పాఠశాలల్లో (ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల మరియు కేజీబీవీ) జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు గాను 61 పాఠశాలల్లో ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారులు గౌరునాయుడు, ఆనందరావు విలేకర్లకు తెలిపారు. మండల పరిషత్, ప్రాథమిక పాఠశాల బొడ్లపాడు పాఠశాలలో మాత్రం కోరం లేక ఈ ఎన్నికలు వాయిదా పడినట్లు వారు తెలిపారు. అనంతరం సమగ్ర శిక్షా అధికారుల ఆదేశాల మేరకు మళ్లీ వారు సూచించిన తేదీల్లో ఎన్నికలు నిర్వహించబడుతుందన్నారు. ఇందుకు సహకరించిన మండల తహశీల్దార్ చందక సత్యనారాయణకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంబివి సుబ్రహ్మణ్యం, సబ్ ఇన్స్పెక్టర్ ఫక్రుద్దీన్, పోలీస్ సిబ్బంది, ఓటర్లుకు, తల్లిదండ్రులకు, ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు.

**హైస్కూళ్లలో చైర్మన్‌లు వీరే :** వీరఘట్టం బాలికల హైస్కూల్ చైర్మన్‌గా కర్రి తులసి, బాలురు హైస్కూల్ చైర్మన్‌గా కర్రి మధుసూధనరావు, కంబరవలసకు కొండపల్లి ధనలక్ష్మి, నర్సిపురం గోరకు ధనవతి లక్ష్మన్నాయుడు, కత్తుల కవిటికి వి.సత్యనారాయణ, వండుకు కడగల సంతోషికుమారి, బిటివాడకు సతివాడ రమాదేవి, తెట్టంగికి వి.శ్రీనివాసరావు, నీలానగరంకు జి.మాధవరావు, తలవరంకు టి.జయప్రసాద్‌లు ఎన్నికయ్యారు. అలాగే విక్రంపురం ఎస్ఎంసి చైర్మన్‌గా పాతర్లపల్లి కామేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, నందీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



సంతకవిటి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 90శాతంకు పైగా స్కూల్ చైర్మన్‌లను టీడీపీ నాయకులు నాయకులు కైవసం చేసుకున్నారు. హైస్కూల్‌లో ఒక్క వంజరం తప్పించి మిగిలిన హైస్కూళ్లు అని కూడా టీడీపీ అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలో గోవిందపురం రెండు పాఠశాలలో గొడవలకు తలెత్తి ఆగడం జరిగింది. మిగిలిన అన్ని చోట్ల కూడా టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంతకవిటి ఎస్సై గొడవలు జరగకుండా ప్రతి పాఠశాలకు సిబ్బందిని పంపించి ఎన్నికలు సజావుగా జరిగేటట్లు చూడడం జరిగింది.

## స్కూల్ బస్సులపై ఉమ్మడి తనిఖీలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ఇటీవల ఎం.తోటూరు సత్యసాయి హైస్కూల్ బస్సు బోల్తా పడి ప్రమాదానికి గురైన సంగతి తెల్సిందే. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ అధికారులు ఒక్కసారిగా తనిఖీలు మొదలెట్టారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ, డిపీసీ ఆదేశాల మేరకు ఉమ్మడి తనిఖీలు చేపట్టారు. టౌన్ ఎస్సై సత్యన్నారాయణ, ఎంవిఐ అనిల్‌కుమార్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈదుపురం వద్ద రూరల్ ఎస్సై లక్ష్మణరావు మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వాహనాలను, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలం, మున్సి పాలిటీ పరిధిలో 16 ఉన్నత పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత, 46 ప్రాథమిక పాఠశాలలకు గాను ఎన్నికలు జరిగాయి. 27 చోట్ల ఏకగ్రీవ ఎన్నికలు జరగ్గా 41 చోట్ల ఎన్నికలు నిర్వహించారు. బాలకృష్ణాపురం పాఠశాలలో కోరం సరిపోకపోవడంతో ఎన్నికలు వాయిదా వేశారు. ఈదుపురం కంద్రవార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీ నిర్వహించగా ఇరువురికి సమాన ఓట్లు రావడంతో టై ఏర్పడింది. దీంతో హెచ్ఎం బి.రామారావు టాస్ వేయాలని సూచించగా ఇరువురు అభ్యర్థులు అంగీకరించకపోవడంతో అక్కడ ఎన్నికలు వాయిదా వేశారు. పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ డి.వైకుంఠరావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా జనసేనపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి చైర్మన్‌గా, అంబటి మందాకిని వైస్‌చైర్మన్‌గా ఎన్నికయ్యారు. రత్తకన్న మున్సిపల్ పాఠశాలలో జి.విశ్వనాధ్‌రెడ్డి విద్యాకమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

# శ్రీకాకుళం వార్త



## విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి



ఆముదాలవలస, ఆగస్టు 8 ప్రభాతవార్త :

విద్యావ్యవస్థ బలోపేతం చేసినందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చదువు ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుకోవచ్చని విద్యా ర్థులకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తానని వెల్లడించారు. కళాశాలలో సైన్స్ గ్రూపులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యా ర్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, కూన బానోజీరావు, కనితి విజయలక్ష్మిభాయ్, కూన ఆంజనేయుడు, నూకరాజు, బుడుమూరు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం పాఠశాలలో ఏకగ్రీవంగా ఎస్ఎంసి ఎన్నికలు



నరసన్నపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :

నరసన్నపేట మండలం చోడవరం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం రాజాపు దమయంతి అధ్యక్షతన తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గూర్చి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఎస్ఎంసి సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ చేతులెత్తే పద్ధతి ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో పాఠశాల చైర్మన్‌గా అడపా సంతోష్‌కుమార్ మరియు వైస్‌చైర్మన్‌గా బక్క లలితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన చైర్మన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైంది. ఈ సమావేశంలో ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పెద్దలు అడపా రజనీకాంత్, ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్, అడపా సౌమ్య, మహిళా సంఘ అధ్యక్షురాలు ఎఎన్ఎం తదితరులు హాజరయ్యారు.

## జలుమూరులో ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు



జలుమూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశాల మేరకు జలుమూరులో ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. విద్యార్థుల తల్లిదండ్రులు సభ్యులతో పాటు ఎస్ఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్‌లను ఎన్నుకున్నట్లు మండల విద్యాధికారి బి.మాధవరావు తెలిపారు. కెవీఎంజిజి హెచ్ స్కూల్ స్కూల్, కెజీబివి స్కూల్ జెడ్పీహెచ్ఎస్ లింగాలవలస పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మ న్లుగా కె.పద్మావతి, పి.లక్ష్మి, డి.కళ్యాణ్, వైస్‌చైర్మన్లుగా డి.రాజేశ్వరి, ఎస్.సరోజిని, కె.రమణ, వీరితో పాటు సభ్యులను ఎన్నుకున్నట్లు కెవిఎన్‌జిజిహెచ్ పాఠశాల హెచ్ఎం ఇప్పిలి వేణుగోపాల రావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఏ.యశోద, జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉంగటి అప్పల సూర్యనారాయణ, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, జల్లు రమణమూర్తి, జి.విశ్వనాధం, సిహెచ్ దమయంతి కుమారి, కె.చిట్టెమ్మ, కాత్యాయని, ప్రధానంగా జెడ్పీహెచ్ఎస్ లింగాలవలస ఎస్ఎంసి ఎన్నిక ఎంఈఓ బమ్మిడి మాధవరావు పరిశీలనలో జరిగింది.

## మండల విద్యాశాఖ పరిధిలో ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతం

కంచిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

కంచిలి మండల విద్యాశాఖ పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రతి పాఠశాలలో చైర్మన్, వైస్‌చైర్మన్, సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కంచిలి మండలంలో 102 పాఠశాలలో 92 పాఠశాలల్లో ఏకగ్రీవంగా, 8 పాఠశాలల్లో పోటీ ద్వారా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## శ్రీవిష్ణు ఇంజనీరింగ్ కాలేజీకి సెల్ఫ్-లాండ్రీ సర్వీస్‌ను విస్తరించిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్

అరసవిల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

విద్యార్థి జీవితాన్ని మెరుగుపరిచే తమ మిషన్ కొనసాగింపులో, భారతదేశపు ప్రీమియర్ వినియోగదారుల డ్యూరబుల్ బ్రాండ్ ఎల్‌జి ఎలక్ట్రోనిక్స్, తమ వినూత్నమైన సెల్ఫ్ లాండ్రీ సర్వీస్‌ను శ్రీవిష్ణు ఇంజనీరింగ్ కాలేజీ కోసం విడుదల చేసింది. దీనిలో భాగంగా 5 మిషన్లు ఇన్‌స్టాల్ చేసింది. గల్‌గోటియాస్ కాలేజీ, గల్ గోటియాస్ యూనివర్శిటీ, బిట్స్‌మ్ ఎన్ఐటి గోవా మొదలైన ప్రాంతాల్లో విజయవంతంగా చేసిన పరిచయంపై ఈ విస్తరణను కొనసాగించింది. కాలేజీలో కొత్త సెల్ఫ్-లాండ్రీ సదుపాయం సుమారు 5300 మంది విద్యార్థులకు సేవలు అందిస్తోంది. విద్యార్థులకు ఆచరణ సాధ్యమైన మరియు వినూత్నమైన పరిష్కారాలను తీసుకు రావడం, తమ సమయాన్ని మెరుగ్గా నిర్వహించడంలో వారికి సహాయపడటం మా లక్ష్యమని ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఎండీ హోంగ్ జు జియాన్ ఈ సందర్భంగా అన్నారు.

## దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ



ఇచ్ఛాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు బెల్లుపడ కాలనీ కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్ కుమార్ తండ్రి ఏలియా జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు వీల్ చైర్లు, పేదవారికి చీరలు పంపిణీ చేశారు. జిల్లా ఫాస్టర్స్ షిప్ ప్రెసిడెంట్ బి.వి.ఎస్.కుమార్ చేతుల మీదుగా వీటిని అందజేశారు. కార్యక్రమంలో మద్ది పాల్, గువ్వాడ దిలీప్, బండారి ప్రభుదాస్, ఉలాసి శ్యాంరెడ్డి, చుక్కాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్

నరసన్నపేట బ్రాంచ్
కేరాఫ్ : కామేశ్వరి కాంప్లెక్స్, ఎల్ఐసి ఆఫీస్ క్రింద, కాలేజ్ రోడ్డు ఎదురుగా, నరసన్నపేట, శ్రీకాకుళం - 532421

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, నరసన్నపేట బ్రాంచ్, శ్రీకాకుళం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.11-09-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, నరసన్నపేట బ్రాంచ్, శ్రీకాకుళంకు బకాయి మొత్తం ది.05-08-2024 నాటికి రూ.11,40,854/- (అక్షరాల పదకొండు లక్షల నలభై వేల ఎనిమిది వందల యాభై నాలుగు రూపాయలు మాత్రము) + తేది.06.08.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత:** 1. మెస్సర్స్ MKAR GOAT & ASEEL బృందావనం, ప్రొప్రయిటర్ : మెట్ట కూర్మారావు, సర్వే నెం.56/3, గొల్లలపాలెం గ్రామం, భీమునిపట్నం పోస్ట్ & మండలం, విశాఖపట్నం - 531163. 2. శ్రీ మెట్ట కూర్మారావు, తండ్రి. చిన్నవాడు, మెస్సర్స్ MKAR GOAT & ASEEL బృందావనం యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.4-163, పొడుగుపాడు గ్రామం, శ్రీ జగన్నాధపురం పంచాయితీ జర్జంగి, కోటబొమ్మాళి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532195.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్, శ్రీజగన్నాధపురం పంచాయితీ, పొడుగుపాడు గ్రామం, సర్వే నెం.175-16, డి.నెం.4-163 వద్ద తూర్పు నుండి పడమర 25 అ॥లు లేదా 7.62 మీ॥ల వెడల్పు మరియు ఉత్తరం నుండి దక్షిణం 55 అ॥లు లేదా 16.77 మీ॥ల పొడవు, మొత్తం 152.77 చ॥గ॥లు లేదా 128.33 చ॥మీ॥లు, దీనిలో తూర్పు నుండి పడమర 25 అ॥లు లేదా 7.62 మీ॥ల వెడల్పు మరియు ఉత్తరం నుండి దక్షిణం 55 అ॥లు లేదా 16.77 మీ॥ల పొడవు, మొత్తం 1375 చ॥అ॥లు లేదా 128.33 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్‌డ్ క్రింది అంతస్తు లేదా స్లాబ్‌డ్ ఇంటితో గల నివాస స్థలం యావత్తు ఆస్తి. **స్థలం హద్దులు : తూర్పు :** మెట్ట చిన్నవాడు గారి మిగిలిన ఖాళీ స్థలం, **దక్షిణం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** మెట్ట మల్లయ్య గారి ఖాళీ భూమి, **ఉత్తరం :** మెట్ట మల్లయ్య గారి ఖాళీ భూమి. | రూ. 19.26 లక్షలు (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.92 లక్షలు (అక్షరాల ఒక లక్షల తొంభై రెండు వేల రూపాయలు మాత్రమే) | 11-09-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB30403897260 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.10.09.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 05-08-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

Scan For Document | Scan For E-Auction Website | Scan For Indian Bank Tenders | Scan For Image of Property - 1 | Scan For Image of Property - 2 | Scan For Video of Property



ఇండియన్ బ్యాంక్

ఉమెన్స్ కాలేజ్ రోడ్డు బ్రాంచ్
ప్లాట్ నెం.11, టి.ఎస్.నెం.44-1, ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా, ఉమెన్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం జిల్లా - 532001

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, ఉమెన్స్ కాలేజ్ రోడ్డు బ్రాంచ్, శ్రీకాకుళం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.11-09-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, ఉమెన్స్ కాలేజ్ రోడ్డు బ్రాంచ్, శ్రీకాకుళంకు బకాయి మొత్తం ది.05-08-2024 నాటికి రూ.38,78,692/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల డెబ్భై ఎనిమిది వేల ఆరు వందల తొంభై రెండు రూపాయలు మాత్రము) + తేది.06.08.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత:** శ్రీ తంగుడు రవి కుమార్ (మెస్సర్స్ శ్రీ ఎలక్ట్రికల్ వరల్డ్ యొక్క ఋణగ్రహీత, మేనేజింగ్ పార్ట్‌నర్), తండ్రి : మోహనరావు, ఇంటి నెం.14-54-57, ఎమ్ఐజి-127, ఎపిహెచ్‌బి కాలని, శ్రీకాకుళం - 532001. శ్రీమతి తంగుడు నీరజ (మెస్సర్స్ శ్రీ ఎలక్ట్రికల్ వరల్డ్ యొక్క సహ-ఋణగ్రహీత, పార్ట్‌నర్), భర్త : రవి కుమార్, ఇంటి నెం.14-54-57, ఎమ్ఐజి-127, ఎపిహెచ్‌బి కాలనీ, శ్రీకాకుళం - 532001.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| 1. ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, హిరమండలం సబ్ డివిజన్, కొత్తూరు మండలం, అలికం నుండి బత్తిలి పోవు రోడ్డు ప్రక్కన, పారపురం రెవెన్యూ గ్రామం, గునభద్ర పంచాయితీ, డి.నెం.1-4-236 దగ్గర, సర్వే నెం.93-1, 93-2ఎ, ప్లాట్ నెం.211 & 212 వద్ద 166.6 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.213 ఖాళీ స్థలం, **పడమర :** ప్లాట్ నెం. 210 ఖాళీ స్థలం, **ఉత్తరం :** లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.191,192. **ఈ ఐటమ్ రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.450/2019, తేది.25.03.2019, గునభద్ర ఎస్ఆర్ఓ ప్రకారం కలదు.** 2. ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, హిరమండలం సబ్ డివిజన్, కొత్తూరు మండలం, అలికం నుండి బత్తిలి పోవు రోడ్డు ప్రక్కన, పారపురం రెవెన్యూ గ్రామం, గునభద్ర పంచాయితీ, డి.నెం.1-4-236 దగ్గర, సర్వే నెం.93-1, 93-2ఎ, ప్లాట్ నెం.213 & 214 వద్ద 166.6 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.215 ఖాళీ స్థలం, **పడమర :** ప్లాట్ నెం. 212 ఖాళీ స్థలం, **ఉత్తరం :** లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.191,192. **ఈ ఐటమ్ రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.449/2019, తేది.25.03.2019, గునభద్ర ఎస్ఆర్ఓ ప్రకారం కలదు.** | రూ. 36,00,000/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) | రూ. 3,60,000/- (అక్షరాల మూడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) | 11-09-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB6753395420 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.10.09.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 05-08-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

Scan For Document | Scan For E-Auction Website | Scan For Indian Bank Tenders | Scan For Image of Property - 1 | Scan For Image of Property - 2 | Scan For Video of Property

9-8pg10exHMNWJQE.qxd OK:9-8pg10exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1






# దూసుకుపోతున్న రెజ్లర్ సెహ్రావత్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ పురుషుల రెజ్లింగ్ విభాగంలో భారత్ దూసుకుపోతోంది. పురుషుల 57 కేజీ ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్ రెజ్లర్ అమన్ సెహ్రావత్ సెమీఫైనల్‌కు చేరాడు. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సెహ్రావత్ అల్బేనియాకు చెందిన జెలీమ్ ఖాన్ అబాకరోవ్‌పై 12'0 తేడాతో విజయం సాధించాడు. గురు వారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగే సెమీ ఫైనల్‌లో సెహ్రావత్ జపాన్‌కు చెందిన రె హిగుచితో తలపడనున్నాడు. ఈ బౌట్‌లో సెహ్రావత్ గెలిస్తే భారత్‌కు మరో పతకం ఖాయమవు తుంది. అంతకు ముందు గురువారం మధ్యాహ్నం జరిగిన ప్రీ క్వార్టర్స్ ఫైనల్లో సెహ్రావత్ ఉత్తర మాసదోనియాకు చెందిన వ్లాదిమిర్ ఎగొరొవ్‌పై 10-0 తేడాతో గెలుపుసాధించాడు. ఏకపక్షంగా సాగిన ఈ బౌట్‌లో సెహ్రావత్ ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చలాయించాడు. ఈ నేపథ్యంలో సాయంత్రం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో సెహ్రావత్ జొలీఖాన్ అబాకరవ్‌తో తలపడి సెమీస్‌కు చేరాడు.

**లిఫ్టింగ్‌లో తృటిలో చేజారిన కాంస్యం**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం తృటిలో చేజారింది. మహిళల 49 కిలోల విభాగంలో బరిలోకి దిగిన భారత్ స్టార్ లిఫ్టర్ మీరాబాయిచాను కిలో తేడాతో కాంస్య పతకాన్ని కోల్పోయింది. ఆద్యాంతం ఆసక్తి కరంగా సాగిన పోరులో మణిపూర్ మణిపూస మీరాబాయి 199 కిలోలతో నాలుగో స్థానంలో నిలిచింది. స్నాచ్‌లో 88 కిలోలు ఎత్తిన మీరా క్లీన్ అండ్ జర్క్‌లో 111 కిలోలతో మొత్తంగా 199 కిలోల బరువును ఎత్తింది. గత టోక్యో ఒలిపిక్స్‌లో రజత పతకంతో మెరిసిన మీరాబాయి ఈ సారి నిరాశ పరిచింది. క్లీన్ అండ్ జర్క్ తొలి ప్రయత్నంలో 111 కిలోలు ఎత్తడంలో విఫమైన మీరా, రెండో ప్రయత్నంలో సఫలమైంది. అయితే మూడో ప్రయత్నంలో 114 కిలోలు ఎత్తడంలో విఫలమై పతక అవకాశాన్ని చేజార్చుకుంది. ఇదే పోటీలో చైనాకు చెందిన డిఫెండింగ్ ఛాంపియన్ హౌ జిహుయి 206 కిలోలు ఎత్తి ఒలింపిక్ రికార్డుతో పసిడి పతకంతో మెరిసింది. రొమేనియాకు చెందిన మిహేల్ వాలెంటీనా 205 కిలోలు, థాయ్‌లాండ్‌కు చెందిన సురోచనా 200 కిలోలు ఎత్తి వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మొత్తంగా భారత్‌కు మరోమారు నాలుగో స్థానంతో మరో పతకాన్ని కోల్పోయింది.

## పతకంపైనే భారీ ఆశలు

### లిఫ్టర్ మీరాబాయి ఓటమితో కాంస్యం మిస్

### ప్రిక్వార్టర్స్‌లో నిరాశ పరిచిన అంశు మాలిక్

**ప్రికార్వర్టర్స్‌లో అంశు మాలిక్ పరాజయం**

మహిళల 57 కేజీల ప్రిక్వార్టర్టర్స్‌లో అంశు మాలిక్ నిరాశపర్చింది, 2-7 తేడాతో అమెరికాకు చెందిన హెలెన్ లూయిస్ చేతిలో ఓటమి చవిచూసింది. తొలి రౌండ్‌లో అమెరికా రెజ్లర్ రెండు పాయింట్లు సాధించింది. రెండో రౌండ్‌లో ఆమె మరింత జోరు పెంచింది. మాలిక్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వ లేదు. అంశును రెండు సార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్లు సాధించి భారీ ఆధిక్యత సాధించింది. భారత్ రెజ్లర్ చివర్లో రెండు పాయింట్లు రాబట్టినా ఫలితం లేకుండా పోయింది. అయితే హెలెన్ ఫైనల్‌కు చేరితే మాలిక్ రెపిచేజ్ రౌండ్ ద్వారా కాంస్య పతకం కోసం పోరాడేందుకు అవకాశం ఉంది.

# భారత్ రెజ్లర్‌పై మూడేళ్ల నిషేధం



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినందుకు గాను భారత్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్‌పై వేటు పడింది. అంతిమ్‌పై మూడేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్లు భారత్ ఒలింపిక్ సంఘం (ఐఒఎ) ప్రకటించింది. పంగల్‌తో పాటు, ఆమె సహాయక సిబ్బంది మొత్తాన్ని తక్షణమే స్వదేశానికి రావాల్సిందిగా ఆదేశించింది. కాగా భారత్‌కు చెందిన మరో రెజర్లపై చర్యలు తీసుకుంది. అంతిమ్ పంఘాల్‌అక్రిడేషన్‌ను రద్దు చేసింది. రెజ్లర్ అంతిమ్ పంగల్‌తో పాటు, ఆమె బృందాన్ని పారిస్ ఒలింపిక్స్ నుండి వెనక్కిపంపిస్తూ గురువారం నిర్ణయం తీసుకుంది. ఒలింపిక్స్ గేమ్స్ విలేజ్‌లోకి ప్రవేశించేందుకు అంతిమ్ సోదరి భారతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ అక్రిడేషన్ వాడినట్లు ఆరోపణలు వచ్చాయి. గేమ్ విజేల్‌లో అంతిమ్ సోదరిని పట్టుకున్న పోలీసులు ఆమెను విచారించిన తదుపరి ఆమెను విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో పంఘాల్‌బృందాన్ని డిపోర్ట్ చేయాలని అధికారులు తేల్చారు. ఈ సంఘటన తర్వాత పంఘాల్‌అక్రిడేషన్‌ను కూడా రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇక 53 కేజీల కేటగిరీలో టర్నీ ప్లేయర్ యోటిజిల్ జెన్‌యప్ చేతిలో 0-10 తేడాతో పంఘాల్‌ఓడి పోయింది క్రమశిక్షణా చర్యల కింద పంగల్‌తో పాటు, ఆమె సపోర్ట్ సిబ్బందిని వెనక్కి పంపాలని భారత్ ఒలింపిక్ సంఘం నిర్ణయం తీసుకుంది. దీనిపై గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా మ్యాచ్ ముగిసిన తర్వాత పంఘాల్‌హోటల్ గదికి వెళ్లింది. అక్కడే కోచ్ భగత్ సింగ్, వికాస్ ఉన్నారు. గేమ్స్ విలేజ్‌కు వెళ్లి తమకు సంబంధించిన వస్తువులను తీసుకురావాలని పంఘాల్‌తన సోదరిని పంపించడం, అక్కడ లోనికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో సెక్యూరిటీ అధికారులకు దొరికిపోయింది.



# నేడు వినేశ్ ఫోగట్.. నాడు సుశీల్ కుమార్

### 2009 ఛాంపియన్‌షిప్‌లోనూ భారత్ రెజ్లర్‌పై అనర్హత వేటు


**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ పతకాల ఆశకు పెద్ద దెబ్బ తగిలింది. నుండి వినేశ్ ఫోగట్ అనర్హత వేటుతో దూరమైంది. 50 కిలోల మహిళల రెజ్లింగ్ ఫ్రీస్టైల్ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఆమె బరువు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. వినేశ్ స్వర్ణ పతకం కోసం అమెరికాకు చెందిన సారా హిల్డెబ్రాండ్‌తో పోటీ పడాల్సి ఉంది. అయితే ఒక భారతీయ రెజ్లర్ తన బరువు కారణంగా ఎలిమినేట్ కావడం ఇదే మొదటి సారి కాదు. అంతకు ముందుకు 2009 ఆసియన్ ఛాంపియన్‌షిప్‌లో, ఒలింపిక్స్ పతక విజేత భారత రెజ్లర్ సుశీల్ కుమార్ 450 గ్రాముల అధిక బరువు ఉన్నట్లు గుర్తించారు. దీంతో సుశీల్‌పై కఠిన చర్యలు తీసుకున్నారు. 2009లో థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ కోసం భారత్ రెజ్లర్ సుశీల్ కుమార్ 66 కిలోల విభాగంలో 450 గ్రాములు అధిక బరువుతో ఉన్నాడు. దీంతో వెంటనే అతనిపై అనర్హత వేటు పడింది. ఈ వేటు పడిన తర్వాత, రెజ్లర్, అతని ఇద్దరు కోచ్‌లు జస్బీర్ సింగ్, వ్లాదిమిర్ మెస్ట్వి రిష్వీలి అధిక బరువుకు వేర్వేరు కారణాలు తెలిపారు. అనంతరం స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ రాహుల్ భట్నాగర్ మాట్లాడుతూ ఇలాంటి ఘటన తొలిసారని, ఇంతటి నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం సహించబోదని హెచ్చరించారు. సుశీల్ తన బరువు తగ్గడానికి స్టీమింగ్ బాత్‌తో పాటు, సాధ్యమైన అవకాశాలను ప్రయత్నించినట్లు తమకు తెలిపాడన్నారు. కానీ వాటితో ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం క్రీడాకారుల కోసం పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తూ వారికి అత్యుత్తమ సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. వారు తమ పనిని మరింత సీరియస్‌గా తీసుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇక సుశీల్ బరువు పెరగడం వెనుక అతని ఇద్దరు కోచ్‌ల వైపు నుండి కూడా నిర్లక్ష్యం ఉన్నట్లు గుర్తించారు. ఇటువంటి ఉన్నత స్థాయి ఈ వెంట్‌లో అంతటి నిర్లక్ష్యం చూపడం సరికాదనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. ఇక సుశీల్ వివరణలో కూడా జర్వం వచ్చినట్లు తెలిపాడు. తనకు జ్వరం వచ్చిందని, శిక్షణ పొందలేకపోయానని పేర్కొన్నాడు. దీతో కాస్త బరువు పెరిగినట్లు అనర్హత వేటుకు గురైన సుశీల్ కుమార్ వివరణలో తెలిపాడు. ఈ విధంగా బరువు పెరగడంపై అతని ఇద్దరు కోచ్‌లు, సుశీల్ కుమార్ ఇచ్చిన వివరణలకు పొంతన లేకపోవడంతో మరోసారి ఇలా జరిగితే ఇద్దరు కోచ్‌లను బహిష్కరిస్తామని స్టీరింగ్ కమిటీ హెచ్చరించింది. ఈ ఈవెంట్‌కు ముందు సుశీల్ 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకాన్ని సాధించాడు. అలాగే 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజత పతకం దక్కించుకున్నాడు.

**రిటైర్మెంట్ ప్రకటించిన వినేశ్ ఫోగాట్**

పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హత వేటు పడిన భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ తాజాగా రిటైర్మెంట్ ప్రకటించింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆమె ఓ ఎమోషనల్ ట్విట్టఓ రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికింది. "అమ్మా కుస్తీ నాపై గెలిచింది. నేను ఓడిపోయాను క్షమించండి. మీ కల, నాధైర్యం అంతా విచ్ఛిన్న మైంది. ఇంతకు మించి బలం నాకు లేదు. కుస్తీకి వీడ్కోలు 2001-2024. మీ అందరికీ నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. క్షమించండి" అంటూ ట్విట్ చేసింది.

# ఆర్‌బిఐ రెపో రేట్లు యథాతథం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** విశ్లేషకుల అంచనాలకు అను గుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక రేట్లను యధాతథంగా కొనసాగిం చింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపో రేటును 6.5శాతం వద్ద కొనసాగి స్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు దీన్ని అలాగే కొనసాగిస్తూ వస్తోంది. అయితే వడ్డీరేట్లలో మార్పు చేయకపోవడం దీంతో తొమ్మిదోసారి. మార్కెట్ అంచ నాలు, ఆర్‌బిఐ విధానాలకు మధ్య సయోధ్య కుదురుతోంది. ఏప్రిల్-మేలో స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం జూన్‌లో మళ్లీ పెరిగింది. ఆహార పదార్థాల ధరలు పెరగడమే దీనికి కారణం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విస్తరణ అసమతుల్యంగా ఉంది. కొన్ని కేంద్ర బ్యాంకులు ఇంకా కఠిన విధానాలను కొనసాగిస్తున్నాయి. పెరుగుతున్న అప్పులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సవాల్‌గా మారాయి. భారత సేవారంగ కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. బ్యాంకు రుణాల విస్తరణ నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ పెట్టు బడులు ఊపందుకుంటున్నాయి. బ్యాంకులు, కార్పొరేట్ల బ్యాలెన్స్ షీట్లు ఆరోగ్యకరంగా ఉన్నాయి. ప్రభుత్వం మూలధనం వ్యయాలపై దృష్టిసారిస్తోంది. ఈ నేప థ్యంలో పెట్టుబడి అవకాశాలు ఆశాజనకంగా ఉన్నా యి. 2024-25లో వాస్తవ జిడిపి వృద్ధిరేటు అంచనా 7.2శాతం. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2శాతం, మూడవ త్రైమాసికంలో 7.3శాతంగా ఉండే అవకాశం. నైరుతి రుతుపవనాల వల్ల ఆహార ద్రవ్యోల్బణం దిగొస్తుందని ఆశాభావం. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5శాతంగా అంచనా. రెండో త్రైమాసికంలో 4.4శాతం, మూడో త్రైమాసికంలో 4.7శాతం, నాలుగోత్రైమాసికంలో 4.3 శాతంగా ఉండే అవకాశం. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ పరిమిత శ్రేణిలోనే కదలాడుతోంది. ఆగస్టురెండు నాటికి భారత విదేశీమారకనిల్వలు 675 బిలియన్ డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు పెరు గుతున్న నేపథ్యంలో బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నా యి. దీంతో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ డంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కుటుంబాల పొదుపులను ఆకర్షించడంపై బ్యాంకులు దృష్టిసారించా లి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధి. దీన్ని జాగ్రత్తగా పర్యవేక్షించాల్సిన అవస రం ఉంది.



# ఇక గంటల్లోనే చెక్కు క్లియరెన్స్..


**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** డిజిటల్ యుగంలోనూ బ్యాంకింగ్ సేవల్లో ఏదైనా ఆల స్యం అవుతోందీ అంటే అది చెక్కుల క్లియరెన్సే. ఎవరైనా తమ పేరు మీద చెక్కు ఇస్తే దాన్ని నగదు రూపంలో మార్చుకోవడానికి ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడు తోంది. ఇతర మార్గాల్లో సత్వ రమే నగదు లభిస్తున్న ఈ రోజుల్లో చెక్కులు మాత్రం రోజుల గడువు తీసుకుంటున్న వేళ ఆర్‌బిఐ దీనిపై దృష్టిసారిం చింది. కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ జరిగేలా సంబంధిత ప్రక్రియలో కీకల మార్పును ప్రకటించింది. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సంద ర్భంగా చెక్కులకు సంబంధించి ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ ప్రకటన చేశారు. చెక్కుల క్లియ రెన్సుకు ప్రస్తుతం టీప్లస్1 విధానం అమలవుతోందని చెప్పారు. దీన్ని కొన్ని గంటలకు తగ్గించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రస్తుతం అవలంబిస్తున్న చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సిటిఎస్) విధానంలో మార్పులు చేయనున్నారు.



బ్యాచ్‌ల వారీగా ప్రాసెసింగ్ కాకుండా, ఇకపై 'ఆన్ రియలైజేషన్ సెటిల్‌మెంట్' విధానాన్ని అవలంబించనున్నట్లు చెప్పారు. బ్యాంకు పని గంటల్లో చెక్కును స్కాన్ చేసి, ప్రజెంట్ చేసి, కొన్ని గంటల్లోనే పాస్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీని వల్ల కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ పూర్తవు తుందని పేర్కొన్నారు. దీనికి సంబం ధించి పూర్తి మార్గదర్శకాలను త్వర లో జారీ చేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. వినియోగదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# యుపిఐ చెల్లింపుల్లో మార్పులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఆర్‌బిఐ ద్వైమా సిక ద్రవ్య పరపతి విధాన నిర్ణయాల వెల్లడి సందర్భంగా గవర్నర్ శక్తి కాంత దాస్ గురువారం కీలక ప్రకటనలు చేశారు. యుపిఐ లావాదేవీల విషయంలో ముఖ్యమైన ప్రతిపాదనలు వెల్లడించారు. యుపిఐ ద్వారా చేసే పన్ను చెల్లింపుల పరిమితిని పెంచనున్నట్లు దాస్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న రూ.లక్షను రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. ఫలితంగా వ్యక్తిగత ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను, ముందస్తు పన్ను చెల్లింపులు చేసే వారు ఒక లావాదేవీలో రూ.5 లక్షల వరకు చెల్లించే అవకాశం ఉంది. యుపిఐ చెల్లింపుల పరిమితిని సవరించడం కొత్తేమీ కాదు. 2023 డిసెంబరులోనే వైద్య ఖర్చులు, విద్యా సంస్థల్లో ఫీజులను యుపిఐ ద్వారా రూ.5 లక్షల వరకు చెల్లించే అవకాశాన్ని కల్పించింది.



అంతకుముందు కేపిటల్ మార్కెట్లు, బీమా, విదేశాల నుంచి వచ్చే రెమిటెన్స్‌ల చెల్లింపుల పరిమితిని కూడా రూ.2లక్షలు చేసింది. మరో వైపు ఐపిఒల్లో పెట్టుబడి, రిటైల్ డైరెక్ట్ స్కీముల్లోనూ ఒక్క లావాదేవీకి యుపిఐ ద్వారా రూ.5 లక్షల వరకు చెల్లించే అవకాశం ఇచ్చింది. ఇప్పటి వరకు రూ.లక్షలకు మించి పన్ను చెల్లించాల్సి వచ్చినవారు క్రెడిట్, డెబిట్ కార్డులను వాడేవారు. లేదా బ్యాంకుకు వెళ్లి చేసేవారు. కార్డుల ద్వారా అయితే సివివి, ఎక్స్‌పైరీ తేదీ సహా ఇతర వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం ఒటిపితో ధ్రువీకరించాలి. పైగా కార్డులపై ఉన్న నిబంధనల ప్రకారం కొన్ని రకాల రుసుము లు కూడా చెల్లిం చాల్సి వచ్చేది. యుపిఐ చెల్లింపుల వల్ల అలాంటి ఇబ్బందులేవీ ఉండవు. కేవలం పిన్ ఎంటర్ చేసి పన్ను కట్టేయొచ్చు. యుపిఐలో డెలి గేటెడ్ చెల్లింపుల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. ఈ సదుపాయం వల్ల ఒక వ్యక్తి తన బ్యాంకు ఖాతా నుంచి నిర్దేశిత పరిమితి వరకు యుపిఐ లావాదేవీ చేసేందుకు మరొక వ్యక్తికి అనుమతి ఇవ్వొచ్చు. సెకండరీ యూజర్‌కు యుపిఐకి అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండాల్సిన అవసరం కూడా లేదు. కుటుంబసభ్యులను దృష్టిలో ఉంచుకొని దీన్ని తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఒకరు తమ బ్యాంకు ఖాతా నుంచి యుపిఐ లావాదేవీ చేసేందుకు మరో కుటుంబసభ్యుడికి అనుమతి ఇచ్చే అవకాశం లభిస్తుంది. దీనిపై కొంత పరిమితి విధిస్తే సరిపోతుంది. ఫలితంగా డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ మరింత విస్తరించే అవకాశం ఉంది.

## డిపాజిట్ల వృద్ధిపై ఫోకస్ పెట్టండి: ఆర్‌బిఐ

**ముంబై, ఆగస్టు 8:** కుటుంబాలు చేసే పొదుపు ప్రత్యామ్నాయ పెట్టుబడి సాధనా ల్లోకి వెళ్తున్నాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ తెలిపారు. అవి ఆకర్ష ణీయంగా కనిపించడమేఅందుకు కారణమని వివరించారు. దీనివల్ల బ్యాం కుల్లో డిపాజిట్లవృద్ధి తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రిటైల్ డిపాజిట్లను ఆకర్షించేందుకు వినూత్న ఉత్పత్తులతో ముందుకు రావా లని బ్యాంకులకు దాస్ సూచిం చారు. లేదంటే డిపాజిట్ల తగ్గుదల వల్ల ద్రవ్యలభ్యత విషయం లో సవాళ్లు ఎదుర్కోవాల్సి రావొచ్చని హెచ్చరించారు.

క్రెడిట్ డిమాండ్‌ను అధిగమించేందుకు బ్యాంకుల స్వలనప కాల రిటైల్‌యేతర డిపాజిట్లు, ఇతర సాధనాలపై ఆధారపడుతు న్నాయని దాస్ గుర్తుచేశారు. దీని వల్ల బ్యాంకులు వ్యవస్థాగత ద్రవ్యలభ్యత సవాళ్లను ఎదుర్కొం టాయని హెచ్చరించారు. దీన్ని నివారించేందుకు వినూత్న ఉత్పత్తులు, నాణ్యమైన సర్వీసు ద్వారా కుటుంబాల పొదుపు ఆదాయాన్ని డిపాజిట్లలోకి రాబట్టే ప్రయత్నం చేయాలన్నారు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.